ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-8-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 183 పేజీలు: 12 వెల: 8.00

ప్రజ్వల్ రేవణ్ణకు జీవితఖైదు

9లో

పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని మోడీ

# రైతును రాజును చేస్తా

## 'అన్నదాత సుఖీభవ' నిధులు విడుదల చేసిన సిఎం చంద్రబాబు

రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7వేలు జమ

46,85,838 మంది రైతులకు లబ్ధి

టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు

వెలుగొండ ఫేజ్-1తో ప్రకాశం జిల్లాకు కృష్ణా జలాలు

సూపర్‌సిక్స్ అమలు సక్సెస్: సిఎం

**దర్శి, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశంజిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చునిఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతులఖాతాల్లో రూ.7వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపుముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింపచేస్తామని సీఎం స్పష్టం చేశారు. **రైతుల కళ్లల్లో ఆనందం చూశా:** అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికి రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేత పట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, >>2



శనివారం తూర్పు వీరాయపాలెంలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన సందర్భంగా సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు రామనారాయణరెడ్డి, అచ్చెన్నాయుడు తదితరులు



# '3'కు చేరువలో భారత్

## స్వదేశీ ఆయుధాలతో 'సిందూర్' సక్సెస్

భారత్ శత్రువులు భూగర్భంలో కూడా ఉండకూడదు

'ఉగ్ర'మద్దతుదారులే ఏడుస్తున్నారు: వారణాసిలో ప్రధాని మోడీ

**వారణాసి, ఆగస్టు 2:** ఆధునిక భారత దేశం శత్రుదేశాలకు కాలభైరవుడు అవుతాడని ప్రధాని మోడీఅన్నారు. తన స్వంత నియోజకవర్గం వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. భారత దేశ శత్రువులు భూగర్భంలో కూడా బ్రతికి ఉండరాదు అని అన్నారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ గురించి ఆయన ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ వైఖరిని విమర్శించారు. ఆపరేషన్ సింధూర్‌ను తమాషా అని పేర్కొన్న కాంగ్రెస్‌ను తప్పుపట్టారు. తాజాగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ ఎంపీ పరిణీతి షిండే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్‌ను ఎవరైనా తమాషా అని పిలుస్తారా అని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ వల్ల విపక్ష నేతలకు కడుపు నొప్పి పుడుతోందన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశామన్న వాస్తవాన్ని కాంగ్రెస్ కానీ, దాని మిత్రులు జీర్ణించుకోలేకపోతున్నట్లు చెప్పారు. విశ్వనాథుడి ఆశీర్వాదంతో ఆపరేషన్ సిందూర్ సక్సెస్ అయ్యిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రతీకారం తీర్చుకున్నామన్నారు. కాశీలో ఉన్న మాస్టర్లను అడగాలనుకుం టున్నానని, భారత శక్తిపై మీరు గర్వంగా ఫీలవ్వడం లేదా అని ప్రధాని అన్నారు. భారత్‌లో తయారీ అయిన ఆయుధాలు ఆపరేషన్ సింధూర్ సమయంలో తమ సత్తాను చాటినట్లు చెప్పారు. పాకిస్థాన్‌లో ఉన్న చాలా వైమానిక స్థావరాలు ఇంకా ఐసీయూ స్థితిలోనే ఉన్నాయని, పాకిస్థాన్ బాధపడుతోందని, దాన్ని ఎవరైనా అర్థం చేసుకోగలరని, కానీ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు మాత్రం పాకిస్థాన్ బాధను చూడలేకపోతున్నారని ప్రధాని అన్నారు. >>2

# ఉచిత బస్సుపై రేపు ఉపసంఘం కీలక భేటీ

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఈ నెల 15 నుంచి ప్రారంభించనున్నది,ఆ మేరకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కీలక ప్రకటన చేసింది,ఈ క్రమంలో ఉచిత బస్సు పథకంపై మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, అనిత, సంధ్యారాణితో కూడిన మంత్రివర్గ ఉప సంఘం ఈ నెల 4న సమావేశం కానుంది. అదే విధంగా ఈ నెల 6న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ స్కీం గురించి నిర్ణయం తీసుకొని అధికారికంగా విధివిధానాలు ప్రకటించనున్నారు. ఈ పథకానికి స్త్రీశక్తి అనే పేరు పెట్టారంట్లూ ఓ టికెట్ విస్తతంగా ప్రచారంలోకి వచ్చింది,అయితే . అది డమ్మీ టికెట్ అని, పథకం పేరు ఇంకా ఖరారు కాలేదని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఇదే సందర్భంలో మహిళలకు ఉచితబస్సు ప్రయాణంపై ఏపీఎస్‌ఆర్టీసీ సన్నద్ధమవుతోంది. ఎక్కువ బస్సులు అందుబాటులో ఉండేలా చూడటం, అదనపు డ్రైవర్లను సమకూర్చుకోవడం, కండక్టర్లకు శిక్షణపై అధికారులు దృష్టిపెట్టారు. సంస్థలో 11,449 బస్సులు ఉండగా,అందులో పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, సిటీ >>2





శనివారం రహదారి ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

# ఇథనాల్ సృష్టికర్తలు రైతులే

## దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టం వారితోనే..

నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ల వ్యవస్థల వల్లే దేశపురోగతి: కేంద్రమంత్రి గడ్కరీ

రాష్ట్రంలో 27 రహదారులకు శంకుస్థాపన, రెండు ప్రాజెక్టులను ప్రారంభించిన కేంద్రమంత్రి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రగతి నీరు,విద్యుత్తు, రవాణా,కమ్యూనికేషన్ వ్యవస్థలు కీలక పాత్రను వహిస్తాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.రాజధాని ప్రాంతంలోని ఓ సమావేశ ప్రాంగణంలో రాష్ట్రంలో రూ.5,233 కోట్లు విలువైన 27 జాతీయ రహదారులకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ,సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి శంకుస్థాపన చేసారు.రెండు ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితం చేసారు. రాష్ట్రంలో 185 కి.మీ మేర రూ.2,381 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులకు శంకుస్థాపన జరిగితే 87కి.మీ మేర రూ.2,852 కోట్ల విలువైన రెండు ప్రాజెక్టులు ఉన్నాయి, ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కె. రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహాయశాఖ మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్రమంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీజనార్ధన్ రెడ్డి. పాల్గొన్నారు.ఆయా ప్రాజెక్టులను ప్రారంభించిన తరువాత నితిన్ గడ్కారీ మాట్లాడుతూ షిపింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామన్నారు. కొద్ది కాలంలోనే జపాన్‌ను అధిగమించామన్నారు. ఒకటి,రెండు స్థానాల్లో అమెరికా చైనా ఉన్నాయి. మోడీ హయంలో మన రైతులు విద్యుత్తుతయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలోరూ.లక్షలకోట్లు ఆదా అవుతాయన్నారు.భవిష్యత్తులో >>2

# లిక్కర్ స్కాం: సిట్‌వద్ద కీలక వీడియో

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నేరారోపణను ఎదుర్కొంటున్న వారికి సంబంధించి సిట్‌కు ఓ వీడియో లభ్యమైనట్లు సమాచారం. ఈ కేసులో ఒక నిందితునిగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి. డబ్బుల ఉంచిన స్థావరానికి సంబంధించి వెంకటేష్ నాయుడు ఫోన్ నుంచి వీడియోను రిట్రీవ్ చేశారు సిట్ అధికారులు. ఆ వీడియోలో మద్యం ముడుపుల లావాదేవిలు జరిగినట్లు చెప్పబడుతున్న ప్రదేశంలో నోట్ల కట్టలతో చెవిరెడ్డి పీఏ వెంకటేష్ నాయుడు సిట్‌కు అడ్డంగా దొరికిపోయాడు. వెంకటేష్ నాయుడు ఫోన్‌నుంచి రిట్రీవ్ చేసిన వీడియోలో డబ్బుల డెన్‌లో నోట్ల కట్టలు లెక్కించుకుంటూ ఉన్న వీడియో సంచలనం రేపుతోంది. ఈ కేసులో ఇప్పటికే >>2

## 15 సీట్లు రాకపోయి ఉంటే

# మోడీ ప్రధాని కాలేరు

ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** మూడోసారి ప్రధానిగా పాలన చేపట్టిన నరేంద్రమోడీ అతితక్కువ మెజార్టీతో పదవి చేపట్టారని, మరో 15 సీట్లు రాకపోయి ఉంటే ఆయన ప్రధాని అయ్యేవారు కాదని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. తాను దేశానికి రాజు కావాలని అస్సలు అనుకోవడం లేదని, అలాంటి భావనకు తాను పూర్తి వ్యతిరేకినని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. శనివారం దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని మొదలుపెట్టగానే, ఇస్ దేశ్ కా రాజా కైసా హో, రాహుల్ గాంధీ జైసా హో అంటూ పలువురు సభికులు నినాదాలు చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ, "లేదండి, నేను రాజును కాదు. రాజు కావాలని నాకు లేదు. నేను రాజుకు వ్యతిరేకిని. రాజు అనే భావనను కూడా నేను వ్యతిరేకిస్తాను" అని తేల్చి చెప్పారు. గతంలో రాజు అనే పదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రాహుల్ గాంధీ విమర్శించారు. దేశ ప్రజల అభిప్రాయాన్ని,మనోభావాలను మోడీ ఆలకించడం లేదని ఆనాడు కాంగ్రెస్ అగ్రనేత ధ్వజమెత్తారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలుచేశారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ ఇప్పటికే చచ్చిపోయిందని ఆయన విరుచుకుపడ్డారు. 2024లోక్‌సభ >>2



# ఎన్డీయే కూటమిని విచ్ఛిన్నం చేయలేరు

## రహదారి వ్యవస్థ మరింత పటిష్టం: డిసిఎం పవన్

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంగాని,రాష్ట్రంగాని ప్రగతి పథంలో ముందుకు నడవాలంటే రవాణా వ్యవస్థ కీలకమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు,ఈ దిశలో కేంద్రంలోను,రాష్ట్రంలోను రహదారి వ్యవస్థను పటిష్టం చేసే దిశలో ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.కూటమిలో ఉన్న మూడు పార్టీల్లోని నేతలు, కార్యకర్తలకు చిన్నచిన్న పొరపచ్చాలు ఉన్నా.. మీ స్థాయిలోనే పరిష్కరించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. మన కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి వైసీపీ నేతలు ఎంతో ప్రయత్నం చేస్తారని.. మనం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అభివృద్ధిలో వెనుకబడ్డ ఏపీ తిరిగి ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలని ఆకాంక్షించారు. కనీసం 15 సంవత్సరాలు ఈ కూటమి చాలా బలంగా ఉండాలని ఉద్ఘాటించారు. తమ ఈ ప్రయత్నం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని నొక్కిచెప్పారు.శనివారం మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో పలు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఈరోజు రోడ్లు వేయడమే కాదని.. ఇది భారత భవిష్యత్తుకు బలమైన పునాది అని పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ఈ దేశ ప్రగతికి చిహ్నాలు రవాణా మార్గాలని నొక్కిచెప్పారు. గోల్డెన్ క్వార్డలేటర్ ద్వారా రహదారులు దేశ దశను దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్‌పాయ్ మార్చారని కొనియాడారు. భారతదేశం ఎదుగుదలకు అసలైన బలం మౌలిక వసతులని, దీనికి ప్రధాన కారణం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అని ఉద్ఘాటించారు. 2014లో దేశంలో జాతీయ రహదారులు 91 వేల కిలోమీటర్లు ఉండగా.. ఇప్పుడు లక్షా 40వేల కిలోమీటర్లకు చేరిందని చెప్పుకొచ్చారు. నిర్మాణ వేగం మూడు రెట్లు, బడ్జెట్ ఆరురెట్లు పెరిగిందని వివరించారు. అందుకే గడ్కరీని హైవే మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారని ప్రశంసించారు పవన్ కల్యాణ్.

గత జగన్ ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం నుంచి సహకారం వచ్చినా సరైన విధంగా స్పందించలేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.550కోట్లు ఇస్తే ఏపీ ప్రభుత్వం రూ.50 కోట్లు ఇచ్చిరోడ్లు వేశామని వెల్లడించారు. రవాణా లేని ఏజెన్సీ ప్రాంతాలను రోడ్లతో కలుపుతున్నామని అక్కడ డోలీ మోతలు లేకుండా చేశామని తెలి పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.50 కోట్లు ఇవ్వడంతో >>2



# దేవాంశ్ కోసం సెలవు పెట్టా..

## కుమారుని స్కూలుకు హాజరైన మంత్రి లోకేష్

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మంత్రి నారా లోకేష్ దంపతులు తమ కుమారుడు దేవాంశ్ చదువుతున్న పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజరయ్యారు. ఆ సందర్భంగా తీసుకున్న సెల్ఫీ ఫోటోను ఆయన 'ఎక్స్'లో పంచుకున్నారు. 'ప్రజా జీవితంలో తీరిక లేకుండా ఉన్న సమయంలో.. ఇలాంటి క్షణాలు ప్రత్యేక అనుభూతిని ఇస్తాయి. దేవాంష్ నవ్వు, చెప్పే ముచ్చట్లు తండ్రిగా సంతోషాన్నిస్తాయి కుమారుడిని చూసి గర్వపడుతున్నా' అని పేర్కొన్నారు. కొన్ని అనుభూతులు మరువలేని,అవి జ్ఞాపకాల్లో పదిలింగా ఉంటాయన్నారు.ఆయన తన ఎక్స్ పోస్టులో భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాంష్‌తో కలిసి దిగిన స్వీయ ఛాయా చిత్రాన్ని(సెల్ఫీ)నిజతపరిచారు. రాష్ట్రంలోని పెట్టుబడుల ఆకర్షణతోపాటు రాష్ట్రంలో కీలక మంత్రిగా, అంతకంటే ఎక్కువగా ముఖ్యమంత్రి కుమారుడిగా నిరంతరం అనేక సమావేశాలు, అధికార పర్యటనలతో నిత్యం తీరిక లేకుండా గడిపుతున్నారు లోకేష్. అయితే ఈసారి మాత్రం తన కొడుకుపాఠశాలలో జరిగే కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒక రోజు సెలవు తీసుకున్నా..అంటూ >>2

# ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగానికి ప్రోత్సాహం

## పర్యాటకం అభివృద్ధికి చర్యలు: మంత్రి దుర్గేష్





**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటక, ఆతిథ్యరంగాల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఈవెంట్ మేనేజ్ మెంట్ రంగానికి ఏపీలోని కూటమి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ ఫెయిర్ మోంట్ ప్యాలెస్ లో ఆగస్ట్ 13 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈవెంట్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ వార్షికోత్సవ కార్యక్రమానికి మంత్రి కందులదుర్గేష్, రాష్ట్రపర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ >>2

# రాగులపాడు లిఫ్ట్ నుండి 10 పంపులతో ఎత్తిపోతలు



రాగులపాడు లిఫ్ట్ నుండి 10 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్న దృశ్యం

## హంద్రీనీవా చరిత్రలో సరికొత్త రికార్డు

3,150 క్యూసెక్కుల మేర పారుతున్న కృష్ణా జలాలు

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త:** అసాధ్యం..సుసాధ్యమైంది. రాయలసీమ జిల్లాలకు వరప్రసాదిని అయిన హంద్రీనీవా కాలువ నీటి ఎత్తిపోతల్లో సరికొత్త రికార్డు శనివారం ఆవిష్కృతమైంది. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామం వద్దగల 8వలిఫ్ట్ నుండి 10పంపులతో కృష్ణా >>2

# రైతును రాజును చేస్తా

>> సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్‌సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ది చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5వేలు చొప్పున జమ చేశాం. దీని కోసం కోట్లు ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

**సూపర్‌సిక్స్ అమలు సంతోషాన్నిస్తోంది:** రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుని ఎన్నికలకు



శనివారం సిఎం చంద్రబాబుకు జ్ఞాపికను అందచేస్తున్న దృశ్యం

రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2వేలు చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్ర, రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7వేలు జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోంది అని సీఎం తెలిపారు.

**సందేహాల నివృత్తికి పోర్టల్, టోల్ ఫ్రీ నెంబరు:** పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్‌కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సూపర్‌సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ.4000 పింఛన్ గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ.32,134 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకే సారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

**15వ తేదీ నుంచి ఉచిత బస్సు:** తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికి రూ.15వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికి ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడ బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ.2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడ బిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలో 2 కోట్ల 60 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు.

**రిజర్వాయర్లు కళకళ :** ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికి తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ.12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత భీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్దరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మత్తులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్‌కి ఫేజ్ వన్ పూర్తి చేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, పార్టీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, బాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏఎంసీ ఛైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఇథనాల్ సృష్టికర్తలు రైతులే

>> విమానాలు కుడా రైతులు తయారు చేసే ఇంధనంతో నడుస్తాయన్నారు. ఇథనాల్, మిథనాల్, సీఎన్‌జీ, బయో డిజిల్ వినియోగం పెరుగుతుందన్నారు. ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతుందన్నారు., లిథియం బ్యాటరీలు ఖర్చు క్రమంగా తగ్గుతుందన్నారు, వందశాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలు రావాలన్నారు,. కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలన్నారు. ఈ ఆర్థిక సంవతర్సంలోనే రూ.లక్షల కోట్లుతో పనులు ప్రారంభిస్తామన్నారు. నాగ్‌పూర్, జబల్‌పుర్‌లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేసామన్నారు. ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుని పోతుంది, మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు గురించి వినేవాళ్ళమన్నారు. ఆయన లాంటి విజన్ ఉన్న నాయకులు అరుదుగా ఉంటారన్నారు. మన దేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12శాతంగా ఉందన్నారు. అది 22 శాతానికి పెరగాలన్నదే తమ లక్ష్యం అని గడ్కరీ అన్నారు, మన రైతులు కేవలం అన్నదాతలు మాత్రమే కాదు. ఇంధన దాతలు కూడా. రాష్ట్ర పర్యటనలో భారీ ప్రాజెక్టులను మంజూరు చేస్తూ ప్రకటన చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ హైదరాబాద్ విజయవాడరోడ్డు 6 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.6700కోట్లు విజయవాడ మచిలీపట్నం రోడ్డు 6 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.2600 కోట్ల వినుకొండ గుంటూరు రోడ్డు 4 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.2605 కోట్లుగుంటూరు నిజాంపట్నం రోడ్డు 4 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.2000 కోట్లుబుగ్గకయిప గిద్దలూరు రోడ్డు 4 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.4,200 కోట్లు ఆకివీడు దిగమర్రు రోడ్డు 4 లేన్లు చేస్తారు. రూ.2500 కోట్లు పెడన లక్ష్మీపురం రోడ్డు 4 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.4,200 కోట్లు ముద్దనూరు కడప రోడ్డు 4 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.1182 కోట్లు ఇవి కాకుండా హైదరాబాద్ విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే కూడా మంజూరు చేశారు. ఏడాదిలో మరో లక్ష కోట్ల రూపాయాల హైవే ప్రాజెక్టుల మంజూరుకు వేదిక నుంచే గడ్కరీ అంగీకారం తెలిపారు. దీనిపై సంతోషాన్ని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు...గడ్కరీకి ధన్యవాదాలు తెలిపారు

**అభివృద్ధికి నాగరీకతకు రహదారులు చిహ్నాం: సీఎం చంద్రబాబు**

అభివృద్ధి, నాగరికతకు రహదారులు చిహ్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. పోలవరానికి కేంద్రమంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ అండదండలు ఎప్పటికీ మరిచిపోలేమని నొక్కిచెప్పారు. గడ్కరీ అంకితభావం, చిత్తశుద్ధి చాలా గొప్పవని కొనియాడారు. గడ్కరీ చొరవతో రోజుకు 37 కిలోమీటర్ల హైవేల నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ దూరదృష్టితో రోడ్లకు రూపం ఇస్తే దాన్ని గడ్కరీ ముందుకు తీసుకువెళ్తున్నారు. ఇప్పుడు ఆరు ప్రాజెక్టులు నితిన్ గడ్కరీ అనౌన్స్ చేశారు. భవిష్యత్తులో రోజుకు 50 కిలో మీటర్లు రహదారులు మీ ఆధ్వర్యంలో నిర్మాణం అవుతాయి. నెల్లూరు నుంచి తిరుపతికి గతంలో 10 గంటలు పట్టేది. ఐదేళ్లు ఏపీలో రోడ్లు విధ్వంసం అయిపోయాయి. ఏపీలో 4300 కిమి ఉంటే 5 సంవత్సరాల్లో 8700 కిలోమీటర్లు పెంచే ప్రయత్నం గతంలో చేశాం. 11వేల కోట్లు 760 కిలోమీటర్లు ఒక్క ఏడాదిలో పూర్తిచేసాం. ఏపీలో ల్యాండ్ అక్విజేషన్ సమస్య లేదు... మీరు ఆదేశించండి యుద్ధ ప్రాతిపదికను పనులు పూర్తిచేస్తాం. రూ.15000 కోట్లతో 1000కిలోమీటర్లు ఈసంవత్సరం పూర్తిచేస్తాం. రవాణా ఖర్చులు మన దగ్గర తగ్గాలంటే లాజిస్టిక్ పెరగాలి... అంటే పోర్టులు, రోడ్లు బాగుండాలి. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ముందుదేశంలో వేగవంతంగా జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకొని, రాష్ట్రంలోనూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో అడవి తల్లి బాట పేరుతో సుందరమైన రోడ్లు వేస్తున్నాం. పీఎం జన్ మన్ పథకం, ఉపాధి హామీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటు కలుపుకొని రూ.1005 కోట్లతో స్వాతంత్రం వచ్చిన తర్వాత రోడ్లు కూడా చూడని గిరి ప్రాంతాలను అనుసంధానం చేస్తున్నాం. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ఎకో టూరిజం మీద దృష్టి నిలిపి గిరిజన ప్రాంత యువతకు ఉపాధికి దారులు చూపుతున్నామని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చెప్పారు. గత ప్రభుత్వం కూల్చివేతలతో పాలన మొదలుపెట్టి రహదారుల గుంతలు, విధ్వంసంమిగిలిస్తే, దాన్ని అధిగమించి కూటమి పాలన ముందుకు వెళ్తోందన్నారు. రాష్ట్రంలోని 29జాతీయ రహదారుల శంకుస్థాపనలు, పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో వేస్తున్న రోడ్లు కొత్త భవిష్యత్తుకు పునాది వేస్తాయి. అభివృద్ధిలో వెనుకబడిన గిరిపుత్రుల బతుకుల్లో కొత్త వెలుగులు తీసుకొస్తాయి. అడవి తల్లి బాట పథకానికి అడిగిన వెంటనే రూ.50 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటును విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నితిన్ గడ్కరీని ఏపీ సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు.



శనివారం డ్రైఫ్లవర్స్‌తో రూపొందించిన శ్రీవారిచిత్రపటాన్ని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దంపతులకు అందజేస్తున్న టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

# దేశం సంక్షేమంతో అభివృద్ధి చెందాలి

## పేదల జీవితాలు మెరుగుపడాలని వేడుకున్నా

### తిరుమలలో కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ

**తిరుమల,ఆగస్టు 2ప్రభాతవార్తప్రతినిధి:** దేశం సుసంపన్నంగా ఉండాలని, దేశ ప్రజల సంక్షేమం కోసం పేదల జీవితాలు మెరుగుపడాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా జాతీయరహదారుల శాఖమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. శనివారం ఉదయం కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ కుటుంబంతో కలసి తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన గడ్కరీ ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించారు. స్వామివారి దర్శనంతో మనసు సంతోషం కలిగిందన్నారు. కేంద్రమంత్రి వెంట టిటిడి బోర్డుసభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

# సింగపూర్ నుంచి మలేసియా చేరుకున్న మంత్రి నారాయణ

## కౌలాలంపూర్‌లో సీఆర్డీయే కమిషనర్ కన్నబాబుతో కలిసి పర్యటన

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి నిర్మాణానికి సంబంధించి మలేషియా లో ఉన్న ఉత్తమ పద్ధతులను మంత్రి.అధ్యయనం చేస్తారు,.ఆయా అంశాలపై అక్కడి ఆర్కిటెక్స్, సాంకేతిక నిపుణులతో ప్రభుత్వ బాధ్యులతో చర్చిస్తారు. ఉదయం కౌలాలంపూర్ అధికారులతో కలిసి వరద నివారణ చర్యలు, అర్బన్ డెవలప్మెంట్ ,ఐకానిక్ స్కై స్క్రాపర్, పెట్రోనాస్ ట్విన్ టవర్స్ ,పిరమిడ్ మాల్ ,కన్వెన్షన్ సెంటర్లు,ను మంత్రి.అధ్యయనం చేయనున్నారు. మధ్యాహ్నం మలేషియా పరిపాలన రాజధాని పుత్ర జయ నిర్మాణంపై మంత్రి నారాయణ అధ్యయనం చేయనున్నారు. ఇప్పటికే ఆయన ఇందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆయన అక్కడి అధికారుల నుంచి తెలుసు కున్నారు. పుత్రజయలో ప్రభుత్వ పాలన భవనాల నిర్మాణాలు, మౌలికవసతులు, టెక్నాలజీ పార్కులను మంత్రి నారాయణ. పరిశీలిస్తారు. వీటితో పాటు నగరనిర్మాణం, అక్కడి కట్టడాలు, డ్రైనేజీ వ్యవస్థ, గ్రీనరీ ఇతరంశాలపై తెలుసుకుంటారు.

# దేవాంశ్ కోసం సెలవు పెట్టా..

>> చేసిన ట్వీట్ అందరిని ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ లో అత్యంత బిజీ నేతల్లో ఒకరైన ఐటీ, హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేష్, శనివారం తన కొడుకు దేవాన్ష్ స్కూల్‌లో జరిగిన పేరెంట్ టీచర్ మీటింగ్‌కి హాజరయ్యారు. సాధారణంగా రాష్ట్రంలోని పెట్టుబడుల ఆకర్షణతోపాటు రాష్ట్రంలో కీలక మంత్రిగా, అంతకంటే ఎక్కువగా ముఖ్యమంత్రి కుమారుడిగా నిరంతరం అనేక సమావేశాలు, అధికార పర్యటనలతో నిత్యం తీరిక లేకుండా గడుపుతున్నారు లోకేష్. అయితే ఈసారి మాత్రం తన కొడుకు పాఠశాలలో జరిగే కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒక రోజు సెలవు తీసుకున్నా అంటూ చేసిన ట్వీట్ అందరిని ఆకట్టుకుంది.

# సిట్‌వద్ద కీలక విడియో

>> వెంకటేష్ నాయుడును సిట్ అరెస్ట్ చేసింది. ఇప్పటివరకూ తనకు మద్యం వ్యాపారంతో సంబంధం లేదని వైసీపీ కీలకనేత చెవిరెడ్డి చెబుతున్నారు. అయితే. చెవిరెడ్డికి అత్యంత సన్నిహితుడైన వెంకటేష్ నాయుడుకు చెందిన ప్రదేశంలో దొరకటంతో ఈ కేసు ఇప్పుడు మరింత రసవత్తరంగా మారింది.

**ఆ 11 కోట్లు బ్యాంకులో జమ :** మద్యం కుంభకోణం ద్వారా పట్టుబడిన రూ.11 కోట్లు బ్యాంకులో సిట్ అధికారులు డిపాజిట్ చేశారు. ఆ నోట్లను వీడియో తీయాలని, విడిగానే ఉంచాలని ఏసీబీ కోర్టులో రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాదులు పిటీషన్ వేశారు. అన్ని నోట్ల కట్టలను ఫొటోలు, వీడియో తీయించినట్లు కోర్టుకు సిట్ అధికారులు తెలిపారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన రూ.11 కోట్లను విడిగానే భద్రపరచాలని సెట్‌కు ఆదేశాలు జారీ చేసింది ఏసీబీ కోర్టు. కోర్టు ఆదేశాల కాపీలను బ్యాంకు అధికారులకు కసిరెడ్డి తరపు న్యాయవాదులు అందజేశారు. లిక్కరు స్కాంలో నిందితులకు చెందినవిగా చెప్పబడిన ప్రదేశంలో ఇటీవల సిట్ అధికారులు రూ.11కోట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటితో తమకు సంబంధంలేదని లిక్కర్ కేసులో నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఏపీ హైకోర్టు అఫిడవిట్ దాఖలు చేసారు. ఈ పరిణామాల నడుమ సోదాల్లో దొరికిన సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేయాలని విజయవాడ ఏసీబీ కోర్టు సిట్‌ను ఆదేశించింది. కోర్టు ఆదేశాలను సిట్ అమలుచేసింది.

# 10 పంపులతో ఎత్తిపోతలు

>> జలాలను ఎత్తిపోస్తున్నారు. 10 పంపులను ఆన్ చేయడం ద్వారా హంద్రీనీవా ప్రధాన కాలువలో 3,150 క్యూసెక్కుల నీరు జీడిపల్లి వైపు పరుగులు తీస్తుండటంతో నిండుగా కనిపిస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత హంద్రీనీవా ప్రధాన కాలువను 3,650 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలని నిర్ణయించి పనులు ప్రారంభించి కేవలం 100 రోజుల్లో మొదటి దశ కాలువ వెడల్పు పనులు పూర్తి చేయడంతో అసాధ్యమనుకున్నది సుసాధ్యమైంది. కాగా ఉదయం దాదాపు గంటపాటు 10 పంపులతో ఎత్తిపోతలు కొనసాగింగిన అధికారులు ఆ తరువాత ఒక పంపును ఆఫ్‌చేసి 9 పంపులతో ఎత్తిపోతలు కొనసాగిస్తున్నారు. 2013 నుండి హంద్రీనీవా కాలువకు నీరు వస్తుండగా ప్రతి ఏడాది గరిష్టంగా 6 పంపులతో మాత్రమే నీటిని ఎత్తిపోసినట్లు తెలుస్తోంది. జూలై 17న కర్నూల్ జిల్లా మల్యాల వద్ద నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాలువకు నీటి విడుదల చేశారు. ఈ క్రమంలోనే 22వ తేదీ నుండి రాగులపాడు లిఫ్ట్ నుండినీటి ఎత్తిపోతలు ప్రారంభంకాగా అతితక్కువ సమయంలోనే 1.68 టీఎంసీల నీటి సామర్థ్యంగల బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి జలాశయం నిండటంతో అక్కడి నుండి నీటిని 11.100 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యంగల పీఏబీఆర్ జలాశయం విడుదల చేస్తున్నారు.

# ఈవెంట్ మేనేజ్ మెంట్ రంగానికి ప్రోత్సాహం

>> లో పలువురు ఈవెంట్ మేనేజర్లతో వారు చర్చించారు. స్వర్ణాంధ్ర టూరిజం విజన్ 2029ను, ఏపీలో పర్యాటక వృద్ధికి గల అవకాశాలను కూలంకషంగా వివరించారు. ఈ రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాల పెంచడానికి కృషి చేస్తోందని తెలిపారు. సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాల ద్వారా పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని ఇన్వెస్టర్లకు చెబుతూ నూతన పర్యాటక పాలసీ విధివిధానాలు, రాష్ట్ర వనరుల గురించి, పర్యాటకాభివృద్ధిలో ఈవెంట్ మేనేజ్ మెంట్ భాగస్వామ్య ఆవశ్యకతను వివరించారు. ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెడితే భరోసా కల్పించే బాధ్యత మాదని ఈ సందర్భంగా ఇన్వెస్టర్లకు వారు వివరించారు. ప్రస్తుతం ఏ రంగంలోనైనా ఎలాంటి కార్యక్రమం చేపట్టాలన్నా ఈవెంట్ మేనేజ్ మెంట్ పరిశ్రమ భాగస్వామ్యం తప్పనిసరి అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధిలో ప్రకృతి సౌందర్యంతో పాటు ఈవెంట్ మేనేజ్మెంట్ ల ఏర్పాటు అవసరాన్ని వివరించారు. మారుతున్నప్రపంచంలో ఈవెంట్ మేనేజ్ మెంట్ కి ప్రాముఖ్యత సంతరించుకుందని, ప్రజల్లో పెరుగుతున్న పర్యాటక ఆసక్తిని, ఇంట్లో జరిగే శుభకార్యాలు మొదలుకొని సినిమా ఫంక్షన్ల వరకు చేస్తున్న ఈవెంట్లను, ఈవెంట్ మేనేజ్ మెంట్ కు పెరిగిన ఆదరణ, ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యులను చేయాలని భావిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఏపీ టూరిజం అథారిటీ 21 ఈవెంట్ మేనేజ్ మెంట్ ఏజెన్సీలను 2 కేటగిరీల క్రింద ఎంప్యానెల్ మెంట్ చేసిందన్నారు. కేటగిరి ఏలో మెగా, జిల్లా స్థాయి ఈవెంట్స్, కేటగిరి బీలో జిల్లా స్థాయి ఈవెంట్స్ ఉంటాయన్నారు. 110కి పైగా టూరిజం ఆపరేట్లను ఎంప్యానెల్ చేసిన విషయం వెల్లడించారు. ఈ నేపథ్యంలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలో మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కన్వెన్షన్స్, ఎగ్జిబిషన్స్ (ఎంఐసీఈ), వైజాగ్ బీచ్, కాకినాడ, అమరావతిలలో మ్యూజిక్ మరియు ఎంటర్ టైన్ మెంట్ ఈవెంట్స్, లేపాక్షి, తిరుపతి, అమరావతిలో పండుగలు, ఫెయిర్స్, విజయవాడ, తిరుపతిలో స్పోర్ట్స్ ఈవెంట్స్, కూచిపూడి గ్రామం, అమరావతి, వైజాగ్ లో ఆర్ట్ అండ్ కల్చరల్ ఈవెంట్స్, దిండి, అరకు వ్యాలీ, హార్సిలీ హిల్స్ లో డెస్టినేషన్ వెడ్డింగ్స్, తిరుపతి, అమరావతిలో ఎడ్యుకేషనల్ ఈవెంట్స్ నిర్వహించి తద్వారా పర్యాటకులను ఆకర్షించాలని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో 8 మెగా ఈవెంట్స్, 15 జిల్లా ఈవెంట్స్ నిర్వహించేందుకు ఈవెంట్ క్యాలెండర్ ను సిద్ధం చేశామన్నారు. గడిచిన 6 నెలల్లో ఏపీ ప్రభుత్వం 85కి పైగా ప్రఖ్యాత హోటల్స్, ఎంఐసీఈలతో ఎంవోయూలు కుదుర్చుకుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. అంతేగాక 10,655 కోట్ల పెట్టుబడులు రాబట్టామన్నారు. తద్వారా 8163 గదులు ఏర్పాటు అవుతాయని, 7 ఎంఐసీఈ కన్వెన్షన్ సెంటర్ లు నెలకొల్పబడుతాయన్నారు. వీటి ద్వారా రాబోయే నాలుగేళ్లలో 22325 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కలగనుందన్నారు.

# ఉచిత బస్సుపై రేపు ఉపసంఘం కీలకభేటీ

>> ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు అన్నీ కలిపి 8,548 (74 శాతం) ఉన్నాయి. పథకం అమలులో ఇవే కీలకం కానున్నాయి. సాధారణంగా ప్రతి డిపోలో కొన్ని బస్సులు స్పేర్ కింద పక్కన పెట్టేవి కూడా ఆగస్టు 15 నుంచి ఈ బస్సులనూ రోడ్డెక్కించనున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ఆర్టీసీ 371 స్కూల్ బస్సులు నడుపుతోంది. ఇవి ఆయా నగరాలు, పట్టణాలకు సమీపంలోని గ్రామాలకు ఉదయం వెళ్లి విద్యార్థులను బడులకు తీసుకొస్తాయి. మళ్లీ సాయంత్రం బడుల నుంచి ఊళ్లకు తీసుకెళ్తాయి. మిగిలిన సమయమంతా డిపోలోనే ఉంటాయి. ఇకపై మిగిలిన సమయంలో ఈ బస్సులను కూడా ఇతర రూట్లలో నడపనున్నారు. ప్రయాణికులతో సహనంగా వ్యవహరించండి: పథకం మొదలయ్యాక తొలి మూడు నెలలు అధిక రద్దీ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎక్కువ మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించేందుకు ఆసక్తి చూపిస్తారని, దీనివల్ల అన్ని బస్సుల్లో రద్దీ పెరగనుందని భావిస్తున్నారు. దీంతో డ్రైవర్లు, కండక్టర్లకు అధికారులు తగిన సూచనలు చేస్తున్నారు. రద్దీ సమయంలో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేసినా సహనంగా వ్యవహరించాలని పేర్కొంటున్నారు.

**మహిళలకు వేరుగా టికెట్లు:** ఉచిత ప్రయాణం అమలు ఉన్న బస్సుల్లో మహిళలకు వేరుగా జీరో టికెట్లు ఇవ్వనున్నారు. మగవారికి సాధారణ టికెట్లు, మహిళలకు జీరో టికెట్లు ఇస్తారు. భర్త, భార్య ప్రయాణిస్తే భర్తకు ఛార్జీ ఉండే టికెట్, భార్యకు జీరో టికెట్ రెండూ వేర్వేరుగా జారీ చేస్తారు. జీరో టికెట్ల జారీపైకండక్టర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుత టిమ్స్‌లలో కొత్తగా ఉమెన్ ఫ్రీ టికెట్ అనే ఆప్షన్ తీసుకొస్తున్నారు.

# 15 సీట్లు రాకపోయి ఉంటే మోడీ ప్రధాని కాలేరు

>> ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందన్నారు. దాదాపు 70 నుంచి 100 లోక్‌సభ సీట్లలో రిగ్గింగ్ జరిగి ఉండొచ్చని, ఒకవేళ 15 సీట్లలోనే రిగ్గింగ్ జరిగి ఉంటే మోడీకి ప్రధానిగా అవకాశమే లభించేది కాదని రాహుల్ కామెంట్ చేశారు. చాలా స్వల్ప మెజారిటీతో ప్రధానమంత్రి కుర్చీపై నరేంద్ర మోడీకూర్చొని ఉన్నారనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇంకొన్ని సీట్లు తక్కువగా వచ్చి ఉంటే ఆయన అక్కడ కూర్చోగలిగే వారే కాదని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరిగే అవకాశం ఉంటుందని రాబోయేకొన్ని రోజుల్లో తాము నిరూపించబోతున్నామని ఆయన వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రంలోని ఒక అసెంబ్లీ స్థానంలో ఉన్న ఓటర్ల ఫొటోలు, పేర్లను తమ పార్టీ తనిఖీ చేయగా, మొత్తం 6.5 లక్షల ఓటర్లలోని 1.5 లక్షల మంది ఓటర్లు నకిలీలే అని తేలిందని రాహుల్ చెప్పారు. ఈ సమాచారాన్ని కాంగ్రెస్ విడుదల చేశాక ఎన్నికల వ్యవస్థలో ప్రకంపనలు రావడాన్ని అందరూ చూస్తారని, అది ఆటం బాంబులా కుదిపేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం కొందరి హస్తాల్లోకి వెళ్లిపోయిందని, దాని ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆరోపించారు. ఇంతకుముందు తగిన సాక్ష్యాధారాలు లేక ఈ అంశంపై తాను మాట్లాడలేకపోయేవాడినని తెలిపారు.

# విఛ్చిన్నం చేయలేరు

>> రూ.1000 కోట్లతో రోడ్లు వేయగలిగామని చెప్పుకొచ్చారు. అటవీ అనుమతులతోనే రోడ్లకు ప్రణాళికలు వేసి ముందుకు తీసుకెళ్తున్నామని ఉద్ఘాటించారు. గత జగన్ ప్రభుత్వాన్ని చూశామని.. కూల్చివేతలతో ఆ ప్రభుత్వం మొదలైందని కనీసం రోడ్లు కూడా వేయలేదని, రహదారులపై గుంతలు పూడ్చలేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు రహదారులు, హైవేలు నిర్మిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# '3'కు చేరువలో భారత్

>> ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే వాళ్లు పాకిస్థాన్‌లోనూ, ఇండియాలోనూ ఏడుస్తున్నారని విమర్శించారు. మన సైనిక బలగాలను కాంగ్రెస్ నిత్యం అవమానిస్తోందని, ఆపరేషన్ సింధూర్‌ను తమాషా అని పిలుస్తోందని మోదీ అన్నారు. కాంగ్రెస్ వ్యాఖ్యలను సిగ్గులేని చర్యగా ఆయన అభివర్ణించారు. ఉగ్రవాదులను ఇప్పుడు ఎందుకు చంపారని సమాజ్‌వాదీ పార్టీ అడుగుతోందని, వాళ్లను పిలిచి.. చంపాలా వద్దా అని అడగాలా, లేదంటే వాళ్లు పారిపోయే వరకు వేచి చూడాలని అని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారతదేశ రుద్ర స్వరూపాన్ని ప్రపంచం తిలకించిందని, ఇప్పుడు నవ భారతం శత్రువులకు కాలభైరవుడిగా మారినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. పాకిస్తాన్ వైమానిక స్థావరాలు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయని ఎద్దేవా చేశారు. బ్రహ్మోస్ మిస్సైళ్ల వల్ల పాకిస్తాన్‌కు నిద్ర పట్టడం లేదు.

ఈ క్రమంలో పాక్ మళ్లీ దాడులు చేయాలని చూస్తే, ఉత్తరప్రదేశ్‌లో తయారవుతున్న బ్రహ్మోస్ మిస్సైళ్లతో ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేస్తామని మోదీ హెచ్చరించారు. లక్నోలో బ్రహ్మోస్ తయారీ యూనిట్ త్వరలో ప్రారంభం కానుంది. రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధిగా మారుతోందని, యూపీ డిఫెన్స్ కారిడార్‌లో పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడి పెట్టడం ఇప్పటికే ప్రారంభించాయని ప్రధాని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 03-08-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
నవమి ఉ.9.41
విశాఖ ఉ.6.34
వర్జ్యం ఉ.11.00-12.47
దు.సా.4.52-5.43
శుభసమయం:ఉ.10.00-11.00,సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థికపరిస్థితి సానుకూలంగా ఉంటుంది. వివాదాలకు దూరంగా ఉండండి. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి.

**వృషభం :** అనుకున్న అవకాశాలు శ్రమించడం వలన కలిసివస్తాయి. ఉద్యోగులకు హెూదాలు లభిస్తాయి.

**మిథునం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు సకాలంలో పూర్తిచేస్తారు. శుభకార్యాలకు హజరవుతారు.

**కర్కాటకం :** ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ఆచితూచి వ్యవహ రించండి. ఆర్థికపరిస్థితి మెరుగుపడతాయి.

**కన్య :** సన్నిహితులకు మీవంతు సహాయం అందిస్తారు. సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయి.

**తుల :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** వివాహ, ఉద్యోగ యత్నాలు ముమ్మరం చేస్తారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మకరం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు.

**కుంభం:** ముఖ్యమైన కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తికాగలవు. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది.

**మీనం :** ఆరోగ్యసమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. స్థిరాస్తి వివాదాలు, కోర్టుకేసులు పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వరి నాట్లు వేసిన హోం మంత్రి అనిత



**గజపతినగరం (విజయనగరం జిల్లా), ఆగస్టు 2 ప్రభాతవార్త :** ఆమె రాష్ట్రానికి మంత్రి. జిల్లాకు ఇన్చార్జి మంత్రి కూడా. అయినప్పటికీ తన హోదాను పక్కన పెట్టి రైతుల సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా పొలంలోకి దిగారు. బురదలో అడుగులు వేస్తూ, స్వయంగా తన చేతితో వరి నాట్లు నాటారు. వ్యవసాయ కూలీలతో ఉబాల్లో పాలు పంచుకున్నారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఆమే రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి వంగలపూడి అనిత. గజపతినగరం మండలం బంగారమ్మ పేట వద్ద ఈ అరుదైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మోకాళ్ల వరకు కూరుకుపోయే దమ్ము మడిలో మంత్రి అనిత అతికష్టం మీద కూలీల చేయి పట్టుకొని అడుగుతీసి అడుగు వేస్తూ, వారి కష్టాలను తెలుసుకుంటూ స్వయంగా వరినాట్లను వేయడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఒక ఎకరం పొలంలో నాట్లు వేయడానికి ఎంత సమయం పడుతుంది, ఎంత మంది పని చేస్తారు, రోజుకు ఎంత కూలీ సంపాదిస్తారు తదితర విషయాలను మంత్రి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారురాజు, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు, పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే రైతాంగానికి మంచి రోజులు వచ్చాయని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తొలి విడత నిధులు విడుదల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. వ్యవసాయ, అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు. అనంతరం సభలో ఆమె మాట్లాడుతూ, రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెడుతూ, సూపర్ సిక్స్ లో భాగంగా ఈరోజు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ను విడుదల చేస్తున్నట్లు చెప్పారు. విత్తనం నాటిన దగ్గరనుంచి పంట కోసి ఇంటికి చేర్చేవరకు రైతుకు అన్ని విధాలా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నామన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో రైతన్నకు అన్నివిధాలా భరోసా అందుతోందని చెప్పారు. రైతులకు ఆధునిక పరికరాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా, డ్రోన్ల ద్వారా సాగుకు సహకారాన్ని ఇస్తున్నామని తెలిపారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

## మచిలీపట్నం ఎంపి కార్యాలయం ఎదుట ధర్నా

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన మచిలీపట్టణం ఎంపీ బాలశౌరి కార్యాలయం వద్ద శనివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎంపీ బాలశౌరి దగ్గర పీఏగా పనిచేస్తున్నగోపాల్ సింగ్ కలిసి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తాననని మోసం చేశారంటూ .. బాధితులు ఆందోళన చేపట్టారు. ఉద్యోగాలిప్పిస్తామంటూ .. తమ వద్ద కోటిన్నర రూపాయలు వరకూ వసూలు చేశారని ఆరోపించారు. 60 మంది వద్ద రెండు లక్షల రూపాయల చొప్పున వసూలు చేశారని బాధితులు తెలిపారు. ఎంపీ పీఏ గోపాల్సింగ్ గతంలో ఫేక్ అపాయింట్మెంట్ లెటర్లు ఇచ్చారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అపాయింట్మెంట్ లెటర్ల గడువు ముగిశాయంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. విజయవాడలోని నోవాటెల్కు వస్తే మళ్లీ కొత్తగా అపాయింట్మెంట్ లెటర్లు ఇస్తానని నమ్మించారని వాపోయారు. దీంతో నిన్న నోవాటెల్ హోటల్కు బాధితులు వెళ్లగా, అక్కడకు గోపాల్ సింగ్ రాలేదని చెప్పడంతో బాధితులంతా ఆందోళన చేపట్టారు. తామంతా మోసపోయామని, తమకు న్యాయం చేయాలంటూ ఎంపీ బాలశౌరి కార్యాలయం ఎదుట నిరసన చేశారు. ఎంపీ కార్యాలయం వద్ద ఆందోళన చేయకూడదని పోలీసులు వారిని హెచ్చరించారు. ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే పిసిసిఎంగా ఇతి పాండే



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే బాధ్యతలను చేపట్టారు. ఇతి పాండే 1995ఐఆర్టిఎస్ బ్యాచ్ అధికారిణి. ఆమె అలహాబాద్ విశ్వవిద్యాలయం నుండి మనస్తత్వ శాస్త్రంలో బంగారు పతక విజేత. దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్గా బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఆమె సెంట్రల్ రైల్వే భూసావల్ డివిజన్లో డివిజనల్ రైల్వే మేనేజర్గా బాధ్యతలు నిర్వహించారు. సెంట్రల్ రైల్వే ప్రధాన కార్యాలయంలో చీఫ్ కమర్షియల్ మేనేజర్ (ప్యాసింజర్ సర్వీసెస్)గా, సెంట్రల్, వెస్ట్రన్ రైల్వేలలో సరుకు రవాణా చీఫ్ కమర్షియల్ మేనేజర్, డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్,సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్,డిసిఎం,ఏసిఎంతో సహా వివిధ పదవులలో సేవలను అందించారు. పాండేకు వాణిజ్య విభాగంలో నైపుణ్యంతో పాటు భద్రత, విజిలెన్స్ విభాగాలలో చేశారు. ఇతిపాండే భూసావల్ డిఆర్ఎంగా పనిచేస్తున్న సమయంలో మారుమూల ప్రాంతాలలోని రైల్వే కార్మికులు, వారి కుటుంబాలకు అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ అందించడానికి రుద్ర అనే హాస్పిటల్ ఆన్ వీల్స్ చొరవను ప్రవేశపెట్టారు. ఈ మొబైల్ క్లినిక్ ఆరోగ్య సంరక్షణను మారుస్తూ వారికి అత్యంత అవసరమైన వారికి నేరుగా సకాలంలో వైద్య సేవలను అందిస్తోంది. జనరల్ మేనేజర్స్ అవార్డు(రెండుసార్లు), రైల్వే మంత్రిత్వ శాఖ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ అండ్ మెరిటోరియస్ సర్వీసెస్ 2007, ఉమెన్ అచీవర్స్ అవార్డు 2016లను కైవసం చేసుకున్నారు. ఈఏడాది జూన్ 17న, రైల్వే మంత్రి రాజ్ భాషా రజత్ పదక్తో సత్కరించారు. ముంబైలో మొట్టమొదటి అన్రిజర్వ్డ్ టికెటింగ్ సిస్టమ్ను ఏర్పాటు చేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. క్లెయిమ్స్ ఆఫీసర్గా ఆమె ఎల్ఫిన్స్టోన్ రోడ్ తొక్కిసలాట బాధితులందరికి క్లెయిమ్లు చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఈ ఎపిసోడ్ రైల్వే పరిహారం రైల్వే చట్టం పరిధిలో లేకపోయినా న్యాయవాది ప్రమేయం లేకుండా పరిష్కారం చేయడంలో ముఖ్యమైన పాత్రను పోషించారు. చీఫ్ కమర్షియల్ మేనేజర్(ఫ్రైట్)గా బాధ్యతలను నిర్వర్తిస్తున్న సమయంలో పశ్చిమ రైల్వేపై సరుకు రవాణా కార్యకలాపాల సమగ్ర అవలోకనంపై 'రైడింగ్ ది ఫ్రైట్ ట్రైన్'అనే పుస్తకాన్ని రాశారు. బ్యూరోక్రాట్స్ వార్షిక జాబితా 2024లో 24మంది బ్యూరోక్రాట్ చేంజ్-మేకర్లలో ఆమె ఒకరుగా గుర్తింపు పొందారు. ఈ గౌరవం ఆమె దూరదృష్టి గల నాయకత్వాన్ని, ప్రయాణికుల సేవలు, సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచడంలో అవిశ్రాంత కృషిని ప్రతిబింబిస్తుంది.

## పోలీస్ నియామక ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంక్ సాధించిన రమ్య మాధురి



**దత్తిరాజేరు (విజయనగరం జిల్లా) ఆగస్టు 2 ప్రభాతవార్త:** పోలీస్ నియామక ఫలితాల్లో విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం గడసాం గ్రామానికి చెందిన గొర్లి రమ్య మాధురి రాష్ట్రస్థాయిలో సెకండ్ టాపర్గా నిలిచి 159 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి మహిళా విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సాధించింది. జనరల్ విభాగంలో సెకండ్ ర్యాంకు సాధించింది. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలని, పోలీస్ యూనిఫాం వేసుకోవాలని పట్టుదలతో చదివానని ఆమె తెలిపారు. తన ఆశయం నెరవేరడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. తండ్రి రమణ 2008 సంవత్సరంలో చనిపోవడంతో అప్పటినుండి తల్లి, అన్నయ్య గౌరీ శంకర్ తనను చదివించారని, తన తల్లి అదే గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తుందని రమ్య చెప్పారు. గడసాం హైస్కూల్లో 10వ తరగతి చదివి 9.3 పాయింట్లు మార్కులు సాధించి స్కూల్లో రెండవ స్థానం పొందానన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ విజయనగరంలో పూర్తి చేశానని, కాకినాడలో కోచింగ్ తీసుకుని కానిస్టేబుల్ పరీక్ష రాశానని ఆమె పేర్కొన్నారు. కాగా ఆమె కృషి, పట్టుదల పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రమ్య అద్వితీయ ప్రతిభ పట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందిస్తూ అత్యుత్తమ ఫలితం సాధించడం ద్వారా రమ్య జిల్లాకే గర్వకారణం అయ్యారని ప్రశంసించారు.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

**పెంచలకోన (రాపూరు, నెల్లూరు), ఆగస్టు 2, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేద పండితులు, వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహ, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.



రైతులకు ఆర్థిక సహాయం చెక్కులను అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

## శ్రీకాళహస్తిలో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ లాంఛనం

### ఇది రైతు ప్రభుత్వం: ఎమ్మెల్యే సుధీర్రెడ్డి

**శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే ఆర్థిక సహాయం 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' కార్యక్రమాలను తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, వ్యవసాయశాఖ శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి హాజరయ్యారు. ఈ సంబరాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, డెప్యూటీ సిఎం పవన్కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఫోటోలకు పాలాభిషేకం జరిపారు. ఈ ప్రాంతంలో రైతులు పండించిన పండ్లతో పూజలు చేసారు. ఈ సందర్భంగా చెక్కులను పంపిణి చేసారు. ఇక్కడ రైతులు ఏర్పాటు చేసిన రక రకాల వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అధ్యక్షత వహించారు.

## తెలుగు జాతి ముద్దు బిడ్డ పింగళి వెంకయ్య: వైఎస్ జగన్

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు జాతి ముద్దు బిడ్డ పింగళి వెంకయ్య అని వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని ... వైఎస్.జగన్ నివాళులర్పించారు. జాతీయ జెండా రూపకర్త, తెలుగు జాతి ముద్దు బిడ్డ పింగళి వెంకయ్య గారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఆయన భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నాను అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## మదనపల్లె-చెన్నైల మధ్య రైళ్లు నడపాలి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2,ప్రభాతవార్త** రాయలసీమలోని ప్రఖ్యాత వాణిజ్య వ్యాపార కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన మదనపల్లె నుంచి తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నై మధ్య రైలు సర్వీసులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. దేశంలోనే ప్రసిద్ధిగాంచిన మదనపల్లె టమోటా మార్కెట్ నుంచి టమోటా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి. అలాగే మామిడి తదితర వ్యవసాయ ఉత్పత్తులు ఇక్కడి నుండి చెన్నైలోని ప్రఖ్యాతిగాంచిన కోయంబెడు మార్కెట్, చెన్నైలోని పాండి బజార్,టి.నగర్ మార్కెట్కు అనేక వ్యవసాయ ఉత్పత్తులను తమ తమ అవసరాల నిమిత్తం ఈ ప్రాంత ప్రజలు ప్రస్తుతం రోడ్డు మార్గంలో మదనపల్లి-చెన్నై మధ్య నిత్యం రాకపోకలు సాగించేందుకు రోడ్డు మార్గం మినహా మరో మార్గంలేదు. విచిత్రం ఏమిటంటే రైలు మార్గం ఉన్న రైళ్లు లేకపోవడం, రైలు సదుపాయం లేకపోవడంతో ప్రజలు గత్యంతరం లేక రోడ్డు మార్గంపై ఆధారపడి తమ తమ కార్యకలాపాలను రాకపోకలను కొనసాగిస్తున్నారు. పాకాల,చిత్తూరు,కాట్పాడి మీదుగా మనదపల్లి-చెన్నైల మధ్య రైలు సర్వీసులను నడిపితే ఇటు ప్రజలకు రైలు సదుపాయం కల్పించడంతో పాటు రైల్వేకు రెవెన్యూ ఆదాయం సైతం పెరుగుతుంది. స్వతహాగా సానుకూలస్వభావి అయిన ప్రస్తుత గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ఈ విషయమై దృష్టి సారించాలన్నారు.

# తిరుమల సమాచారం

## పద్మావతిఅమ్మవారి సేవలో కేంద్రమంత్రి గడ్కరీ



**తిరుచానూరు,ఆగస్ట్ 2 ప్రభాతవార్త:** కేంద్రమంత్రి నితిన్గడ్కరీ శనివారం ఉదయం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఆలయం వద్ద రాష్ట్రమంత్రి రాంప్రసాద్రెడ్డి, టిటిడి ఇఒ శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, అమ్మవారిఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ కేంద్రమంత్రికి స్వాగతం పలికారు . అనంతరం ఆలయంలోపల అమ్మవారి ధ్వజస్తంభానికి నమస్కరించారు. అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులుఅందుకున్నారు. ఆలయ అర్చకుడు బాబుస్వామి, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్రెడ్డి, బిజెపి సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుండాల గోపీనాధరెడ్డి ,గాలిపుష్పలత కేంద్రమంత్రి వెంట ఉన్నారు.

## వెంగమాంబ బృందావనానికి పుష్పాంజలి



**తిరుమల,ఆగస్ట్ 2, ప్రభాతవార్తప్రతినిధి:** మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 208వ వర్ధంతి పురస్కరించుకుని తిరుమలలోని వెంగమాంబ బృందా వనానికి పుష్పాంజలి ఘటించారు. శనివారం వెంగమాంబ వంశస్థులు పాల్గొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వెంగమాంబ ప్రాజెక్టు అధికారులు,భక్తులు పాల్గొన్నారు.

## గోవిందుని బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న తిరుమల !

**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లే తిరుమల కొండపై ఏడాదిలో తొమ్మిదిరోజులు పాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలంటే భక్తులకు ఎనలేని ప్రీతి. దేశవిదేశాల నుండి అశేష సంఖ్యలో భక్తులు తరలివస్తారు. తొమ్మిది రోజులు 17వాహనాలపై మలయప్ప స్వామి భక్తులకు కనువిందుచేస్తారు. సెప్టెంబర్ 23 నుండి మొదలుకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆలయం పరిసరాలు , మాఢవీధుల్లో గ్యాలరీలు ఏర్పాటు, తాగునీరు కల్పించేందుకు నీటికొళాయిలు మరమ్మతులు, మాఢవీధుల్లో స్వామివారి దశావతారాల ప్రతిమలతో స్వాగత ఆర్చిలు, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దే పనులు మొదలయ్యాయి. తొమ్మిదిరోజులు జరిగే దేవదేవుని బ్రహ్మోత్సవాలకు కొండంతా సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. ఇలవైకుంఠం నుంచి కలియుగ వైకుంఠానికి సాక్షాత్తు శ్రీమహావిష్ణువు శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించడం, దీంతో వైకుంఠంగానే తీర్చిదిద్దుతారు. వాహనసేవలు ఊరేగే మాఢవీధుల్లో భక్తుల సౌకర్యార్థం గ్యాలరీల పనులు చేపడుతున్నారు. దక్షిణమాఢవీధిలో వాహనసేవల సమయంలో ఇనుపకంచె దాటిరాకుండా ఉండేందుకు బలమైన గోడను నిర్మిస్తున్నారు. భక్తుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకున్నారు. అధునాతన సిసికెమెరాలు, లైటింగ్స్ అన్నీ మార్పుచేస్తున్నారు.

## శ్రీవారి దర్శనంతో ఆనందం: ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందం కలుగుతుందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ప్రముఖులు ఆకాంక్షించారు. తెలిపారు. తిరుమలలో భక్తులకు దర్శన ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు సంతోషంగా స్వామివారిని దర్శనం చేసుకోగలుగుతున్నారన్నారు.

శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మృదంగం విద్వాంసుడు యల్లా వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తానా వేముల సతీశ్, నటుడు ఆది ,తమన్లు కుటుంబంతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుపతి ఎస్వీజూలో ఆత్మకూరు ఆడపులి మృతి



**తిరుపతి,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలో పిఏపురం సెక్షన్ బైర్లూటిరేంజ్లో గతనెలలో పట్టుబడి తిరుపతి ఎస్వీజూకు తరలించిన టి-132 ఆడపులి చికిత్స తీసుకుంటూ శనివారం ఉదయం మృతి చెందింది. ఆత్మకూరులో తీవ్రంగా గాయపడిన ఆడపులిని జూలై 7వతేదీ అటవీశాఖ అధికారులు తిరుపతి జూకు తరలించారు. ఎస్వీపశువైద్యకళాశాల సర్జరీ విభాగం ప్రొఫెసర్లు ఆధ్వర్యంలో ఓరల్ కేవిటీ ఫిస్టులా తిరిగి తెరచుకోవడంతో మళ్ళీ సర్జరీ చేశారు. గతనెల 16వతేదీనుండి గాయానికి మృదువైన పీట్లు లోపలి మెత్తనిపొరలు అదనపు సంరక్షణగా కుట్లునయం కావడానికి మెత్తని మాంసం ,గ్లూకోస్,ఎలక్ట్రోలైట్, యాంటీబయాటిక్స్ ఇవ్వడం జరిగింది. టి-132 ఆడపులి రెండు రోజులుగా ఆహారం తీసుకోకుండా నీటిపైనే ఆధారపడింది. శనివారం ఉదయం మృతి చెందింది. ఎస్వీపశువైద్యకళాశాల పాథాలజీ విభాగం ప్రొఫెసర్ ఆధ్వర్యంలో పోస్టుమార్టమ్లో సెప్టీసీమియా షాక్తో మృతి చెందిందని తెలిపారు.. జంతుప్రదర్శనశాలలో ఖననం చేశారు.

## క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో డిజిటల్ మార్పులు : డిజిపి హరీష్కుమార్

**విజయవాడ, ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:,** భారత ప్రభుత్వం హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆమోదించిన ఇంటరాపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసిజెఎస్) 2.0 ను ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రారంభించింది.ఏపీ డీజీపీ హరీష్కుమార్ గుప్తా శనివారం లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రూ.88.03 కోట్లు విలువైన ఈ ప్రాజెక్ట్ ద్వారా, క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలోని ముఖ్యమైన శాఖలైన పోలీస్, జైలు, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్స్, కోర్టులు అనే 5 విభాగాల్లో ఆధునిక హార్డ్ వేర్ మరియు మౌలిక సదుపాయాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా డీజీపీ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ లక్ష్యం కాగితం లేని, సాంకేతికత ఆధారిత డేటా మార్పిడి ద్వారా న్యాయవ్యవస్థను సమర్థవంతంగా, పారదర్శకంగా, వేగవంతంగా చేయడం. ఇది క్రిమినల్ జస్టిస్ డెలివరీ విధానాన్ని సమూలంగా మార్చే విప్లవాత్మక చర్యగా నిలవనుంది. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ దేశవ్యాప్తంగా ఒక రోల్ మోడల్ గా నిలిచింది, అత్యాధునిక హార్డ్ వేర్ ను అత్యంత పోటీతత్వ ధరలకు కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదా చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రధానంగా కొనుగోలు చేసిన పరికరాలు ఉంటాయి.4,575 ఆల్ఇన్వన్ పీసీలు ప్రతి పోలీస్ స్టేషన్ కు 4 డెస్క్ టాప్లు, ప్రతి కోర్టు కాంప్లెక్స్ కు 2 డెస్క్ టాప్ లు, స్టేట్ ఫోరెన్సిక్ ల్యాబ్ కు 5 డెస్క్ టాప్ లు , రీజినల్ ఫోరెన్సిక్ ల్యాబ్ లు కు 3 డెస్క్ టాప్ లు, అలాగే జైళ్ల శాఖ,ప్రాసిక్యూషన్ కార్యాలయాల కోసం అదనపు పరికరాలు, ఇవన్నీ వేగవంతమైన డేటా ప్రాసెసింగ్ ను అందిస్తాయి1,259 వెబ్ క్యామ్ లు ,అన్ని శాఖల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ మరియు సాక్ష్యాల రికార్డింగ్ కోసం 520 హైఎండ్ ల్యాప్ టాప్ లు ప్రతి పబ్లిక్ ప్రాసిక్యూటర్/అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు ఒకటి (మొత్తం 465) , ఫీల్డ్ ఆఫీసర్లు మరియు పరిపాలనా పనుల కోసం అదనపు యూనిట్లు.1,483 మల్టీ ఫంక్షనల్ ప్రింటర్లు ఉంటాయి.అన్ని ఎండ్ పాయింట్ లు మరియు సున్నితమైన డేటా కోసం తి, ఆధారిత తక్షణ ప్రమాద గుర్తింపు, సెంట్రలైజ్డ్ మానిటరింగ్, క్లౌడ్ పాలసీ మేనేజ్మెంట్ వంటి ఫీచర్లతో ఒక బలమైన ఎండ్ టు ఎండ్ భద్రతా పరిష్కారం, ,దిరిళీ 2.0 ప్రారంభంతో, భారతదేశంలో డిజిటల్ పోలీసింగ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందు వరుసలో నిలుస్తోంది. అత్యుత్తమ పరికరాలను పొందడమే కాకుండా, పోలీస్, జైళ్లు, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్స్, కోర్టుల శాఖలలో వినూత్న పరిష్కారాలను సమర్థవంతంగా అమలు చేసి, పారదర్శకత, భద్రత, వేగవంతమైన న్యాయనివేదిక కోసం కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఈ ప్రయోగం అన్ని శాఖల మధ్య సమన్వయాన్ని బలపరిచేలా, ప్రజలకు వేగంగా విశ్వసనీయంగా న్యాయం అందించే దిశగా నడిపిస్తోంది.




ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఐసిజెఎస్ 2.0 ప్రారంభిస్తున్న డీజీపీ

## అన్నవరం దేవస్థానంలో సమస్యలపై ప్రక్షాళన చేపట్టాలి

### లేని పక్షంలో ఆలయం వద్ద ఆందోళన :బ్రాహ్మణ సంక్షేమ వేదిక అధ్యక్షుడు రామం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఆగస్టు 2( ప్రభాతవార్త ):** కాకినాడ జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో జరుగుతున్న అవకతవకలు,వేద పాఠశాల విద్యార్థుల మౌలిక సదుపాయాలు, సమస్యలపై ప్రభుత్వం స్పందించి ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందని బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆంధ్ర రాష్ట్ర జోనల్ అధ్యక్షులు మిర్తిపాటి రామం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్నవరం దేవస్థానానికి ఒక విశిష్టత ఉందన్నారు. అటువంటి దేవస్థానంలో జరుగుతున్న అవినీతి, సమస్యలపై వస్తున్న పత్రికల వార్తా కథనాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని అధికార యంత్రాంగం పై చర్యలు చేపట్టాలన్నారు. ఇక్కడ వేద పాఠశాలలోని విద్యార్థులు అస్వస్థకు గురై, హాస్పటల్లో వైద్యం పొందుతున్నారనే వార్త విని చాలా బాధపడటం జరిగిందన్నారు. తల్లిదండ్రులు లేని పేద పిల్లలు వేద విద్యను నేర్చుకుని కుటుంబానికి ఆసరాగా నిలవాలనే సదుద్దేశంతో వేద పాఠశాలలో చేరడం జరుగుతుందన్నారు. అటువంటి వేదవిద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. వేద పాఠశాల విద్యార్థులకు సరైన పోషకాహారం అందించడం లేదనేది పత్రికలు వాస్తవాలు వెల్లడిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భోజనంను కాంట్రాక్టర్ కి అప్పగించడంతోనే ఆ విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారం అందటం లేదన్నారు. అన్నవరం వేద పాఠశాలకు విశేషత ఉందని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో వేద విద్య నేర్చుకున్న విద్యార్థి నేడు కంచి కామకోటి పీఠాధిపతి అయ్యారని ఆయన వెల్లడించారు. అటువంటి వేద పాఠశాల రాజకీయ వ్యవస్థతో భ్రష్టు పడుతుందన్నారు. నెలరోజులు గడవకముందే వేద పాఠశాల విద్యార్థులు రెండుసార్లు అస్వస్థకు గురి కావడం చాలా బాధాకరమన్నారు. కమిషనర్ విచ్చేసి విద్యార్థులను పరామర్శించడం కాకుండా అక్కడ బాధ్యులపై చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఒకటి , రెండు కాదు చాలా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని..నెయ్యి డబ్బాలు తరలిపోతున్నాయి, శానిటేషన్ కార్మికుల పీఎఫ్ సొమ్ములు దారి మళ్ళాయి. వీటన్నిటి పైన తూతూ మంత్రపు చర్యలు కాకుండా అన్నవరం దేవస్థానం కి పట్టిన గ్రహణం ఎవరనేది పూర్తిస్థాయి విచారణ చేపట్టి ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఆలయంలో జరిగిన అవకతవకలు, సమస్యలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆలయం వద్ద ఆందోళన చేపడతామని రామం హెచ్చరించారు.



దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

బహిరంగ టెండర్ ప్రకటన నం. B-E29-TRD-TNDR-19-2025-26, తేది: 30.07.2025

PUB/0935

ఈ క్రింది పనుల కోసం దిగువ సంతకందారుచే IREPS లో టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి.

టెండర్ నం. B-E29-TRD-TNDR-19-2025-26, పనిపేరు: విజయవాడ డివిజన్-BZA డివిజన్లోని NLR, BPP మరియు BZA సబ్ డివిజన్లలో స్టాప్ సిగ్నల్లకు సంబంధించి హై స్పీడ్ Sis యొక్క ఏర్పాటు లేదా IOL లను మార్చడంతో అనుసంధానంలో OHE కు చేర్పులు మరియు మార్పులు. సుమారు విలువ (రూ) : రూ.5,84,69,380.91. బిడ్ సెక్యూరిటీ (బయానా) : రూ.4,42,400.00/-. పూర్తి చేయు కాలం : 12 నెలలు. ముగింపు తేది : 25.08.2025 15:00 గంటలకు. టెండరు ఫారం ధర (రూ) : నిల్.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TRD/ విజయవాడ.

A1154

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్లోడింగ్కు, దయచేసి వెబ్సైట్లు http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

భారతదేశంలో నిరుద్యోగుల్లో అత్యధికంగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారు ఉండటం బాధాకరంగా ఉంది.దేశంలో 83 శాతం మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా ఉంటున్నారు. ఇంజినీరింగ్‌లో కూడా కంప్యూటర్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు ఎక్కువగా నిరుద్యోగులుగా ఉంటున్నారు. ఇంజినీరింగ్ నిరుద్యోగుల్లో 7.5 శాతంమంది కంప్యూటర్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు నిరుద్యోగులుగా ఉంటున్నారు. దీనివల్ల ఈ రంగం నిరుద్యోగ డిగ్రీ హోల్డర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. ఇంజినీరింగ్ వారి తరువాత 46శాతం బిజినెస్ గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రతిష్టాత్మకమైన అర్హతలు ఉన్నప్పటికీ యువ నిపుణులు ఉపాధిని పొందేందుకు ఇబ్బందిపడుతున్నారు. ఇక ఆర్ట్ హిస్టరీ చదివిన వారిలో 3శాతం మంది నిరుద్యోగులుగా ఉంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. సిఏ పూర్తిచేసిన వారు సైతం నిరుద్యోగులుగా ఉన్నారని ప్రజలు తరచుగా చెబుతుంటారు. దేశంలో సుమారు 20వేల మంది కొత్తగా అర్హత సాధించిన సిఏలు ఒకే ప్రయత్నంలోనే మార్కెట్‌లోకి ప్రవేశించారు వారు నిరుద్యోగులుగానే కొనసాగుతున్నారు. చివరికి ఐఐటీలు,ఎన్ఐటీల్లో చదువును పూర్తి చేసుకున్న వారు సైతం నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. గత సంవత్సరం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో 24,230 మంది ఐఐటి, ఎన్ఐటి విద్యార్థులల్లో దాదాపు 8వేల మంది విద్యార్థులకి ఉద్యోగాలు లభించలేదు. ఆంత్రోపాలజీ గ్రాడ్యుయేట్ల 9.4 శాతంమంది నిరుద్యోగులుగా ఉన్నారు. భౌతిక శాస్త్రంలో గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన వారిలో 7.8 శాతం మంది నిరుద్యోగులుగా మారుతు న్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు మరి కొన్ని రాష్ట్రాల్లోనూ ఇంజనీరింగ్ పూర్తి చేసిన గ్రామీణప్రాంతనిరుద్యోగులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారు.

# పెరుగుతున్న నిరుద్యోగం

నాగమణీంద్ర పల్లాపు

భారతదేశం జనాభాలో ప్రపంచంలో నంబర్ వన్ స్థానానికి చేరింది. జనాభాలోనే కాదు.. నిరుద్యోగంలో కూడా నంబర్ వన్ స్థానంలోనే ఉన్నట్టు కొన్ని సర్వేలను బట్టి చూస్తే తెలుస్తోంది. ప్రపంచంలోనే ఎక్కువ మంది జనాభా ఉన్న దేశంగా ఉన్న ఇండియాలో యువత కూడా ఎక్కువగానే ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సందర్భాల్లో చెబుతూ వస్తోంది.. ప్రపంచంలోనే ఎక్కువ యువత ఉన్న దేశం భారతదేశమని.. ఇక్కడ ఏదైనా చేయడానికి సరిపడా యువత ఉన్నారని చెబుతోంది. ఇది వాస్తవమే. అయితే పనిచేయడానికి యువత సిద్ధంగా ఉన్నప్పటికీ వారికి పని కల్పించే వారు లేరు. దేశంలో ఉన్న యువతకు ఉపాధి లేక ఖాళీగా తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిరుద్యోగుల్లో కూడా రెండు రకాల నిరుద్యోగులు ఉన్నారు. వారిలో చదువుకుని ఎటువంటి ఉపాధి లేకుండా ఉన్న నిరుద్యోగులు ఒకరకమైతే.. చదువు లేకుండా చేయడానికి పనిలేకుండా ఉండే నిరుద్యోగులు మరోరకం. ఇలా రెండు రకాల నిరుద్యోగులతో భారతదేశం కొనసాగుతోంది. భారతదేశంలో నిరుద్యోగుల ఖచ్చితమైన సంఖ్యను గుర్తించడం కష్టమే అయినప్పటికీ, భారతదేశ గ్రాడ్యుయేట్ జనాభాలో గణనీయమైన భాగం నిరుద్యోగులుగా ఉన్నారని నివేదికలు సూచిస్తున్నాయి. 25 ఏళ్లలోపు వారికి ఇది 42.3 శాతం నుంచి 54.8 శాతం వరకు ఉంటుందని అంచనా. ముఖ్యంగా ఇంజినీరింగ్, వ్యాపారం(కామర్స్) వంటి రంగాలలో గ్రాడ్యుయేట్లు పెద్ద సంఖ్యలో డిగ్రీలు పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరకడం కష్టమవుతోందని ది వైర్ నివేదిక ప్రకారం తెలుస్తోంది.భారతదేశంలో దాదాపు 28మిలియన్ల మంది విద్యావంతులైన నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం వెతుకుతున్నారు. దాదాపు 100 మిలియన్ల మంది వ్యక్తులు నిరుద్యోగులుగా కొనసాగుతున్నారు. ప్రధానంగా మహిళలు పనికోసం వెతకడం మానేశారని నివేదికలు చెబుతున్నాయి. భారత్‌లో నిరుద్యోగం తాండవిస్తోందని అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్‌వో), మానవాభివృద్ధి సంస్థ(ఐహెచ్‌డీ) సంయుక్త అధ్యయనంలో వెల్లడైంది. 'భారత నిరుద్యోగ నివేదిక-2024'లో పలు కీలక విషయాలను వెల్లడించింది.

ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఐటీఎల విడుదల చేసింది. ఈ నివేదిక ముఖ్యంగా చదువుకున్న యువత ఉద్యోగాలు లేక ఈసురోమంటున్నారని తెలిపింది. 2022 నాటికి దేశంలోని మొత్తం నిరుద్యోగుల్లో 83శాతం మంది యువతేనని ఆ అధ్యయనం పేర్కొంది. అంతేకాక మొత్తం నిరుద్యోగుల్లో చదువుకున్న యువత 2000నాటికి 54.2 శాతం ఉండగా 2022 నాటికి అదికాస్త 65.7శాతానికి పెరిగింది. ఈ పరిస్థితి భారత్



వంటి అభివృద్ది చెందుతున్న దేశానికి తీవ్ర ఇబ్బందేనని నివేదిక స్పష్టంచేసింది. ప్రస్తుతం నిరుద్యోగులైన యువ విద్యావంతుల్లో మహిళలు 76.7 శాతంగా ఉంటే పురుషులు 62.2 శాతం మంది ఉన్నారు. కరోనా కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు భారీగా తగ్గ నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. 2000లో ఉద్యోగాలు పొందిన యువతలో సగం మంది స్వయం ఉపాధిని పొందినవారే. వీరిలో 13 శాతం మంది రెగ్యులర్, 37శాతం మంది తాత్కాలిక ఉద్యోగాలు దక్కించుకున్నారు. వచ్చే పదేళ్ల కాలంలో భారత్‌లో 70 నుంచి 80 లక్షల యువశక్తి అందుబాటులోకి రానుంది. దేశంలో గణనీయమైన శాతంలో గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా కొనసాగుతున్నారు. ఇండియా టుడే ప్రకారం, ఇండియా స్కిల్స్ రిపోర్ట్ -2025 ప్రకారం భారతీయ గ్రాడ్యుయేట్లలో కేవలం 54.8 శాతం మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారని సూచిస్తుంది. మెర్సర్, మెట్ల్ గ్రాడ్యుయేట్ స్కిల్ ఇండెక్స్- 2025 ఈ సంఖ్య ఇంకా తక్కువగా, 42.6 శాతం ఉంటుందని అంచనా వేసింది. చాలా మంది గ్రాడ్యుయేట్లు నిరంతర నిరుద్యోగం కారణంగా మరుకూ ఉద్యోగాల కోసం వెతకడం మానేస్తున్నారు. దీని వలన వాస్తవ నిరుద్యోగ సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఆటోమేషన్, ఏఐ మూలంగా ప్రభావితమైన అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ మార్కెట్ నైపుణ్యాల అంతరాన్ని సృష్టిస్తోందని.. దీని వలన గ్రాడ్యుయేట్లకు తగిన ఉపాధి దొరకడం కష్టమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంజినీరింగ్, కామర్స్ వంటి రంగాలలో గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగ రేటు ఎక్కువగా ఉంది. సుమారు 83 శాతం ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, 46 శాతం బిజినెస్ గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా మిగిలిపోయారు. ఇంజినీరింగ్, బిజినెస్ మేనేజ్మెంట్ చేసిన వారే కాకుండా చాలా మంది గ్రాడ్యుయేట్లు కూడా నిరుద్యోగులుగా ఉన్నారు. వారి విద్యా అర్హతలు, నైపుణ్య సెట్లకు సరిపోని ఉద్యోగాలలో పనిచేస్తున్నారు. వివిధ అంశాలు గ్రాడ్యుయేట్ నిరుద్యోగానికి దోహదం చేస్తాయి. నైపుణ్యాలు, ఉద్యోగ అవసరాల మధ్య అసమతుల్యత, ఆర్థిక మందగమనం, ఉద్యోగ మార్కెట్ అభివృద్ధి చెందుతున్న స్వభావం వంటివి నిరుద్యోగానికి కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో చదువుకున్న నిరుద్యోగులు ఎక్కువగానే ఉన్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఎంసీఏ వంటి ఉన్నత కోర్సులు చేసిన వారు కూడా నిరుద్యోగులుగా మారుతున్నారు. వారితోపాటు పీహెచ్‌డీలు చేసిన వారు కూడా నిరుద్యోగులుగా మారుతున్నారు. ప్రతి ఏడాది లక్షలాది మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు తమ చదువును ముగించుకొని నిరుద్యోగులుగా రోడ్లపైకి వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏడాదిలో సుమారు 50 వేల మంది ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేస్తున్నారు. అలాగే ఏపీలో ఇంతకంటే ఎక్కువగా సుమారు 60వేల మంది ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసుకుంటున్నారు. చదువుకున్న వారు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటారు. అవి కేంద్ర ప్రభుత్వ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఏవైనా కావటుందని చూస్తారు. అయితే చదువుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్లను జారీ చేస్తాయి. వాటి ద్వారా వచ్చే ఉద్యోగాలు తక్కువగానే ఉంటాయి. ఇక ప్రైవేటు ఉద్యోగాలు ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఎక్కువగానే ఉంటాయి. వాటిలో కూడా చదువుకున్న వారందరికీ వచ్చే అవకాశం లేదు. చదువుకున్న వారిలోకూడా నైపుణ్యాలు(స్కిల్స్) ఉన్న వారికి ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటుండగా.. సాధారణ డిగ్రీ కోర్సులు చేసిన వారికి తక్కువగా ఉంటున్నాయి. చదువుకున్న వారిసంఖ్య లక్షల్లో ఉండటం.. పోస్టుల సంఖ్య వందల్లో ఉండటంతో పోటీ విపరీతంగా ఉంటుంది. చివరికి ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు, ప్రైవేటు ఉద్యోగాలకి సైతం చిన్నస్థాయి ఉద్యోగాలకు సైతం ఉన్నత చదువులు చదివిన వారు పోటీపడుతున్న వైనం కనబడుతోంది. గతంలో తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్‌లోనూ కానిస్టేబుల్ పోస్టులకి పీహెచ్‌డీ చేసిన వారు సైతం దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన సమయంలో నిరుద్యోగుల కోసం వయోపరిమితిని ప్రభుత్వం పెంచడంతో రిజర్వేషన్ పొందే అభ్యర్థులు 50సంవత్సరాల పైబడిన వారు సైతం ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ మధ్యకాలంలో ముంబయి పోర్టులో గ్రూప్-4 ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ జారీ చేస్తే అందులో గ్రూప్-4 ఉద్యోగానికిసైతం పీహెచ్‌డీ, పీజీలు, ఇంజినీరింగ్ చేసిన వారు దరఖాస్తు చేసుకున్నారు. దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. దేశంలో నిరుద్యోగం ఏ మేరకు ఉందో. పీహెచ్‌డీ,డిగ్రీ కలిగి ఉండటం కేవలం ఒకప్రత్యేకత మాత్రమే కాదు. ఇది ఒక జీవనోపాధి ప్రాముఖ్యం. ఒక సంస్థ నివేదించిన ప్రకారం పీహెచ్‌డీ హోల్డర్ల నిరుద్యోగిత రేటు 1శాతం కంటే తక్కువగా ఉండటంతో, జాతీయ సగటు 7శాతంతో పోలిస్తే, అధిక నైపుణ్యం కలిగిన వ్యక్తుల డిమాండ్ స్పష్టంగా ఉందని తెలుస్తోంది.ఇండియాలో ఎంబిబిఎస్ చదివితేఉద్యోగం వస్తుందనే అభిప్రాయం బలంగా ఉంటుంది. అయితే దేశంలో ఎంబిబిఎస్ పూర్తిచేసిన వారిలో సైతం 16 శాతం నిరుద్యోగులుగా ఉంటున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ●

# అ'ధర్మస్థల' మా?

శక్తులు — కర్ణాటక

ఎ.వి.వి ప్రసాద్

దాచేస్తే దాగని సత్యాలు మన చుట్టూ అనేకానేకం కనిపిస్తూంటాయి. అయితే అవి బహిర్గతం కాకుండా అనేక రకాల 'శక్తులు' కూడా పనిచేస్తుంటాయి. ఆ శక్తులు ఇవీ అని చెప్పలేం. కొన్ని సార్లు రాజకీయ శక్తులు, మరి కొన్ని సార్లు వ్యాపార శక్తులు, ఇంకొన్ని సార్లు ఇతర సామాజిక శక్తులు వాటిలో ఉంటాయి. కొన్ని సందర్భాల్లో అన్నీ కలిసి పనిచేస్తుంటాయి కూడా. కర్ణాటకలోని ధర్మస్థలలో ఇటీవల వెలుగులోకి వచ్చిన అసహజ మరణాల గురించి ఆరా తీస్తుంటే అక్కడ ఈ అన్నిశక్తులు కలగలిసి పనిచేశాయేమో! అనే అనిపిస్తుంది. ఒకరు,ఇద్దరు కాదు.. కొన్ని వందల మంది పురుషులు, మహిళలు ధర్మస్థల క్షేత్రంలో అసహజ మరణాలకు గురయ్యారనీ, వారిలో కొందరు స్థానికులుకాగా, కొందరు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారనీ తెలుస్తోంది. ధర్మస్థల ఒక పెద్ద పుణ్యక్షేత్రం గనుక నిత్యం ఎందరో భక్తులు, పర్యాటకులు వచ్చి వెళ్తూండడం సాధారణమే. అయితే వారిలో కొందరు అక్కడే అదృశ్యమవుతున్నట్లుగా తెలుస్తోంది. అలా అదృశ్యమైన వారిలో కొందరి మృతదేహాలను క్షేత్రం పరిసర ప్రాంతాల్లోనే ఖననం చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. తమవారి ఆచూకీ తెలియడం లేదనే ఫిర్యాదులు వచ్చినపుడు క్షేత్రంపై, అక్కడి పరిస్థితులపై బయటివారికి అనుమానాలు కలుగుతున్నాయి. లేదంటే గుట్టుచప్పుడు కాకుండా ఆ మృత దేహాలు 'భూస్థాపిత'మైపోతున్నాయి. దీని వెనుక గల మిస్టరీ ఏమిటన్నదే అంతుచిక్కకుండా ఉంది. చాలా కాలం నుంచి లెక్కలేనన్ని మృతదేహాలను అలా పూడ్చిపెట్టిన ఓ పారిశుధ్య కార్మికుడు దక్షిణ కన్నడ జిల్లా ఎస్పీ అరుణ్‌కు జూలై రెండోవారంలో రాసిన ఓ లేఖ తొలుత దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.' 1998 నుంచి 2014 మధ్య వందకు పైగా మృత దేహాలను ఖననం చేశాను. నా చేత ఆ పనులు చేయించిన కొందరు వ్యక్తులు మా కుటుంబానికి చెందిన యువతి పైనే అఘాయిత్యానికి పాల్పడదంతో బెదిరిపోయి మేము ఆ ప్రాంతం వదలి పారిపోయాం. కానీ పాప భీతితో వణికిపోతూ ఈ లేఖ రాస్తున్నా. తగిన రక్షణ కల్పిస్తే అన్ని నిజాలు బయటపెడతా ' అంటూ అతడు ఆ లేఖలో రాశాడు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. ప్రభుత్వానికి సమాచారం తెలియగానే జూలై 19న నలుగురు సీనియర్ ఐపిఎస్‌లతో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఆ కార్మికుడు ఇచ్చిన కొన్ని ఆధారాలతో 13 పాయింట్లను సిట్ గుర్తించి అక్కడ తవ్వడం మొదలు పెట్టింది. గత బుధ వారం (30,జూలై) ఒక పాయింట్ వద్ద తవ్వుతుం డగా ఓ అస్థి పంజరం అవశేషాలు



సిట్

పాక్షికంగా బయట పడినట్లు సమాచారం. కొంత దూరంలో కొన్ని ఎముకలు కూడా దొరికాయి. కొన్ని ఆధారాలను బట్టి ఆ అస్థి పంజరం పురుషునిదిగా భావించారు. మరో చోట ఓ పుర్రె కనిపించిందనీ,అది ఓ మహిళది కావచ్చనీ అంటున్నారు. అవశేషాలు ఎవరివనేది ఒక సందేహమైతే,అవి అసహజ మరణాలకు చెందినవేనా? అన్నది మరో సందేహం. పారిశుధ్య కార్మికుని లేఖవల్ల కొన్ని వందల అసహజ మరణాలు సంభవించాయనే విషయం స్పష్టమవుతోంది. అలా ఖననం చేసింది, చేస్తున్నది అతనొక్కడే కాదు. అతనికి ముందు, తర్వాత కూడా చాలా జరిగాయని సిట్ దర్యాప్తు ద్వారా తెలుస్తోంది. దక్షిణ కన్నడ జిల్లాలోని ధర్మస్థల మంజునాథ స్వామి కొలువైన గొప్ప పుణ్యక్షేత్రం. ఆలయం మినహా ఇతర ఎలాంటి ప్రాధాన్యాలు ఆ ప్రాంతానికి లేవు. రాజ్యసభ సభ్యుడైన డా. వీరేంద్ర హెగ్డే ఐదు దశాబ్దాలుగా ఆలయం ధర్మాధికారిగా ఉంటు న్నారు. భక్తుల సంఖ్య రానురాను పెరుగుతున్న సమయంలో తాజాగా వచ్చిన ఆరోపణలు భక్తుల్లో తీవ్ర భయాందోళనలకు కారణమవుతు న్నాయి. గత పదేళ్లలో ధర్మస్థల చుట్టుపక్కల 450 మంది పైగా అదృశ్యమైనట్లు పోలీసు లెక్కల ప్రకారం తెలుస్తోంది. దానికి రెండు మూడు రెట్లు ఎక్కువే వాస్తవ సంఖ్యలుండొచ్చని స్థానికులు అంటున్నారు. నేత్రావతి నది ఇసుక పాయల్లో కలిసిపోయిన శరీరాలుఎన్నో, ఎన్నెన్నో! మంజునాథ ఆలయానికి సంబంధం ఉన్నవ్యక్తులే ఈ అదృశ్య మరణాల వెనుక కూడా ఉన్నారనీ, అందుకే తాను అక్కడి నుంచి పారిపోయాననీ పారిశుధ్య కార్మికుడు చెబుతు న్నాడు. అదే నిజమైతే ఇది చాలా పెద్దమిస్టరీయే అవుతుంది. గ్రామం నుంచి ఢిల్లీ దాకా ఎందరి పునాదులో కదులుతాయి. కానీ పాతికేళ్లుగా మిస్టరీని తొక్కిపెడుతున్నవారు ఇప్పుడు బయ టకు రానిస్తారా అన్నది మరో సందేహం. ఆ మృతదేహాలేగాక ఎన్నో నిజాలు కూడా అక్కడ భూస్థాపితమవుతున్నాయి. వాటిని బయటకు లాగాలంటే సిట్ దర్యాప్తు సరిపోతుందా! అన్నది మరోసందేహం. అసహజ మరణాలకు సంబం ధించిన ఆరోపణలు రావడంతో 2015లోనే రాష్ట్ర ప్రభుత్వం ఉగ్రప్ప కమిటీని ఏర్పాటు చేసింది. తర్వాత మూడేళ్లకు ఆ కమిటీ నివే దికను సమర్పించింది. యేడాదికి 300 మంది పురుషులు, మహిళలు, కొందరు బాలలు కూడా అక్కడ అసహజ మరణాలకు గురైనట్లుగా ఆ కమిటీ గుర్తించింది. కొందరు ఆత్మహత్యలు చేసుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు కానీ అందుకోసం ఎవరైనా ధర్మస్థల దాకా వస్తారా? అన్నదీ సందేహమే. అక్కడ అదృశ్యమైన వారిలో కొందరు డాక్టర్లు, జర్నలిస్టులు కూడా ఉన్నారట. సామాజిక మాధ్యమాల్లో హోరెత్తిపో తున్న ఈ ఉదంతంపై పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిగితేనే అసలు వాస్తవాలు వెలుగులోకి రావచ్చు. లేకుంటే ఉగ్రప్ప కమిటీ నివేదిక మూలపడినట్లు గానే సిట్ దర్యాప్తు కూడా ఏమీ తేల్చలేకపోవచ్చు. ఈ అసహజ మరణాల మిస్టరీ తేలకపోతే పుణ్య క్షేత్రమైన ధర్మస్థల చరిత్రలో అధర్మస్థలగా మిగిలిపోయే ప్రమాదం ఉన్నదని భక్తులు వాపోతున్నారు. మిస్టరీ వెనుక గల అదృశ్య హస్తాన్ని త్వరగా కనుగొనవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

# 'నోబెల్ శాంతి' కి ట్రంప్ తహతహ!

ఉబలాటం — అమెరికా

గన్ని మోహన్

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు నోబెల్ శాంతి పురస్కారంపై మక్కువ రోజు రోజుకూ పెరుగుతూ వస్తోంది. ఏకంగా వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు శాంతిపురస్కారం ప్రధానం చేయాలని ప్రకటించారు. ప్రపంచ దేశాల్లో ఆరు శాంతి ఒప్పందాలకు ట్రంప్ దౌత్యం నెరపారని, అణు యుద్ధాలను సైతం విరమింప చేసారంటూలీవిట్ పేర్కొనడం గమనార్హం. గడచిన ఆరునెలల్లో నెలకొక వివాదం చొప్పున వివాదాలను పరిష్కరించారని, ఆరు శాంతి ఒప్పందాలు జరగడంలో ట్రంప్ ఎనలేని కృషి చేసారని లీవిట్ చెప్పుకొచ్చారు.అసలు ఇప్పటికే ట్రంప్ తాను స్వయంగా ఉక్రెయిన్, రష్యా, ఇరాన్-ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణలు తానే నివారించానని నోబెల్ శాంతి పురస్కారం అంటూ ఇస్తే తనకే ఇవ్వాలంటూ గతంలోనే ప్రకటించారు. అందుకు తగినట్లుగానే ఆయనకు శాంతిపురస్కారం ప్రధానం చేయాలంటూ వివిధ దేశాధినేతలు కూడా ఎండార్స్‌మెంట్లు ఇస్తామని ప్రకటించారు. అధ్యక్షుడుగాపాలన పగ్గాలు చేపట్టిన ఏడాదిలోనే ట్రంప్ పాకిస్థాన్, ఇండియా, థాయిలాండ్ కాంబోడియా, ఇజ్రాయెల్ ఇరాన్, రువాండా, కాంగో, సెర్బియా కొసావో, ఈజిప్టు ఇథియోపియా దేశాలమధ్య రగిలిన రావణకాష్టాలన్నింటినీ విరమింపచేసి ఆదేశాల మధ్య సఖ్యతకు ఎంతో కృషిచేసారంటూ వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ చెప్పుకొచ్చారు.ఇక ఇండియా పాకిస్థాన్‌లమధ్య ఆపరేషన్ సింధూర్‌ను విరమింపచేసింది తానేనని ట్రంప్ ఏకంగా 30సార్లు అయినా చెప్పి ఉంటారని భారత్‌లోని విపక్షాలు చెపుతున్న సంగతి తెలిసిందే.సింధూర్ ముగిసిన వెంటనే పాక్‌కు ఐఎంఎఫ్‌రుణం మంజూరులోను, యుద్ధ తాత్కాలిక విరమణలోను సాయం చేసారనుకుందో ఏమోకానీ పాక్‌తనంత తానుగా డొనాల్డ్‌ట్రంప్‌ను నోబెల్ శాంతిపురస్కారానికి ఎంపికచేయాలని తమ దేశం తరపున ఎండార్స్‌మెంట్ ఇస్తామని ప్రకటించేసింది.ఇప్పటివరకూ ట్రంప్‌నకు నోబెల్‌శాంతి బహుమతి ఇవ్వాలంటూ ఇజ్రాయెల్, పాకిస్థాన్ ప్రధాన మంత్రులతోపాటు ఆఫ్రికన్ గ్రూప్ దేశాల నేతలు గాబన్, గెయినా బిస్సావు, లైబీరియా, మారుటేనియా, సెనెగల్ వంటి దేశాలు ట్రంప్‌నకు శాంతిపురస్కారానికి తాము ఎండార్స్‌మెంట్ ఇస్తున్నట్లు ప్రకటించాయి. రువాండా కాంగో శాంతి ఒప్పందంలో ట్రంప్ విశేష కృషిచేసారంటూ ఆదేశాలు ప్రస్తుతించాయి. కాంబోడియా డిప్యూటి పిఎం సున్ ఛాంథోల్ ఇప్పటికే ట్రంప్‌నకు శాంతిపురస్కారం ప్రధానం చేయాలంటూ బహిరంగంగానే వ్యాఖ్యానించారు. తమ దేశానికి సుంకాలు తగ్గించడంలోను, పొరుగుదేశంతో



డొనాల్డ్‌ట్రంప్

ఉన్న వివాదాలు పరిష్కరించడంలోట్రంప్ కీలక పాత్రపోషించారని డిప్యూటి పిఎం చెప్పుకొచ్చారు. అలాగే అమెరికా కాంగ్రెస్‌మాన్ బడ్డీ కార్టర్ ట్రంప్‌ను నామినేట్ చేస్తామని ప్రకటించారు. మరో కాంగ్రెస్ మ్యాన్ డారెల్ ఇస్సా కూడా తన నామినేషన్‌ను ట్రంప్‌కోసం పంపించారు. మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనేందుకు ట్రంప్ కీలక పాత్రపోషించారంటూ ఆయన తన నామినేషన్‌లో వివరణ ఇచ్చారు. వివిధ దేశాలు, ప్రముఖులు, సెనేట్, రిపబ్లికన్లు ఎండార్స్‌మెంట్ ఇవ్వడం అటుంచితే అసలు ట్రంప్‌కే నోబెల్ శాంతిపురస్కారంపై ఎనలేని మక్కువ ఏర్పడింది. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. 2009లో అప్పటి డెమొక్రాట్ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు శాంతిపురస్కారం లభించింది. అలాగే 2002 సంవత్సరంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్‌కు నోబెల్ శాంతిపురస్కారాలు లభించాయి. ఒబామాకు అయితే గెలిచి పాలన పగ్గాలు చేపట్టిన తొమ్మిదినెలలకే ఆయనకు శాంతిపురస్కారం లభించింది. నోబెల్ పురస్కారాలకు గాను మరుసటి సంవత్సరం జనవరి 31 నాటికే దరఖాస్తులు పంపించాలి. ట్రంప్ తరపున వెళ్లాయోలేదో తెలియదు కాని ఈసారి తమ అధ్యక్షుడికే ఈ శాంతిపురస్కారం లభిస్తుందంటూ శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ ధీమాగా ఉన్నారు. ఓ పక్క వాణిజ్యఒప్పందాలకు రావాలంటూ ప్రపంచ దేశాలపై ఒత్తిడిని పెంచుతూ సామ,దాన దండోపాయాలను ఉపయోగించి తనదారికి తెచ్చుకుంటూ ఒప్పందాలు చేసుకుంటున్న ట్రంప్‌శాంతిపురస్కారానికి ఎలా అర్హులని డెమొక్రాట్లుప్రశ్నిస్తున్నారు. ఇరాన్‌పై ఏకపక్షంగా చేసిన దాడి శాంతిపురస్కారానికి దోహదం చేస్తుందా అని నిలదీస్తున్నారు. ఉక్రెయిన్,రష్యాల మధ్య గడచిన నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధకాండను ఇప్పటికీ విరమింపచేయలేకపోయారని, పుతిన్‌తో శాంతిచర్చల్లో ఘోరంగా విఫలమైన ట్రంప్ శాంతిపురస్కారానికి ఎలా అర్హులు అవుతారన్న విమర్శలు వెల్లువలా వచ్చిపడుతున్నాయి. నిజానికి జీ7 దేశాలు కానీ, జీ20 దేశాల్లో ఏ ఒక్క అభివృద్ధిచెందిన దేశం కూడా నోబెల్ పురస్కారానికి ట్రంప్ పేరును ప్రతిపాదించలేదు, సరికదా సూచించను కూడా లేదు. ఉగ్రవాదంతో అట్టుడుకుతున్న దేశాల్లో ఏర్పడిన సరిహద్దు తగాదాలు పరిష్కరించడంలో ట్రంప్ అమెరికా ప్రయోజనాలను కాదని ఎప్పుడూ ముందుకుపోలేదన్న వాదన ఉంది. నోబెల్ ఎంపికలను పరిశీలిస్తే శాంతి పురస్కారానికి నార్వే పార్లమెంటు ఏర్పాటుచేసిన ఐదుగురు సభ్యుల కమిటీ నిర్ణయిస్తుంది. ప్రభుత్వ అధినేతలు, ప్రొఫెసర్లు, మాజీ పురస్కార గ్రహీతలు, శాంతిపరిశోధక సంచాలకులు వంటి వారి నామినేషన్లను మాత్రమే ఈఐదుగురు సభ్యుల కమిటీ అనుమతిస్తుంది. వాస్తవానికి నోబెల్ పురస్కారాలకు నామినేషన్లు ఈ ఏడాది జనవరి 31తోనే ముగిసాయి. మొత్తం 338 మంది ప్రముఖులు, 94 వివిధ సంఘాలు ఇందుకోసం దరఖాస్తులు చేసాయి. విజేతను అక్టోబరు నాటికి ప్రకటిస్తుంది.నార్వేలోని ఓస్లోలో డిసెంబరు 10వ తేదీ ఈ పురస్కారాల ప్రధానం ఉంటుంది.విజేతలకు బంగారుపతకం, డిప్లొమా, తొమ్మిది లక్షల అమెరికా డాలర్లు లభిస్తాయి.ఇప్పుడు ట్రంప్‌ను శాంతిపురస్కారం వరిస్తుందోలే ఆయన్ను పట్టిపీడిస్తున్నచిరకాల కోరికనెరవేరుతుందోలేదో చూడాల్సిందే. ●

# వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది భర్తీలో జాప్యమెందుకు?

మన్నారం నాగరాజు

బ్రిటిష్ పాలకుల ఆలోచనలు, విధానాలు, స్వాతంత్ర్య పూర్వ భారత్లో ఆరోగ్య సంరక్షణ నమూనాలపైప్రత్యక్ష ప్రభావం చూపాయి. స్వాతంత్ర్యానికి పూర్వం, బ్రిటిష్ వారి ఏలుబడిలో భారతదేశ పురోగతిపై పెద్దఎత్తున చర్చజరిగేది. అభివృద్ధి సూచనలు దేశాన్ని దీనస్థితిలో చూపడంలో, దానిపై పలురకాల చర్చలు సాగేవి. మౌలిక విద్య, ఆరోగ్యం, సంక్షేమం మొదలైన వాటికి సంబంధించి ప్రజలు అభివృద్ధి చెందకపోవటానికి,భారతదేశపు వెనుకబాటు తనానికి వలస పాలకులు, వారు సాగించిన దోపిడీయే ప్రధాన కారణమని జాతీయ ఉద్యమ కోణంనుంచి అభిప్రాయం వ్యక్తమయ్యేది. వైద్య సేవల లభ్యతపై గ్రామీణ, గ్రామీణ ప్రాంతాల మధ్య అంతరాలు నెలకొని ఉన్నాయి. గ్రామీణ ప్రజలు స్థానికంగా వైద్యులుగా చలామణి అవుతున్న వారితో వైద్యం చేయించామంటున్నారు. మూఢనమ్మకాలతో, సహేతుకం కాని వ్యాధి నివారణ పద్ధతులను పాటిస్తున్నారు. గ్రామీణ పట్టణప్రాంత ప్రజల మధ్య అంతరానికి ఇది ఒక కారణం. భారతీయ ప్రజలు తక్కువ శక్తిమంతులుగా ఉండటానికి భారతీయ సమాజంలో వ్యవస్థలనే నిందించాల్సి ఉంటుందని వలస పాలకుల వాదం. భారత జాతీయ కాంగ్రెస్‌లోని ఆధునికులు, వామపక్షీయులు, తీవ్రవాదులు జాతీయ ఆరోగ్య విధానాలపై సలహా ఇచ్చారు. వలసపాలనతో రాజకీయంగా, సామాజికంగా, మేధాపరంగా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవటానికి భారతీయ మేధావి వర్గం జరిపే బహిరంగ చర్చల్లో ఆరోగ్యం, సామాజిక ఆచారాల అంశం కూడా భాగమైంది. ఆరోగ్య స్థితిగతులపై 1948లో సర్‌జాన్ భోరే కమిటీ నివేదిక వెలువరించింది.అప్పటినుంచి ఆరోగ్య రంగంలో, అందునా ప్రత్యేకించి గ్రామీణ భారతంలోని దీన పరిస్థితిని గురించి, జాతీయ వాదులే గాక బ్రిటిష్వారు కూడా బాహాటంగానే చర్చించడం మొదలైంది. బ్రిటిష్ భారత్లో ప్రతి వేయిమంది జనాభాకు మరణాల రేటు 22. అదే శిశువుల మరణాల రేటు ప్రతివేయి జనాభాకు 162గా కమిటీ నిర్ధారించింది. కమిటీ అంచనా సహేతుకంగా ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. స్వతంత్ర భారతావనిలో ఆరోగ్య రంగంలో పురోగతి సాధనకు కమిటీ సిఫారసులు గొప్ప ముందడుగుగా పరిగణించారు. దేశం నలుమూలలా ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పాలి. ప్రతి పౌరుడికీ ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తేవాలి. ఆరోగ్య సంరక్షణ ఖర్చు సామాన్యుడి తలకుమించిన భారంగా ఉండకూడదు. ప్రజానీకానికి ఉచితంగా ఆరోగ్య సంరక్షణను, రక్షిత తాగు నీటిని, పారిశుద్ధ్యాన్ని, పౌష్టిహాకారాన్ని, మౌలిక విద్యను అందించాల్సిన కర్తవ్యం ప్రభుత్వంపై ఉంది. ఖర్చు భరించలేని కారణంగా ఎవరూ తగిన వైద్య సంరక్షణకు దూరం కాకూడదు.ఆరోగ్య సంరక్షణను కల్పించే వారి పాత్ర గురించి కమిటీ ప్రస్తావిస్తూ, వైద్యుడనేవాడు సామాజిక ఫిజీషియన్ అనీ, రోగాలబారి నుండి ప్రజలను కాపాడటమే గాకఆరోగ్య కేంద్రాలకు మార్గనిర్దేశం చేయడం అతడి బాధ్యత అని తెలిపింది. భారత్లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు, కేంద్రీకృత సంస్థాగత నిర్మాణానికీ భోరే కమిటీ సిఫారసులు ప్రాతిపదిక అయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేయడంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల హామీల్లో గొప్పగా ప్రకటించిన ఆరోగ్య తెలంగాణ, కార్పొరేట్ వైద్యం అంతా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తెచ్చేలా కేసీఆర్ కిట్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ప్రారంభించినప్పటికీ, భద్రత కలిగిన మౌలిక సదుపాయాలు, అవసరమైన సిబ్బంది భర్తీ, సమయానుకూల బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం వల్ల అవి నిరర్థకంగా మిగిలిపోయాయి. జిల్లా ఆసుపత్రులు వైద్యుల్లేక, ఫార్మసిస్టుల్లేక, సిబ్బందిలేక కష్టాల్లో కూరుకుపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, ఆరోగ్యకార్యకర్తలు తగిన పరిమాణంలో లేక, ఉండే వారికి జీతాలు సకాలంలోరాక, ఒత్తిడి, ఆక్రోశానికి గురయ్యారు. వైద్యరంగంలో ఖాళీగా ఉన్న వేలాది పోస్టులను బీఆర్ఎస్ భర్తీ చేయకపోవడం ద్వారా ప్రజారోగ్యంపాడైంది. అత్యవసర చికిత్స అవసరమైన సమయానికి అందక




ప్రాణనష్టం చెందిన ఘటనలు పలుమార్లు వార్తలయ్యాయి. పల్లెల్లో ప్రసూతి సేవలు, ప్రాథమిక చికిత్సఅందే పద్ధతులు దారుణంగా నశించాయి. ఫార్మసిస్ట్‌లు, నర్సులు, మెడికల్ టెక్నీషియన్లు, డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం తగ్గింది. ఇదే సమయంలో ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకం ఎక్కువగా ప్రైవేట్ ఆసుపత్రులకు మళ్లడం, వాటికి బకాయిలు పెరగడం వల్ల సేవల్లో అంతరాయం కలిగింది. ఇక ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముందుగా సిబ్బంది నియామకాలపై స్పష్టతనిచ్చి, త్వరితగతిన ఉద్యోగాలు భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. ప్రజారోగ్యం పరిరక్షణే ప్రభుత్వ ధర్మంగా భావించి, ఆరోగ్య శాఖలో వృత్తిపరంగా నిష్ణాతులైన డాక్టర్లను, నర్సులను, ఫార్మసిస్టులను, ఇతర సిబ్బందిని నియమించడం అత్యవసరం. గ్రామీణ ప్రాంతాలకు మొదట ప్రాధాన్యతనిస్తూ మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి. వైద్యరంగానికి బడ్జెట్లో కేటాయింపులు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమంగా తగ్గించింది. వైద్యానికి ఆదాయం కాదు, సేవ ధ్యేయంగా భావించి కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రాష్ట్ర బడ్జెట్‌లో 8శాతం వరకు కేటాయింపులు చేస్తేనే మార్పు కనిపిస్తుంది. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు నూతనంగా నిర్మించడం లేదా పునరుద్ధరించడం ద్వారా సేవా స్థాయిని మెరుగుపరచాలి.ఒక గొప్ప ఆరోగ్య వ్యవస్థకు మూలం వ్యవస్థాపిత నియామకాలూ, స్థిరమైన బడ్జెటు కేటాయింపులూ, ప్రజలపట్ల ఉన్నత నైతిక బాధ్యతగల పాలన. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి అవకాశం ఉంది. గత పాలకుల తప్పుల్ని పునరావృతం చేయకుండా, ప్రజల ఆరోగ్యాన్ని ప్రధాన కర్తవ్యంగా భావించి ముందడుగు వేస్తే, తెలంగాణలో ఆరోగ్య రంగానికి కొత్త శకం ప్రారంభమవుతుంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రజారోగ్య సేవల విస్తరణకు క్షేత్ర స్థాయిలో మెరుగైన వైద్య సేవల అందుబాటుకు వైద్య ఆరోగ్య శాఖ కీలకపాత్ర పోషిస్తోంది. అయితే, గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఈ విభాగాన్ని నిర్లక్ష్యం చేయడంతో అనేక సమస్యలు ఎదురయ్యాయి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు తరాల పొరపాట్లను సరిదిద్దే బాధ్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న నర్సులు, ఫార్మసిస్టులు, ఫామ్ డి డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంల పోస్టుల భర్తీప్రక్రియలో వచ్చే సమస్యలు, ఆలస్యాలు ప్రజారోగ్యాన్ని ప్రభావితం చేయడం గమనార్హం. ఈ రోజు ఆరోగ్య వ్యవస్థను ముందుకు నడిపించడంలో డాక్టర్లతో పాటు ఇతర ఆరోగ్య సిబ్బంది పాత్రను విస్మరించలేం. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలను అందిస్తున్నారు. వీరి అందుబాటులోనే గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు,వృద్ధులు ఆధారపడతారు. దీంతోపాటు, ఫార్మసిస్టులు మందుల సరఫరా నిర్వహణలో కీలకం కాగా,ల్యాబ్ టెక్నీషియన్లు పలు రకాల పరీక్షల ద్వారా డాక్టర్లకు కీలకసమాచారం అందిస్తారు. సుమారు 6,269పోస్టుల భర్తీ ప్రక్రియ,పరీక్షలు పూర్తై నెలలు గడిచినా ఫలితాల వెల్లడి లేదు. 2023లో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా 6,269 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేసింది. ఇందులో ప్రధానంగా ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్, ఫార్మసిస్టు, ఏఎన్ఎం పోస్టులే కాకుండా ఇతర అనుబంధ ఉద్యోగాలూ ఉన్నాయి. పరీక్షలు నవంబరు, డిసెంబరు 2023లో జరిగినా ఫలితాలు ఇప్పటివరకు విడుదల కాకపోవడం అభ్యర్థులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ల్యాబ్ టెక్నీషియన్ వేలమంది నిరుద్యోగ యువత పరీక్షలు రాశి, ఒక మంచి ఉద్యోగావకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం త్వరగా ప్రక్రియను పూర్తి చేస్తుందని ఆశించిన అభ్యర్థులు, నెలలుగడుస్తున్నా ఫలితాలపై స్పష్టత లేకపోవడంతో అయోమయంలో ఉన్నారు. ఒకవైపు ప్రభుత్వాసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనుకుంటే, మరోవైపుఅందుకు అవసరమైన మానవ వనరులను త్వరగా అందుబాటులోకి తేవాలి. అభ్యర్థులు న్యాయపరమైన అంశాలు పోరుపడుతుంటే, ప్రభుత్వ యంత్రాంగం నిర్ణయాలు ఆలస్యంగా తీసుకోవడం మరింత సమస్యలను పెంచుతుంది. కనీసం ఇప్పుడైనా ఫలితాల ప్రక్రియపై స్పష్టమైన కాలపట్టికను విడుదల చేసి, నియామకాలను వేగంగా పూర్తి చేయాలి. ●

# గుంటూరు వార్త

## రైతు బాగుంటేనే

# రాష్ట్రం సస్యశ్యామలం



అన్నదాత సుఖీభవ నగదు చెక్కులను రైతులకు పంపిణీ చేస్తున్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు కొలుసు పార్థసారథి

**బాపట్ల,ఆగస్టు2,ప్రభాతవార్త:** రైతు బాగుంటేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు.శనివారం, రేపల్లె మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 26 మొదటి విడత పెట్టుబడి సాయం కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు.తొలుత మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఉద్యానవన శాఖ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సహజ సిద్ధంగా పండించిన వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ ను వారు సందర్శించారు. తదుపరి వారు అన్నదాత సుఖీభవ. పిఎం కిసాన్ మొదటి విడత సాయం కార్యక్రమంను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఎక్కువ మందికి ఉపాధి కల్పించే రంగం వ్యవసాయ రంగమన్నారు. ఎంతమంది జనాభా కలిగిన భూమాత అన్నం పెడుతుందని , అన్నం పెట్టే ప్రతి రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకుందని అన్నారు. రైతుకు లాభం వచ్చినా, నష్టం వచ్చినా వ్యవసాయాన్ని మానుకోలేడని అన్నారు. రైతు అహర్నిశలు కష్టపడి ఆ ఒక్క కుటుంబానికే కాకుండా దేశ ప్రజలకు అన్నం పెడుతున్నాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈరోజు నుండి అమలు చేస్తున్నామన్నారు..ఇచ్చిన మాట మేరకు రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ 20 వేల రూపాయలు అందిస్తుందని .మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఇచ్చే 2 వేల రూపాయలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద 5 వేల రూపాయలు జత చేసి మొత్తం 7 వేలను రైతుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. .ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్షల 85 వేల 8 వందల 38 మంది రైతులకు లబ్ది చేకూరనుందని, ఈ పథకం కోసం ఇప్పటికే 2 వేల 3 వందల 42 కోట్ల రూపాయాలను విడుదల చేయడం జరిగిందన్నారు.

బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలలో 3 హామీలు మహిళలకు సంబంధించినవని ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ రైతు అన్నలకు, అక్కలకు చేసిన హామీ అని ఆయన తెలిపారు. మీరు కోరిన డబుల్ ఇంజన్ సర్కార్ దేశంలోనూ, రాష్ట్రంలోనూ పరిపాలన సాగిస్తుందని ఆయన అన్నారు. మహిళలకు తల్లికి వందనం, పెన్షన్లు, రెండో విడత ఎల్పిజి సిలిండర్ పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశం మొత్తం మీద 10 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ పథకం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిధులు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. సొంత భూమి కలిగిన వారికి మాత్రమే కాకుండా, కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ లకు కూడా ఈ పథకం వర్తింపజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతన్నలు,అక్కలు అన్నదాత సుఖీభవ అందకపోతే వారి వివరాలు రిజిస్ట్రేషన్ కోసం 155251 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి పరిష్కారం చేసుకోవచ్చును. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ ఈరోజు నిజమైన రైతు పండగని, పెద్ద ఎత్తున ఈ పండగవాతావరణం లోప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో సంతోష దాయకమన్నారు. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు మొదటి విడతలో భాగంగా 7 వేల రూపాయలు వారి బ్యాంక్ అకౌంట్లలో జమైనట్లు వారి ఫోన్లకు మెసేజ్లు వస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయలు ఈ పథకం కింద అందుతుందని ఆయన అన్నారు. ఈ మొత్తం రైతులకు పెట్టుబడి సాయం కింద అక్కరకు వస్తుందని ఆయన అన్నారు. ఈ నగదును వ్యవసాయ ఖర్చుల కింద వాడుకోవచ్చు అన్నారు. విత్తనము నుండి విక్రయం వరకు ప్రభుత్వం రైతుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని జలాశయాలు నీటితో నిండుకుండలా ఉన్నాయి ఆయన తెలిపారు. ఆ నీటిని కాలువలకు, పంట కాలువలకు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. వెల్లటూరు ఆక్విడెక్ట్ పనులకు శంకుస్థాపన చేసిన రోజు నుండి మూడు నెలల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పనులకు 11 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు ఆయన తెలిపారు. ఈ పనులను పూర్తి చేసి ఖరీఫ్ లో 35 వేల ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బ్లాక్ బర్లీని కొనుగోలు చేసేవాళ్లు లేకపోవట వలన, రైతుల ఇబ్బందులను గమనించి బ్లాక్ బర్లీ కొనుగోలుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు కమిటీలు వేసి ప్రతి చివరి ఆకు వరకు కొనుగోలు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, సగటు రోజుకు 600 క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన పొగాకు నిలువ చేయుటకు ప్రత్యేక గోదాములు కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పంట కాలులలోని గుర్రపుటెక్క, సుయాసులను తొలగించి ఖరీఫ్, రబీలో నీటిని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి,సకాలంలో వాటిని పూర్తి చేసి రైతులకు నీరు అందించడం జరిగిందని ఆయన తెలిపారు.

అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద బాపట్ల జిల్లాలో లక్ష 60 వేల 441 రైతు కుటుంబాలకు మొదటి విడతగా 7 వేల రూపాయలకు పెట్టుబడి సాయం కింద 108 కోట్ల 47 లక్షల 5 వేల రూపాయల మెగా చిక్కును, అదేవిధంగా రేపల్లె నియోజకవర్గం లోని 28,634 రైతు కుటుంబాలకు మొదటి విడత పెట్టుబడి సాయం కింద 18 కోట్ల 95 లక్షల రూపాయల మెగా చెక్కును మరియు రైతు సంక్షేమంలో మన మంచి ప్రభుత్వం అనే కరపత్రాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ మరియు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రికి కొలుసు పాదసారథి, రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం సుబ్రహ్మణ్యేశ్వర రావు, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మీ,రేపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి అనురాధ భాస్కరరావు, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ బోగి బోయిన వెంకటేశ్వరరావు, రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మీ, రేపల్లె తహసీల్దార్ శ్రీనివాసరావు, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధర్ రావు, రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

### కమిషనర్ శ్రీనివాసులు


**గుంటూరు తూర్పు, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో సోమవారం నుంచి అన్ అసెస్‌మెంట్, అండర్ అసెస్‌మెంట్‌లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శనివారం జరిగిన రెవెఢ్యు అధికారుల సమీక్షా



సమావేశంలో రెవెన్యూ పెంపుదలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్లు ఉండడానికి వీలు లేదని, లైన్ డేటా మేరకు జరిగిన సమగ్ర సర్వే అనంతరం ఎక్కడైనా గుర్తిస్తే సంబంధిత అడ్మిన్ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ క్షేత్రస్థాయి పర్యటనల్లో అనేక అపార్ట్మెంట్‌ల్లో ప్లాట్లకు పన్ను విధించక పోవడం గమనించామని, అలాగే డిమాండ్ నోటీసులు అందించలేదని ఫిర్యాదులు అందు తున్నాయన్నారు. ఒక్కో రెవెన్యూ వార్డ్‌లో ప్రత్యేకంగా 2రోజులు జరిగే సర్వేలో రెవెన్యూ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు ప్రత్యక్షంగా పాల్గొని సర్వే పూర్తి చేసి తమ సంతకాలతో కూడిన నివేదిక ఇవ్వాలన్నారు. సర్వే మేరకు ఎక్కడైనా అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్లు గుర్తిస్తే వాటిని నిర్ధేశిత విధానంలో సరి చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే తీరుని డిప్యూటీ కమీషనర్లు పర్యవేక్షణ చేయాలని తాము కూడా ఆకస్మికంగా తనిఖీలు చేస్తామన్నారు. సమావేశంలో అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమీషనర్లు డి.శ్రీనివాస రావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకటకృష్ణయ్య, రెవెనూ్య అధికారులు రవికిరణ్‌రెడ్డి, మదన్‌గోపాల్, సాధిక్‌బాష, రెహ్మాన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మాచర్ల నియోజకవర్గానికి 27.28 కోట్ల పీఎం కిసాన్ నిధులు : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గానికి అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ యోజన పథకంలో భాగంగా రైతులకు రూ.27.18 కోట్ల నిధులు మంజూరయినట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. దుర్గి మండలం ముటుకూరులో వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ యోజన్ అమలు కార్యక్రమంలో



ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో 38,835 మంది రైతులకు లబ్ధిచేకూరనుందన్నారు. ఈ సందర్భంగా నగదు చెక్కులను రైతులకు అందజేశారు. ప్రధాని నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబునాయుడుల ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలను వీక్షించారు. కార్యక్రమంలో దుర్గి మండల టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో రక్తదాన శిబిరం

**సత్తెనపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త** : సత్తెనపల్లి మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ క్యాంప్‌లో గ్రామ రెవిన్యూ అధి కారులు, వార్డు రెవిన్యూ సెక్రటరీలు, గ్రామ సర్వేయర్లు, డీలర్లు, రెవిన్యూ సహాయకులు, కార్యాలయ సిబ్బంది






పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలియజేశారు.

# ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదే

### మంత్రి గొట్టిపాటి,ఛీఫ్‌విప్ జీ.వీ,జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన

**వినుకొండ,ఆగస్టు2,ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్న ఏకైక దమ్మున్న ప్రభుత్వం తమదే అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు






అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాల అమలులో భాగంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నిధులు చెక్కుల పంపిణీ పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ పాలనలో ఐదేళ్ళు విధ్వంసమే నెలకొందన్నారు. రైతు భరోసా పేరిట ర రూ.12500 ఇస్తామని చెప్పి జగన్ దారుణంగా రైతులను మోసం చేశారని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం పరుగులు తీస్తోందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలన్నింటిని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20వేలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు మంచి రోజులు వచ్చాయని చెప్పారు. అనంతరం చీఫ్‌విప్ జీ.వీ మాట్లాడుతూ వైకాపా హయాంలో ప్రజలను దోచుకోవడం,దాచుకోవడం తప్ప జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఏమీ లేదన్నారు. వ్యవసాయాన్ని,రైతులను అన్ని విధాలుగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సబ్సిడీపై ఎరువులు,విత్తనాలు,యంత్ర పరికరాలు అందజేయడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ ఈ ఏడాది వ్యవసాయ పనులు ప్రార ంభానికి ముందే రైతులకు ఎరువులు కొరత తదితర ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయాది .కారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నంబర్ 7వద్ద అదనపు రహదారిని నిర్మించండి

-మురుగు ముంపును నివారించండి
-నెహ్రూనగర్ గేట్ వద్ద డబల్ లైన్‌గా మార్చండి
-ట్రాఫిక్ సమస్య నివారణకు సహకరించండి
-కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానితో కలిసి డీఆర్‌ఎంకు వినతిపత్రం తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరు తూర్పు, ఆగస్టు2, (ప్రభాతవార్త) :** తెనాలి–గుంటూరు రైల్వే సెక్షన్‌లోని బ్రిడ్జి నంబర్ 7వద్ద అదనపు వెంట్ వే నిర్మాణంతో పాటు నెహ్రూనగర్ రైల్వే గేటు స్థామర్థ్యం పెంచాలని, తద్వారా వరద ముంపు, ట్రాఫిక్ సమస్యలను నివారించాలని డివిజనల్ రైల్వే మేనేజర్ తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ విజ్ఞప్తి చేశారు. శనివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానితో కలిసి డిఆర్‌ఎంకు వినతిపత్రం



అందించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడు మురుగునీటి కాలువలు ఉన్నాయని, వీటిలో రాజీవ్ గృహకల్ప కాలువ ప్రధానమైనదని తెలిపారు. నగరంలోని మురుగు, తుఫాను నీరు దాదాపు 30శాతం ఈ కాలువ ద్వారానే బయటకు వెళుతుందని వివరించారు. ప్రస్తుతం ఈ ప్రధాన కాలువ మొండిగేట్ వద్ద రైల్వే లైన్‌ను దాటుతుందన్నారు. ఇక్కడ కల్వర్ట్ కేవలం 2మీటర్ల వెడల్పు 2.50మీటర్ల ఎత్తు మాత్రమే ఉందన్నారు. వర్షాకాలంలో నీటి ప్రవహానికి ఈ కల్వర్టు సామర్థ్యం సరిపోకపోవడంతో లోతట్టు ప్రాంతాలైన క్రిస్టియన్ పేట, నందివెలుగు రోడ్డు, వినోభానగర్, యన్నం వారి వీధి, సోమవారి వీధి, కట్టా వారి వీధి, ఇజ్రాయిల్‌పేట, నెహ్రూనగర్, బుచ్చయ్యతోట, సంజీవయ్య నగర్, కొత్తపేట, రామిరెడ్డితోట, ప్రకాష్ నగర్ పరిసర ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని పేర్కొన్నారు. నీటి ప్రవాహంలో రైల్వే ట్రాక్ కూడా దెబ్బతింటుందని, వెంటనే ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు.

**నెహ్రూనగర్ గేట్ డబుల్ లైనుగా మార్చాలి**

శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ నేపధయంలో నెహ్రూనగర్ రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఎమ్మెల్యే నసీర్ వివరించారు. ఈ గేటు వద్ద కొత్తపేట వైపు రోడ్డు విస్తరణ చేపట్టామని, ఈ క్రమంలో రైల్వే గేటు డబుల్ లైనుగా మార్చడం ద్వారా ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులను వెంటనే చేపట్టాలని కోరారు. దీనికి డీఆర్‌ఎం సానుకూలంగా స్పందించారు.

# యువతే భారతావని నిర్మాణానికి ఆధార స్థంబాలు

-ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్
-వేడుకగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం
-2122మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం
-60 మంది విద్యార్థులకు బంగారు పతకాలు
-ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లు

పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త: యువతే భారతావని నిర్మాణానికి ఆధార స్థంబాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 13వ స్నాతకోత్సవాన్ని శనివారం వర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్



నజీర్ మాట్లాడుతూ విజ్ఞాన్‌లో విద్యార్థులు ఇంజనీరింగ్‌తోపాటు హ్యూమానిటీస్, వ్యవసాయంతో పాటు ఏఐ, డిజైన్‌తో పాటు చట్టాన్ని కలిపి చదువుతున్నారు. ఇక్కడ గ్రాడ్యుయేట్లను తయారు చేయడం కాదు-భవిష్యత్తు నిర్మాణ శిల్పులను తయారు చేయడమే విజ్ఞాన్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ నిర్మాణంలో విశ్వవిద్యాలయాలకు కీలక పాత్ర ఉందన్నారు. ఇవి కేవలం విద్యాకేంద్రాలు కాదని, ఇవి పరిశోదన, ఆవిష్కరణ, స్టార్టప్‌లు, సమగ్ర అభివృద్ధికి కేంద్రాలుగా మారాయన్నారు. ఇజనీరింగ్ వల్ల వ్యవసాయ రంగానికి డ్రోన్లు, డేటా ఆధారిత ఫార్మింగ్ సాధ్యమైందన్నారు. ఆరోగ్యరంగంలో డయాగ్నోస్టిక్స్, డ్రగ్ డెలివరీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. పాలసీ, విద్య, మానసిక శాస్త్రంలో డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా స్థిరమైన పరిష్కారాలు సాధ్యమవుతున్నాయన్నారు. ఇంజనీరింగ్ ఒక శాస్త్ర విభాగం కాదు-ఇది మార్పు యొక్క భాషగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగా కాకుండా, ఒక టెక్-నాలెడ్జ్ సిటీగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తోందన్నారు. స్మార్ట్ శ్రేణి మౌలిక వసతులు, సుస్థిరత, డిజిటల్ పాలన, ప్రజా కేంద్ర సేవలతో ఆవిష్కరణ కేంద్రంగా మారుతోందన్నారు. అదే సమయంలో క్వాంటం వ్యాలీ అనే ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రపంచ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా మారాలన్న దిశగా సాగుతోందన్నారు. ఇది భారత జాతీయ క్వాంటం మిషన్(ఎన్‌క్యూఎం)కి అనుగుణంగా అమలవుతుందన్నారు. అమరావతిని సిలికాన్ వ్యాలీ తరహాలో అభివృద్ధి చేసే దిశగా ఈ ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఈ కొత్త



అమరావతిని నిర్మించేవారు ఎవరు? కేవలం అధికారులు కాదు, కేవలం ఇంజనీర్లు కాదు, మీలాంటి విద్యార్థులు, యువతే ఆ నిర్మాణానికి ఆధార స్థంబాలని వెల్లడించారు. నేడు డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులందరూ బాధ్యతలతో నిండిన వారిగా ముందుకు వెళ్ళాలన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం మీకు ఇచ్చిన విజన్, విలువలు, నీతి సహనాన్ని ప్రపంచానికి చూపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వాస్తవానికి విజయం అంటే ఏమిటి? విజయం అనేది పదం కాదు. అది ప్రయాణం. అది మన ప్రయత్నాల్లో, మన కృషిలో ఉంది. విజయం సంపదలో కాదు, ప్రజల్లో ఉంది. విజయం పేరు కోసం కాదు, పరమార్థం కోసం ఉండాలి. అని తెలిపారు. ఎవరైతే తమ స్వంత లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుంటారో వారే నిజంగా విజేతలుగా నిలుస్తారన్నారు. ఇతరులతో మిమ్మల్ని పోల్చుకోకండి. ప్రతి ఒక్కరి ప్రయాణం ప్రత్యేకం. మీరు మీ గతాన్ని చూడండి. మీ లక్ష్యాన్ని ఎంత చేరువయ్యారో చూండండి. అదే నిజమైన కొలమానమని వెల్లడించారు. అత్యున్నత విజయాలు, ఎన్నో అపజయాల నుంచే వస్తాయని, ఉదాహరణకు, అబ్రహం లింకన్ జీవితాన్ని పరిశీలిస్తే....రాష్ట్ర శాసనసభకు ఓడిపోయారు, హౌస్ స్పీకర్ పదవికి ఓడిపోయారు, కాంగ్రెస్ నామినేషన్ కోల్పోయారు. అమెరికా సెనేట్‌కు రెండుసార్లు ఓడిపోయారు కానీ ఆయన ఆశలను వదలలేదు. ఆత్మవిశ్వాసం సాక్షిగా ఆయన అమెరికా ప్రెసిడెంట్‌గా ఎదిగారన్నారు.

**ముగ్గురికి గౌరవ డాక్టరేట్లు:** 13వ స్నాతకోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన హైదరాబాద లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమాండూరి రామాచారిలకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేసింది.

**2122మందికి డిగ్రీలు: వీసీ కన్నల్, ప్రొఫెసర్ నాగభూషణ్**

13వ స్నాతకోత్సవం సందర్భంగా మొత్తం 2122మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశామని విజ్ఞాన్స్ యూనివర్సిటల వైస్ చాన్సలర్ కన్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. వీటితో పాటు 60(అకడమిక్ గోల్డ్ మెడల్స్–26, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ అవార్డులు–23, ఛైర్మన్ గోల్డ్ మెడల్–1, లావు వెంకటేశ్వర్లు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, ఆలపాటి రవీంద్రనాథ్ ఎండోమెంట్ గోల్డ్ మెడల్స్–3, స్పెషల్ అప్రిసియేషన్ అవార్డు–1, బెస్ట్ లీడర్–1, బెస్ట్ ఎన్‌సీసీ క్యాడెట్–1, బెస్ట్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్–1, ఎగ్జంప్లరీ స్టూడెంట్ అవార్డు–1, బెస్ట్ అవుట్‌గోయింగ్ స్టూడెంట్ ఫ్రమ్ హాస్టల్–2 విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశామని వెల్లడించారు.

## గుంటూరులో అరుదైన శస్త్రచికిత్స విజయ వంతం

**గుంటూరు తూర్పు, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :** గుంటూరు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో పుట్టుకతో వచ్చిన గుండె జబ్బుకు విజయ



వంతంగా సర్జరీ చేశారు. తల్లి గర్భంలో గుండె తయారీ సమయంలో గుండె అనేది 4గదులుగా ఏర్పడుతుంది. కానీ తంగెళ్ళమూడికి చెందిన మహిళకు నాలుగు గదులు లేకుండా ఒకే గదినా గుండె తయారైంది. ఈ విషయం గమనించిన వైద్యులు బృందం జులై ఆరవ తేదిన విజయ వంతంగా ఆపరేషన్ పూర్తి చేశారు. దీనిపై మహిళ ఆనందం వ్యక్తం చేశారు.

## అనుపులో మత్స్యకారుడి మృతదేహం లభ్యం

**విజయపురిసౌత్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మాచర్ల మండలం అనుపు కృష్ణా జలాశయంలో గత మూడు రోజులక్రితం గల్లంతైన మత్స్యకారుడు దోనె ధనరాజు (40) మృతదేహం శనివారం లభ్యమైనట్లు విజయపురిసౌత్ ఎస్సై అశోక్ తెలిపారు. గత రెండు రోజులుగా ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో మృతదేహం కోసం తీవ్రంగా జలాశయంలో గాలించారు. అనుపునకు సమీపంలో ధనరాజు మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. ధనరాజు మృతి ప్రమాదవశాత్తు జరిగిందా ఏదైనా కారణం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు విజయపురిసౌత్ ఎస్సై అశోక్ పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి

**నూజెండ్ల,ఆగస్టు2,ప్రభాతవార్త:** జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి పురస్కరించు కొని మండలంలోని పెద్దవరం గ్రామం ప్రభుత్వ





పాఠశాల నందు వెంకయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థుల కు వెంకయ్య జీవిత విశేషాలను వివరించి,జాతీయ జెండాపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం ఘంటా నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామము : ములుకుదురు, **టెండరు ప్రకటన** తేది : 03.08.2025

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, ములుకుదురు గ్రామం నందు గల శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, వాహనశాలనకు ఈ క్రింది తెలిపిన పనులకు గాను రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను టెండరు షెడ్యూలును ది. 03.08.2025 నుండి ది. 18.08.2025 సాయంత్రం గం॥ 4-00లు వరకు శ్రీ స్వామి వారి దేవాలయము నందు పొందవచ్చును. టెండరు దరకాస్తుతో పాటు టెండరు ధరావత్తు పైకము డి.డి. గాని నగదు గాని చెల్లించి రశీదును పొంది ఇందులో జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది. 19.08.2025 ఉదయం 12-00 లు వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం గం॥ 4-00లు కు సీల్డు టెండర్లును కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు శ్రీ స్వామి వారి దేవాలయము నందు పని దినములలో సంప్రదించగలరు.

| పనిపేరు | అంచనా విలువ | టెండరు ధరావత్తు | టెండరుషెడ్యూలు ఖరీదు | పనిపూర్తి చేయు కాలము |
|---|---|---|---|---|
| 1) రూఫింగ్ షెడ్ వేయుటకు | రూ.3,00,000/- | రూ.2500/- | రూ.500/- | 1 నెల |

ఇట్లు : కార్యనిర్వహణాధికారి

# అర్హత ఉన్న ప్రతి రైతులకు అన్నదాత సుఖీభవ మంజూరు : ప్రత్తిపాటి

## -ప్రతి రైతుకు విడతల వారీగా 20వేలు రైతు ఖాతాలోకి -సూపర్ సిక్కు అమలుకు ప్రత్యేక దృష్టి

**యడ్లపాడు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** అర్హత కలిగిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ రైతుల ఖాతాలలోకి నేరుగా విడతల వారీగా జమచేయటం జరుగుతుందని, ఎక్కడైనా రైతులకు అందక పోతే వారు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని మాజీ మంత్రి వర్యులు, ప్రస్తుత శాసన



సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో శనివారం సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రభుత్వం అందజేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో మరియు కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఉంటేనే రైతులు, ప్రజలు, సామాన్యులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు 14వేలు ఇస్తుంటే నేడు చంద్రబాబు నాయుడుగారు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కేంద్రం ఇచ్చే 6వేలను కలుపుకొని 14వేలు కలిపి విడతల వారీగా రైతుల ఖాతాలలో జమచేయటం జరుగుతుందని, ఇందులో భాగంగానే తొలివిడత ప్రారంభిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, ఇప్పటి వరకు అమలు చేసిన పథకాలలో ప్రతి లబ్దిదారులకు నూరుశాతం అందేవిధంగా చర్యలు చేపట్టటం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు కూడా 20వేల రూపాయలు అందజేయటం జరుగుతుందని, కౌలు రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకొని ఉండవలనని, అన్ని కేటగిరి కౌలు రైతులకు నగదు జమచేయటం జరుగుతుందన్నారు. చేసిన పనులను నాయకులు ప్రజలకు తెలియజేయాని, వలస నాయకుల వల్ల ఇబ్బందులు వస్తాయని, నేడు సమాజంలో మంచి వెలుగు లోకి రాకుండా చెడు ప్రచారం చేస్తున్నారని, త్వరగా దూసుకు పోతుందని, కావున ప్రజల మైండ్ సెట్ మార్చుకోవాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంలో సింగపూర్ వెళ్ళి అక్కడ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతుంటే అక్కడికి మెయిల్స్ ద్వారా చెడు ప్రచారం చేస్తున్నారని, ఇటువంటి దుర్మార్గపు నాయకులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏడి కెవి శ్రీనివాసరావు వివరిస్తూ నియోజక వర్గ స్థాయిలో 21614మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద 15.13కోట్ల నగదు విడుదల



కానున్నదన్నారు. అదేవిధంగా పంటల భీమా వల్ల రైతులకు ఉపయోగ కరంగా ఉంటుందని, ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట చేయించుకొని పంటల భీమా అగస్టు 14వ తేది వరకు ప్రిమియం చెల్లింపుకు అవకాశం ఉంది కాబట్టి దీనిని సద్వినియోగ పర్చుకుంటే అతి వృష్టి, అనా వృష్టి పరిస్థితులలో రైతుకు చేయూతగా ఉంటుందన్నారు. కావున రైతులు దీనిని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ విజయశ్రీ, ఇంచార్జ్ ఎంపీడివో జాకీర్ హుస్సేన్, ఎవోలు హరిప్రసాద్, సిహెచ్ సరిత, టి శ్రీలత, చిలకలూరిపేట మార్కెట్ యార్డు చైర్మన్ కరిముల్లా, జనసేన నాయకులు తోట రాజా రమేష్, బీజెపి నాయకులు జయరామరాజు, కామినేని సాయిబాబు, నెల్లూరి సదాశివరావు, మద్దూరి వీరారెడ్డి, గుర్రం నాగపూర్ణచంద్రరావు, కుర్ర రత్తయ్య, మద్దినేని సుబ్బారావు, కందిమల్ల రఘురామారావు, పోపూరి వెంకయ్య, అంబటి సోంబాబు, పోపూరి రామారారావు, గ్రామ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి 33వ తిరుణాళ్ల

యడ్లపాడు, ఆగస్టు 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 33వ తిరుణాల కార్యక్రమం శనివారం నిర్వహించారు. తిరుణాల మహోత్సవం సందర్భంగా అలయ ప్రాంగణంలో శ్రీ సీతారామ కళ్యాణము నిర్వహించారు. ఇందులో దంపతులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి తిరువంజనము, పంచామృతస్నపన, అర్చన, నిత్యార్చన పూర్ణాహుతి, పూలంగిసేవ, అకుపూజ నిర్వహించారు. రాత్రి స్వామి వారి తిరుణాల సందర్భంగా అనేక రకాల దుకాణాలు, చెక్కబజనలు, కోలాటములు, నాటకములు ఏర్పాటు చేసారు. అనంతరం స్వామివారి తీర్ధ ప్రసాద వితరణ గావించారు. విచ్చేసిన భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ తిరుణాల మహోత్సవానికి గ్రామస్థులే కాకుండా పరిసర గ్రామాల నుండి భక్తులు విచ్చేసి స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలను అలయ కమిటి నిర్వాహకులు పర్యవేక్షణ గావించారు.



# 24వ వార్డులో తెదేపా కార్యకర్తలు రమాకాంతరావు, నాగేశ్వరరావు భౌతికకాయాలకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు2, ప్రభాతవార్త:** పట్టణంలో 24వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్తలు ఇంటూరి



రమాకాంతరావు, నున్నా నాగేశ్వరరావులు శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు 24వ వార్డులోని వారి నివాసాలకు వెళ్లి



రమాకాంతరావు, నాగేశ్వరరావుల భౌతిక కాయాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రత్తిపాటితో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదనహమోహన్, ఆయా వార్డులకు చెందిన పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# అన్నదాత సుఖీభవ..రైతు సంక్షేమ పథకం ప్రారంభం : డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి

**బావట్ల, ఆగస్టు02, ప్రభాతవార్త:** పిట్లలవాని పాలెం మండలం సంగుపాలెం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం అన్నదాత



సుఖీభవ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2025లో రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ "అన్నదాత సుఖీభవ పథకం ప్రవేశపెట్టింది అన్నారు.సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ప్రాధాన్యమైన అన్నదాత సుఖీభవ పథకం శనివారం నాడు ప్రారంభోత్సవం చేయటం చాలా సంతోషకరం అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. ఈ పథకం కింద ప్రధానంగా రాష్ట్రంలోని రైతులకు ఆర్థిక సహాయం అందించడం, రైతుల పెట్టుబడి ఖర్చులను తగ్గించడం, పంటల విక్రయానికి సులభతరం చేసే విధానాలు అమలు చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు.ఈ పథకం ద్వారా రైతులకు పెట్టుబడికి కావలసిన మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తుంది అని తెలిపారు.వ్యవసాయ ఉత్పత్తులను మెరుగుపరచి, దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ శక్తి పెంచడం. రైతుల రుణభారాన్ని తగ్గించి,వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమార్,గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షుడిగా కోడె హనుమంతరావు నియామకం

**చిలకలూరిపేట, ఆగస్టు2, ప్రభాతవార్త:** కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షుడిగా మండలంలోని కావూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జి, వివాద రహితుడిగా పేరున్న కోడె హనుమంతరావు నియమితులయ్యారు. మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో సొసైటీ అధ్యక్షులుగా నియమించినందుకు హనుమంతరావు ఈ సందర్భంగా ప్రత్తిపాటికి కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా సొసైటీ అధ్యక్షుడిగా ఆదివారం కోడె హనుమంతరావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన హనుమంతరావును నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల పార్టీ టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యదర్శి గోరంట్ల సింగరకొండయ్య చౌదరి, కోడె మణి, మండల పార్టీ నాయకులు అభినందనలు తెలియచేశారు.



# గార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రశాంతి వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు2, ప్రభాతవార్త:** జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. మాజీ ఏఎంసి దాసరి చిట్టిబాబు తండ్రి సుబ్బారావు సంస్మరణ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సుబ్బారావు వ్యక్తిత్వం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ సంస్థకు చెందిన సభ్యులు గేరా యోకోబు, వడ్డాన చంద్రం, రవి, కె రాజా, షేక్ బాజీ, అహోరా, బత్తుల విక్రం, ఆశ్రమ నిర్వాహకులు అమీనా, జర్నలిస్ట్ ధూళిపాళ శ్రీనివాస్, జెవివి రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం మరోహామీ అమలు అన్నదాత సుఖీభవ పథకం

## జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట, ఆగస్టు2, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం, రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీలలో మరో ప్రధానమైన అన్నదాత సుఖీభవ పథకానికి కూటమి ప్రభుత్వం శనివారం శ్రీకారం చుట్టిందని అన్నారు. అర్హులైన రైతులకు పెట్టుబడి సాయం అందించారని బాలాజీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పియం కిసాన్ యోజనతో రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానం చేస్తూ ఏటా మూడు విడతలలో ఒక్కొక్క రైతుకు రూ 20వేల చొప్పున నగదు ఇవ్వనున్నారని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో ఈ పథకం కింద కేవలం రూ 13,500 అందచేయగా, కూటమి ప్రభుత్వం దానిని రూ 20వేలకు పెంచిందని ఈ సందర్భంగా తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక వ్యవసాయ బడ్జెట్‌లో రూ 48,340 కోట్లు కేటాయించి వ్యవసాయానికి పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రైతుకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు సరికదా, కనీసం రైతులు, రైతు సంఘాలను కూడా కలవలేదని అన్నారు. రైతుల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటైందని అన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన విశిష్ట పథకం అన్నదాత సుఖీభవ అని తెలిపారు. అది నేరుగా రైతు ఖాతాకు డబ్బు వేయడం వల్ల తక్షణ ఉపశమనం కలిగించడం, వ్యవసాయాన్ని లాభదాయం చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రైతు కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించడం, వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం ప్రధాన లక్ష్యంతో రైతుల సాగుఖర్చులకు తక్షణ భరోసా కల్పించారని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో షుమారుగా 57లక్షల మంది రైతుల కుటుంబానికి రూ 20వేల ఆర్థిక సాయం అందనున్నదని బాలాజీ ఈ సందర్భంగా తెలిపారు.



# కంటి శుక్లముల వైద్య శిభిరానికి విశేష స్పందన

**గురజాల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** గురజాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ చల్లగుండ్ల శ్రీరామమూర్తి ప్రథమ వర్ధంతిని శనివారం పటట్టంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. గురజాల డీఎస్పీ






బీఎల్ఎన్ జగదీష్, ఎంఈవో ఆకుల సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ముందుగా గురజాల నియోజక వర్గంలోని వివిధ గ్రామాలలోని ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఘనంగా సత్కరించారు. వీరికి ప్రశంసాపత్రం బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ జ్ఞాపిక, రూ. 10 వేల ఆర్థిక ప్రోత్సాహాన్ని వైద్యులు చల్లగుండ్ల శ్రీనివాస్, చల్లగుండ్ల శ్రీకాంత్‌లు అందించారు. దీనిపై స్పందించిన విద్యార్థులు తమ విజయానికి కారణమైన గురువులు, తల్లిదండ్రులను కొనియాడడమే కాకుండా తమకు ఈ విధమైన సత్కారం అందించిన చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి శుక్ల వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిభిరంలో శంకర కంటి ఆసుపత్రికి చెందిన వైద్య సిబ్బంది పాల్గొని 378 మంది రోగులను పరీక్షించి 194 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో శంకర కంటి వైద్యశాల డాక్టర్లు చరిత, శోభిత మరియు క్యాంపు ఇన్‌చార్జి సైదులు, రాంబాబు, పారామెడికల్ స్టాఫ్ సహకారం అందించారు. అలాగే గురజాలలోని ఆనిగ్రేష్ వృద్ధాశ్రమం, గంగవరంలోని అక్షయ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బండారు చిరంజీవి, అరుణ్, అక్కినపల్లి సైదులు, జగదీష్, అమృతం ఆంజనేయులు, రామారావు, వాగ్దేవి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలు ముందుకు తీసుకెళ్తానే పేదలకు అందుబాటులో ఉండే విద్యా, వైద్యం కోసం చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ ముందు ంటుందని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేపడతామని, తన తండ్రి పేరును నిరంతరం ప్రజలు తలుచుకునేలా ట్రస్ట్ సభ్యులు, కుటుంబం ప్రయత్నిస్తామని తెలిపారు.

# అలరించిన డాక్టర్ ద్వారం లక్ష్మీ శాస్త్రీయ సంగీత కచేరి

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 2, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై 4వ రోజు శనివారం దాస సాహిత్య ప్రాజెక్టు తిరుమల తిరుపతి దేవస్థానములు,



తిరుపతి, శ్రీ కంచి కామకోటి పీఠ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ బృందావన్ గారె ్డన్స్, గుంటూరు, ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్, రిజనల్ సెంటర్ తిరుపతి, ద్వారం లక్ష్మీ అమాడమి ఫర్ మ్యూజికల్ సర్వీసెస్, తిరుపతి వారి సంయుక్త నిర్వహణలో జరుగుతున్న సంగీత నృత్య కార్యక్రమాలు అలరిస్తున్నాయి. తొలుత ఆలయ పాలకమండలి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, విశ్రాంత ప్రిన్సిపాల్ హిందూ కళాశాల డాక్టర్ దీవి నరసింహ దీక్షితుల వారిచే నారాయణ తీర్థులు ప్రబోధించి నమ సంప్రయోగ వైభవం గురించి అద్భుతంగా ప్రసంగించారు. అనంతరం తిరుపతికి చెందిన కళారత్న డాక్టర్ ద్వారం లక్ష్మీ సంగీత కచేరి రసభరితంగా సాగి శ్రోతలను అలరించింది. డాక్టర్ లక్ష్మీ అన్నమయ్య, పురంధరదాసు, రామదాసు ఉతుక్కాడు వెంకట సుబ్బయర్ వంటి వాగ్గేయకారులు రచనలతోపాటు రాగం, తానం, పల్లవి గానం చేశారు. వయోలిన్‌పై పెరవలి నందకుమార్, మృదంగంపై సద్గురు చరణ్, ఘటంపై శ్రీహరిబాబు, వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం ముగింపు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొంటారని తెలిపారు.

# భారత జాతి ఆత్మగౌరవానికి ప్రతీక పింగళి వెంకయ్య

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 2, ప్రభాతవార్త :** మన జాతీయ జెండా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని దీన్ని రూపొందించిన పింగళి వెంకయ్య భారత జాతి ఆత్మగౌరవానికి ప్రతీక




అని చెప్పవచ్చని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో శనివారం జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండా రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య ఆంధ్రుడు కావడం మనందరికీ ఎంతో గర్వకారణ మన్నారు. 1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో బ్రిటిష్‌వారి జెండా ఎగురవేస్తే చాలా ఆవేదనకు గురై భారతీయులకు ప్రత్యేక జెండా కోసం ఎన్నో నమూనాలను రూపొందించి, రవీంద్రనాథ్ ఠాగూర్, బాలగంగాధర్ తిలక్, దాదాబాయి నౌరోజీ లాంటి ప్రముఖులతో చర్చించి ఎరుపు, తెలుపు, ఆకుపచ్చ రంగులతో జెండా ను రూపొందించారన్నారు. ఆ జెండాను స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర వహించిందన్నారు. సీనియర్ ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ స్వాతంత్రో ద్యమ పోరాటంలో పింగళి వెంకయ్య ఎన్నో ఉద్యమాలు, ఆందోళనలో పాల్గొన్నారు. సంస్థ సభ్యులు జాతీయ జెండాతో జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రామ చంద్రరావు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 20వ వార్డులో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేసిన మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేట, ఆగస్టు2, ప్రభాతవార్త:** పట్టణంలోని 20వ వార్డులో శనివారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొని ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అర్వపల్లి వెంకట అప్పారావు, కార్యదర్శి షేక్ సుభాని, వార్డు నాయకులు కొత్త కోటేశ్వరరావు, సయ్యద్ రఫీ, మస్తాన్‌వలి, కెబిరోడ్ మస్తాన్‌వలి, 34వ వార్డు కౌన్సిలర్ కోటానాయక్, 32వ వార్డు కౌన్సిలర్ బిట్రా రాజేంద్ర, 17వ వార్డు ఇన్‌చార్జి భరత్ వార్డు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 18వ వార్డులో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీని వార్డు టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కోటేశ్వరరావు ఎన్టీఆర్ సామాజిక ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి షేక్ కరిముల్లా, క్లస్టర్ ఇన్‌చార్జి సయ్యద్ వహబ్, పార్టీ నాయకులు మేకనబోయిన సాంబశివరావు, షేక్ మౌలాలి, మల్నేని రమేష్‌బాబు, మద్దిబోయిన శంకర్, మొలకయ్య, గంతా నాగు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా కారంపూడి పట్టణ అధ్యక్షునిగా బొమ్మిన అల్లయ్య

**కారంపూడి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** వైసీపీ కారంపూడి పట్టణ అధ్యక్షునిగా బొమ్మిన అల్లయ్యను నియమిస్తూ పార్టీ అధిష్టానం



ఆదేశాలు జారీ చేసింది. బొమ్మిన అల్లయ్య మొదటి నుంచి వైసీపీలో క్రియాశీలక సభ్యునిగా పనిచేస్తూ కారంపూడి మండలంలో పార్టీలో మంచి నాయకునిగా ఎదిగారు. మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటూ పార్టీలో మంచి గుర్తింపు పొందారు. ఆయన సేవలను గుర్తించి గతంలో సొసైటీ ఛైర్మన్‌గా తర్వాత ఎంపీటీసీగా, గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అల్లయ్య సతీమణికి ఎంపీటీసీ పదవి, మండల పరిషత్ వైస్ ఎంపీపీగా అనేక పదవులు పొందారు. పట్టణ అధ్యక్ష పదవి 2009 నుంచి వరుసగా ఆయనకే ఇస్తూ పార్టీ కూడా ఆయనకు సముచిత స్థానం కల్పించింది. తన నియామకానికి సహకరించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అల్లయ్య నియామకం పట్ల వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మింరెడ్డి ఎర్రగురవారెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, తదితర మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# పాలిసెట్ స్పాట్ అడ్మిషన్లు

**గుంటూరు విద్య, ఆగష్టు 2, ప్రభాతవార్త :** పాలిసెట్-2025 కు స్పాట్ అడ్మిషన్లు ఆగస్టు 5వ తేదిన ఉదయం 10గంటలకు నల్లపాడులోని ఎంబిటిఎస్ ప్రభుత్వపాలిటెక్నిక్ కళాశాల్లో జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ తాళ్ళూరి శేఖర్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థి, విద్యార్థినుల తమ 10వ తరగతి మార్కుల జాబితా, ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్, 4నుంచి 10వ తరగతి వరకు స్టడీ, కాస్ట్ సర్టిఫికేట్ అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలన్నారు. స్పాట్ అడ్మిషన్ల కొరకు అప్లికేషన్‌లు 3నుంచి 5వ తేది వరకు కశాశాల కార్యాలయంలో లభిస్తాయని తెలిపారు.

# పోలియో నివారణకు బూస్టర్ డోస్ అందించాలి

**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను సంరక్షించడానికి దేశంలో చేస్తున్న ప్రయత్నాలకు తోడుగా పిల్లలకు డిఫ్తీరియా, కోరింత దగ్గు, పోలియోలకు వ్యతిరేకంగా బూస్టర్ డోస అందించాలని ప్రముఖ చిన్న పిల్లల వైద్యనిపుణులు డా రఘురామ్ హాస్పటల్ పిడియాట్రిషియన్ డా వి రఘురామిరెడ్డి ప్రకటించారు. బాల్యంలో అందించే టీకాలతో పాటు కొనసాగింపుగా మరింత సంరక్షణకు రోగనిరోదకశక్తి పెంచడానికి 4 నుండి 6సంవత్సరాల మధ్య ఈ రక్షణ కోసం డోస్ అందించాలన్నారు.

# ముస్లిం సమైక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అహ్మద్


**కారంపూడి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ముస్లిం సమైక్య వేదిక పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అహ్మద్ నియమితులయ్యారు. ఈ సందర్భం గా అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం అభివృద్ధి, వారి సమస్యలపై తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సయ్యద్ అహ్మద్‌ను ముస్లిం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ బడేసా, ఉపాధ్యక్షులు షేక్ మోదీన్‌సా, అంజుమన్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ ట్రైర్ల ఖాసి, అంజుమన్ కమిటీ సభ్యులు షేక్ జానీ, బీరువాల జానీ, షేక్ బాషు, అబ్బాస్, షేక్ జాన్‌అహ్మద్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డకు అమృతతుల్యం!

## - జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా॥ గీతాంజలి

**మాచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డలకు అమృతతుల్యమని పల్నాడు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా॥ గీతాంజలి అన్నారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతాంజలి మాట్లాడుతూ తల్లిపాలతో శిశువుల్లో వ్యాధి నిరోధక శక్తి



పెరుగుతుందన్నారు. బాలింతలకు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించాలన్నారు. ముర్రుపాలు బిడ్డలకు ఎంతమేలు చేస్తుందో వివరించారు. సీహెచ్‌సీ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ కె.పి.చారి, గైనకాలజీ వైద్యులు మరియసాగర్ రాణి, పిల్లల వైద్యులు మోతకట్ల వివేక్‌రెడ్డి, డీపీఎన్‌హెచ్ఓ సురేఖ బాలింతలకు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓలు గురుకుమార్, సతీష్‌కుమార్, హెడ్‌నర్సు ఫ్లారెన్స్, కౌన్సిలర్ కమల, స్టాఫ్‌నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నైలో మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి 10 కొత్త సెంటర్లు

**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** కంటి చికిత్స సేవలను విస్తరించడానికి చెన్నైలో 10 కంటి ఆస్పత్రులు/ విజన్ సెంటర్లు ప్రారంభిస్తున్నట్లు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి డైరెక్టర్ డా జీఎస్‌కె వేలు, డా కాసు ప్రసాదరెడ్డి, అకడమిక్ డైరెక్టర్లు డా బి గణేష్, తమిళనాడు డైరక్టర్ డా షిబు వర్కి లు తెలిపారు. దీనికోసం రాబోయే రెండేళ్ళల్లో కంటి చికిత్స కోసం రు.100 కోట్లు కేటాయించామన్నారు. చెన్నైలో తొలిసారిగా ఎస ఐఎల్‌కె అనేనొప్పిలేని , ఫ్లాప్‌లెస్ లేజర్ విజన్ కరెక్షన్ విధానం ఆవిష్కరించామన్నారు.

# అమేజాన్ గ్రేట్‌ఫ్రీడం ఫెస్టివల్లో భారీగా కొనుగోళ్ళు చేయండి!

అమరావతి, ఆగస్టు 2, ప్రభాతవార్త : అమేజాన్ వారి ఎంతగానో ఎదురుచూస్తున్న గ్రేట్‌ఫ్రీడం ఫెస్టివల్‌తో మీకు ఇష్టమైన వాటిని జూలై 31 మధ్యాహ్నం 12 గంటలనుండి స్వాతంత్ర్యంగా కొనుగోలు చేయాలని అమేజాన్ ప్రతినిథులు తెలిపారు. మీ వార్డ్‌రోబ్ నవీకరణ తో పాటు లెవీస్, యుఎస్సీఏ, జీవ, ఆపిల్, హెచ్‌సి, డెల్, లెనోవో వంటి భారతదేశంలోని అత్యంత ప్రాయమైన బ్రాండ్స్‌నుండి స్మార్ట్‌ఫోన్లు, ఫ్యాషన్, బయూటి, కిరాణా, గృహావసరాలు, ఇంకా ఎన్నో కొత్త విడుదలలపై ఆకర్షణీయమైన డీల్స్ అందిస్తామన్నారు. స్త్రీథానిక కళాకారులు, అభివృద్ధి చెందుతున్న స్టార్టప్స్, మహిళలు నిర్వహించే వ్యాపారాల్లో కూడా పలు ఉత్పత్తులందిస్తామన్నారు.

# దేశప్రజల్లో పెరుగుతున్న ఓవర్ థింకింగ్

**అమరావతి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** భారతదేశంలో ప్రజలు రోజువారీ జీవనశైలిలో ఓవర్ థింకింగ్ ఎక్కువగా వుందని సెంటర్‌ఫ్రెష్, యుగోవ్ సంయుక్త సర్వేలో వెల్లడైందని ఇరు సంస్థల ప్రతినిథులు తెలిపారు. సంక్షోభ సమయంలోనే కాక సాధారణ సమయంలో కూడా 81శాతం ప్రజలకు ఈ ఓవర్ థింకింగ్ ఎక్కువగా వుందన్నారు. సాధారణమైన రోజువారీ ఎంపికల్లో ఎక్కువ థింకింగ్ కనిపిస్తుందని , ముఖ్యంగా దక్షిణ భారతంలో మరింత ఎక్కువ అన్నారు. సెంటర్‌ఫ్రెష్ దాని శీతల మింట్ జెల్‌కోర్‌తో ఈ ఓవర్ థింకింగ్‌కు బ్రేక్ చెప్పవచ్చన్నారు.

# చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం : మాజీ ఎమ్మెల్యే బొల్లా



**బొల్లాపల్లి, ఆగస్టు2,ప్రభాతవార్త:** వైకాపా అధినేత వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంపై మండల నాయకుల తో విస్తృత సమావేశం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఈ ఏ మేరకు పార్టీ అధినేత ఆదేశాలతో చేపట్టిన బాబు ష్యూరిటీ-మోసం గా గ్యారంటీ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు

**కొల్లూరు, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :** అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని లక్ష్మీదేవి ఆదేశాల మేరకు కొల్లూరు, దోనేపూడి సెక్టార్ సూపర్‌వైజర్లు రజని ఫజరున్నిసాలు కొల్లూరు, దోనేపూడిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు నిర్వహించిన సమావేశంలో సూపర్‌వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డల



ఎదుగుదలకు దోహదపడతాయని అన్నారు. తల్లి ముర్రుపాలు బిడ్డలకు వ్యాధి నిరోధకంగా పని చేస్తుందన్నారు. తల్లిపాలలో ఎన్నో పోషకాలు ఉంటాయని, బిడ్డలకు తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. తల్లిపాల వలన తల్లి బిడ్డలకు చక్కటి అనుబంధం ఏర్పడుతుందన్నారు. 1వ తేది నుండి 7వ తేది వరకు జరిగే ఈ వారోత్సవాలను అంగన్‌వాడీ కేంద్రాల్లోని తల్లులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, అరుణ, సత్యవతి, నీరజ, ఆశా కార్యకర్తలు తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

# గ్రామీణ విలేకరులకు శిక్షణా శిబిరం ప్రారంభం

**తెనాలి టౌన్ ఆగస్టు2(ప్రభాతవార్త):** మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ విలేకరులు సాంకేతికను అందిపుచ్చుకోవాలని ఎంఎల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.శనివారం



కొత్తపేట లోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో,సీఆర్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ విలేకరుల రెండురోజుల శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు.సభకు ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరులు వృత్తి పట్ల నిబద్ధతతో బాధ్యతగా పనిచేయాలన్నారు.అంతేకాకుండా సమాజం నుండి సమాచారం సేకరించి తిరిగి ఆ సమాచారాన్ని సమాజానికి చేరవేసే బాధ్యత విలేకరులది న్నారు.ఈ శిక్షణా తరగతుల వల్ల విలేకరులు మరింతగా వృత్తిలో రాణించటానికి, దోహదపడు తుందన్నారు.సమాజానికి ఫోర్త్ ఎస్టేట్ గా ఉండేది విలేకరులేనని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె తెనాలి కమిటి ఆధ్వర్యంలో అతిధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పెద్దసంఖ్యలో గ్రామీణ విలేకరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివి,సిడిపిఓ,విజయగౌరీ

**తెనాలి టౌన్,ఆగస్టు 2 (ప్రభాతవార్త):** తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివి అని స్త్రీ , శిశుసంక్షేమశాఖప్రాజెక్ట్ అధికారిణి పూడి విజయగౌరి తెలిపారు.తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం ప్రభుత్వ వైద్యశాలలో సూపరిటెండెంట్ టి.సౌభాగ్య వాణి తదితరులతో కలిసి వైద్యశాలలోనిగర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పూడి విజయగౌరి మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకతను తెలియజేసేందుకు ఈనెలఒకటవతేదీ నుంచి ఏడవతేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిపాలవల్ల బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని, తల్లిపాలు బిడ్డకు సహజసిద్ధమైన మొట్టమొదటి వ్యాధినిరోధక టీకాగా కూడ పనిచేస్తుందన్నారు. బిడ్డకుపాలుఇవ్వడం వలన తల్లికి బిడ్డకు మధ్య అనుబంధం పెరుగుతుందని దానితోపాటు రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులు నివారింపబడతాయని తెలిపారు. స్త్రీ ,శిశు సంక్షేమశాఖ అంగన్వాడీకేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిపాల విశిష్టతపై అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరిటెండెంట్ టి.సౌభాగ్యవాణి, స్టాఫ్ నర్స్ ధర్మారాణి, ఆర్ఎంఓ శివకుమార్, అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా తెలుగుయువత నాయకుడు అన్వేష్ జన్మదిన వేడుకలు

**తెనాలి టౌన్ ఆగస్టు2(ప్రభాతవార్త):** పట్టణానికి చెందిన తెలుగుయువత నాయకుడు పుట్టి అన్వేష్ జన్మదిన వేడుకలను,ఆయన మిత్రబృందం పట్టణ తెలుగుయువత అధ్యక్షులు కొల్లూరు శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం సుల్తానాబాద్ లోని జెఎంజె సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్వధార్ హోమ్ నందు అనాథ బాలికల సమక్షంలో కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు పంపిణీచేశారు. అనంతరం వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ తన పుట్టినరోజును నిరాశ్రయులు, అనాథ బాలికల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.పట్టణ తెలుగుయువత అధ్యక్షులు కొల్లూరు శ్రీధర్ మాట్లాడుతూ మంచి మనస్సున్న అన్వేష్, నిరాడంబరుడని,ఆజాతశత్రువని,తెలుగుయువత నాయకుడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాడనిఅతని పుట్టినరోజును నిరాశ్రయులు అనాథల సమక్షంలో జరుపుకోవాలన్న ఆలోచన ఎంతోగొప్పదని,అన్వేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అన్వేష్ మిత్రబృందం అయినంపూడి జితేష్,కొసరాజు సన్నీ, కొనికి గోపి,మన్నవ హర్షవర్ధన్,బున్ని, అనుదీప్,తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ఆశీల వసూలు రద్దుచేయాలి

## -రాష్ట్ర చేనేత వృత్తిదారుల సంఘం నాయకులు కంచర్ల కాశయ్య

**తాడేపల్లి,ఆగస్టు 2,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో చాపల విక్రయదారుల వద్ద వారానికి రూ.50లు వసూలుచేసేవారు అయితే గత ఎన్నికల సమయంలో అప్పటి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఈ ఆశీల ను రద్దుచేయడం జరిగింది.అయితే అప్పుడు ఎన్నికల ప్రచారంలో ఆశీల రద్దు అలాగే కొనసాగుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తెలిపారు కానీ ఇప్పుడు రూ.100లు వసూలు చేస్తున్నారు.రూరల్ ప్రాంతాల్లో కూడా రూ.100లు ఆశీలు వసూలు చేయడం సరైందికాదు.ఇది గ్రామాలకు విస్తరించడం దురదృష్టకరం ఇప్పటికైనా మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని ఆశీల వసూలును తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వేపకంపల్లి తెదేపా ఎంపీటీసీ అభ్యర్థిగా బొల్నెడి కనకదుర్గ శ్రీనివాసరావు

## - కనకదుర్గకు పార్టీ బీఫారం అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి

**కారంపూడి, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఉప ఎన్నికకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో వేపకంపల్లి ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థిగా బొల్నెడి కనకదుర్గ శ్రీనివాసరావును పార్టీ ఖరారు చేస్తూ మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం కనకదుర్గ శ్రీనివాసరావులకు పార్టీ తరఫున బీఫారం అందజేశారు. అనంతరం కనకదుర్గ శ్రీనివాసరావుతో కలిసి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎన్నికల అధికారికి బీఫారం అందజేశారు. గతంలో ఎంపీటీసీ, వైఎస్ ఎంపీపీగా పనిచేసిన కోకా అక్కయ్య అనారోగ్య కారణంగా మృతి చెందడంతో ఇక్కడ ఎన్నిక అనివార్యమైంది.



# దేశంలో రిజర్వేషన్లపై రాజ్యాంగ, న్యాయ సమీక్ష జరగాలి

**మంగళగిరి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** భారత దేశంలో రిజర్వేషన్లపై రాజ్యాంగ ,న్యాయ సమీక్ష జరగాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ పేర్కొన్నారు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూఅగ్ర కులాలు తమ జనాభా కన్నా 2 రెట్లు అదనంగా లబ్ది అవకాశాలు పొందడం విశ్వ విఖ్యాత అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు.భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దశాబ్దాల నుండి వివిధ రంగాల్లో అమలు చేస్తున్న అన్ని సామాజిక రిజర్వేషన్లపై ఇప్పటికైనా రాజ్యాంగ ,న్యాయ సమీక్ష జరగాలని నాగరాజు అభిప్రాయ పడ్డారు.ఎవరు నిజమైన రిజర్వేషన్ల లబ్ధిదారు ఎవరు కాదు అనే యదార్థ విషయం సమాజానికి తెలియజేయడం అవసరమన్నారు.వాస్తవాలు పరిశీలిస్తే 15 శాతం మించని జనాభా కలిగిన అగ్రవర్ణాలు ఓపెన్ కేటగిరీ జనరల్ కేటగిరీ కింద 50 శాతం అవకాశాలు పొందుతున్నారు.50 శాతం రిజర్వేషన్లు మించకూడదని సుప్రీమ్ కోర్టు గైడ్ లైన్స్ ఉన్నప్పటికీ 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ కింద ఓ బి సి రిజర్వేషన్లను పొందుతున్నారు. 15 శాతం లోబడి జనాభా కలిగి 50 శాతం అవకాలు పొందుతున్న అగ్రవర్ణాలే నిజమైన రిజర్వేషన్ లబ్ధిదారులు. కానీ వీరే రిజర్వేషన్లకు వక్రభాష్యం చెబుతూ సమాజాన్ని తప్పు దారి పట్టించడం దారుణం అని నాగరాజు మాదిగఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జనాభాకు మించి (ఓసి) ఓపెన్ జనరల్ కేటగిరీ కింద అగ్రవర్ణాలు పొందుతున్న 3 రెట్లు అవకాశాలు రద్దు చేసి జనాభా నిష్పత్తి ప్రాకారం వారికి రిజర్వేషన్లు కల్పించాలని చిలువూరు నాగరాజు మాదిగ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.



# తల్లిపాలు వారోత్సవాలు : మేరీగ్రేసీ

**సత్తెనపల్లి టౌన్,ఆగస్టు 2,ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని సచివాలయం మూడవ వార్డు,20వ వార్డు 30 వ వార్డుఅంగన్ వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.ప్రమీల,హెల్త్ అధికారి హెచ్ పి గ్రేసీ,31 వ వార్డు తెలుగుదేశం పార్టీకౌన్సిలర్ మేరీగ్రేసీ,కార్యక్రమం అధ్యక్షత వహించారు.మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు తల్లిపాలు వారోత్సవాలు గురించి ఆగస్టు 1నుండి 8తారీకు వరకు తల్లిపాలు వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు.దీనిలో భాగంగా ముర్రుపాలు గురించి వాటి విలువల ఎంతో పిల్లలకు శక్తిని ఇస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలకు, విద్యార్థుల తల్లులు ,అంగన్ వాడి ఉపాధ్యాయులు పి.ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు



# జాతీయ ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్(స్పెల్టో) ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నట్లు కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, స్పెల్టో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్యలు తెలిపారు. ప్రతిభాపురస్కారాల నిమిత్తం అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన వారికి ఈ నెల 31వ తేదీ ఆదివారం మధ్యాహ్నం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అందజేస్తామన్నారు. స్పెల్టో ఆధ్వర్యంలో ఎంతో మందికి ప్రోత్సాహాలు అందించి ప్రోత్సహించాలన్నదే లక్ష్యమన్నారు. వివరాలకు సెల్ నెంబర్లు: 99449929674, 7989088274కు సంప్రదించాలని వారు కోరారు.



# అంబేద్కర్ చైర్‌లో పీహెచ్‌డి ప్రదానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్2 ప్రభాతవార్త:** వర్సిటీలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేద్కర్ చైర్ విభాగంలో పీహెచ్‌డి ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. ఆచార్య యస్.మురళీమోహన్ పరిశోధన పర్యవేక్షణలో ' సోషియో - ఎకనమిక్ కండీషన్స్ ఆఫ్ ద హ్యాండ్‌లూమ్' వీవర్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్: ఏ స్టడీ ఇన్ ప్రకాశం జిల్లా అనే అంశంపై బొంబోతుల కోటేశ్వరరావుకు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. ఈమేరకు నోటిఫికేషన్ విడుదల చేశారు.

# ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ప్రధమ దశలో గుర్తిస్తే చికిత్స సులభతరం

**గుంటూరు విద్య,ఆగష్టు 2,ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో జాతీయ సేవా సంస్థ (ఎన్ఎస్ఎస్),ఫార్మసీ ప్రాక్టీసు విభాగం సంయుక్తంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ నివారణ,చికిత్స పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు.సదస్సుకు కళాశాల వైస్ ఛైర్మన్,ఎన్నారై మెడికల్ కళాశాల పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆర్.రామకృష్ణ ముఖ్యఅతిధిగా విచ్చేసి ఊపిరితిత్తుల క్యాన్సర్ రావడానికి ధూమపానం,హుక్కా, గంజాయి,ఎ-తావరణంలో పెరుగుతున్న కాలుష్యం మరియు ఆధునిక జీవనశైలి,జన్యు పరమైన కారణాలన్నారు.వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను సవివరంగా పవర్ పాయింట్ ద్వారా విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు లు ముఖ్యఅతిధికి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.సీతారామయ్య, అధ్యాపకులు కె.నాగకుమారి,ఎం.శంకర భవాని,తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రేడు -1 డ్రైవర్‌గా పదోన్నతి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్2 ప్రభాతవార్త:** వర్సిటీలో గ్రేడు -2 డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.దాసు పదోన్నతి పొందారు. గ్రేడు -1 డ్రైవర్‌గా పదోన్నతి కల్పిస్తూ తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు ఆదేశాలు జారీచేశారు. వాటి ప్రకారం తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్.దాసు గ్రేడు -1 డ్రైవర్‌గా టెంపపరీ పదోన్నతి పొందినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీసి గంగాధరరావు, తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, రిజిస్ట్రార్‌లు పదోన్నతి పొందిన దాసుకు శనివారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంలో జె.ఆర్.సత్యవతి, వికాస కార్యదర్శి జె.శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, సిఇ ఆలపాటి శివప్రసాదరావు, నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాశరావు తదితరులు దాసుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్ఈసి విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర

**ఫిరంగిపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం విజ్ఞాన యాత్రను నిర్వహించారు. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ పవర్ హౌస్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా మహ్మద్ షరీఫ్ వారికి వివరాలను తెలియజేశారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్ ఎలా తయారవుతుందో తెలియజేశారు. కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌లు మాట్లాడుతూ సాగర్ ప్లాంట్ పర్యావరణానికి హాని లేకుండా నీళ్ళను రిజర్వాయర్‌లో నిల్వ చేసి విద్యుత్ తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కలుగుతుందన్నారు. ప్రతి సెమిస్టార్‌లో ఒక పరిశ్రమను సందర్శించడం వంటి ప్రణాళికలు అమలు చేస్తున్నామని మిట్టపల్లి రమేష్ తెలియజేశారు.

# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించిన నక్కా ఆనందబాబు

కొల్లూరు, ఆగస్టు 2 (ప్రభాతవార్త) : కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు శనివారం ప్రారంభించారు. మండల కేంద్రమైన కొల్లూరు ది.ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్



నందు జరిగింది. ఈ సందర్భంగా కొల్లూరు మండల వ్యవసాయ శాఖ అధికారి నరేంద్రబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి రైతుకు ఈ రోజు నుండి 7వేలు రైతు ఖాతాలో జమచేసిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పీఎం కిసాన్ పథకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ ద్వారా ఏటా రైతుకు రూ.20వేలు సాయం అందేలా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఆయన అన్నారు. ఏడాదికి కేంద్రం 6వేలు, రాష్ట్రం 14వేలు మొత్తం 20వేలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. వేమూరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 27,965మందికి రూ.18.95కోట్లు విడుదల చేశామని ఆయన తెలిపారు. ధాన్యం డబ్బులు కోసం ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 48గంటల్లో ధాన్యం డబ్బులు రైతులకు చెల్లిస్తున్నామని ఆయన అన్నారు. ఎప్పుడూ లేని విధంగా 18ఏళ్ళ తర్వాత జులై నెలలో ప్రాజెక్టులు కలకలాడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కొల్లూరు మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్, వంగసామిరెడ్డి, కొల్లూరు మండల తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కె.నరసింహారావు, వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ జి.పూర్ణకుమారి, వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.దేవరాజ్, కొల్లూరు మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు, కె.శ్రీనివాసరావు, వేమూరు ఏవో ప్రేమ్‌సాగర్, కొల్లూరు మండలంలోని కూటమి ప్రభుత్వం నాయకులు, రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం : నాగోతు శౌరయ్య

**నరసరావుపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** రైతులకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. శనివారం మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలిసి వారు 2025-26 ఏడాదికి మొదట విడత అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకంలో చెక్కులను రైతులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాగోతు శౌరయ్య మాట్లాడుతూ గుండ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీ గోపాలకృష్ణ రైతు మిత్రసంఘం సభ్యులకు 80శాత రాయితీతో డ్రోను అందించటం సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ సాగులో డ్రోన్ వంటి అధునాతన టెక్నాలజీ వినియోగించుకోవటం వలన సమయం, కూలీ ఖర్చులు ఎంతో రైతుకు మిగులుతుందన్నారు. ఒక డ్రోన్ ఖరీదు రూ.9,80,000లుఉంటే అందులో రూ.7,84,000లు రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కేవలం ఒక ఎకరం పిచకారీ ఐదు నుండి ఏడు నిమిషాలలో పూర్తి చేస్తుందని, రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలిపారు.కార్యక్రమంలో అధికారులు, రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లను అందజేస్తాం

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** అర్హతే ప్రామాణికంగా కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందజేస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల, పట్టణ పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాయలంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్‌ను రూ.4వేలు పెంచి ఇస్తుందన్నారు. దేశంలో ఎక్కడా ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం లేదన్నారు. ఒక్క ఏపీలో మాత్రమేనాన్నరు. మన పక్కనున్న తెలుగు రాష్ట్రమైన తెలంగాణాలో కూడా పింఛన్‌కింద రూ.2వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. ఆర్థికంగా లోటు ఉన్నప్పటికీ అనుభజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉండడం వల్లే ఇవన్నీ సాధ్యమవుతున్నాయన్నారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందన్నారు. కలాలను, మతాలను రెచ్చగొట్టేవారి మాటలను నమ్మవద్దన్నారు. ప్రజలకు మంచి చేసే నాయకులను మాత్రమే నమ్మాలన్నారు. ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో కుల, మతాల మధ్య, వర్గాల మధ్య చిచ్చుపెట్టాలని కొంత మంది నాయకులు చూస్తున్నారన్నారు. ప్రజలు నిజమైన ప్రజాసేవ చేసే నాయకులు ఎవరో గుర్తించాలన్నారు. పొన్నూరు పట్టణంలో మంజూరైన 119మంది పించన్లను అందజేశారు. పొన్నూరు రూరల్ మండలంలో మంజూరైన 202పించన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, నాయకులు బండ్లమూడి బాబూరావు, బొప్పన బాపనయ్య, లక్ష్మీనారాయణచౌదరి,మహమ్మద్ గౌస్, పఠాన్ అహమ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాను, తోట ప్రసాద్, బొర్రు రామారావు, మాదాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాలన వివరిస్తూ...కష్టాలు తీరుస్తూ

## దిగ్విజంగా సాగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు

**గుంటూరు తూర్పు, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :** గత ఐదేళ్ళ కాలంలో విధ్వంసంగా మారిన రాష్ట్రం అభివృద్ధి వికాసం వైపు పయనిస్తోందని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా యని నగరంలో 12వ డివిజన్ ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తాము ఎన్నిక సమయంలో ఈ ప్రాంతంలో పర్యటించామని, అప్పుడు కనీసం రోడ్లు కూడా లేని పరిస్థితి నెలకొందని తెలిపారు. కేవలం రోడ్లు మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ-4వంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. దీని ద్వారా బంగారు కుటుంబాలను గుర్తించి వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచబోతున్నామని తెలిపారు. అనంతరం స్థానిక ప్రజలతో ఇంటింటికీ వెళ్ళి మాట్లాడారు. ప్రతి ఇంట్లో ఏడాది కాలంలో ఎంత లబ్ధి చేకూరింది? ఏమేమి పథకాలు అమలయ్యాయి? పిల్లల చదువులు ఎలా ఉన్నాయి? వైద్య పరంగా ఎలాంటి సదుపాయాలు అందుతున్నాయి? వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓ మహిళ ఎమ్మెల్యే వద్దకు వచ్చి తమ ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉందని, తమ ఇద్దర బిడ్డలను చదివించుకోలేకోతున్నానన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే నసీర్ వెంటనే స్పందించి ఇల్లు నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆమె పిల్లల చదువులకు అండగా నిలబడతానని భరోసా కల్పించారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం దాదాపుగా నెరవేర్చిందని స్పష్టం చేశారు. గత ఐదేళ్ళ పాలనలో రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన పరిశ్రమలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితో తిరిగి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఐడిసి ఛైర్మన్ డేగల ప్రభాకర్, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ అండ్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి రాజా మాస్టర్, డిప్యూటీ మేయర్ సజీలా, కార్పోరేటర్ షేక్ ఖాజా మొయినుద్దీన్, చిష్టీ, డివిజన్ అధ్యక్షులు సలీం, క్లస్టర్ ఇన్‌చార్జి హఫీజ్, ఎస్ఎస్‌పి జాదా, ముక్రం, రఫీ, అన్వర్, మటన్, రఫీ, బద్రి, లక్ష్మణ్, భాస్కర్, ఆరిఫ్, జ్యోతిబాయ్, ఆలీ, అబుల్ ఫైజ్, ఫహీముల్లా, అఫ్జల్, యాసీన్, అల్తాఫ్, హర్షద్‌బాబు, మహావీర్, వెంకట్, ఫరీద్, చిలక వెంకటస్వామి, నజీర్, సాధిక్, మల్లీ, జానీ, ముజీబ్, రెహమాని, డౌన్ ఇమ్రాన్, బడేసా, హనీఫ్, కాజా, సలీం, షబ్బీర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# పొలంలో అన్నదాతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**తాడేపల్లి,ఆగష్టు 2,ప్రభాతవార్త :** నైరుతీ రుతుపవనాల కారణంగా బలమైన ఈదురు గాలులు,ఉరుములు,మెరుపులతో పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున వ్యవసాయ భూముల్లో ఉన్న రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కెఎల్‌యు వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.రత్నప్రసాద్ సూచించారు.శనివారం తాడేపల్లి మండలంలోని ఇప్పటం గ్రామంలో యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల మరియు బిఏ ఐఏఎస్ ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో పిడుగుల పడే సమయంలో తీసుకోవాలిసన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.పిడుగులు పడే సమయంలో చెట్లు,స్థంభాల క్రింద,నీళ్ళల్లో నిలబడరాదని,విద్యుత్ వైర్లు తెగిపడే ప్రమాదం ఉందని,లోహంతో కూడిన వ్యవసాయ పరికరాలకు దూరంగా ఉండాలని,మొబైల్ ఫోన్లు ఉపయోగించకుండా ప్లగ్ పాయింట్ల నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలను వేరు చేయాలని,సమీపంలోని భవనాల్లోకి వెళ్ళి రక్షణ పొందాలని వ్యవసాయ కళాశాల విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ వివరించారు.పిడుగులు పడే సమయంలో రెండు పాదాల వేళ్ళు మాత్రమే నేలను తాకేలా మోకాళ్ళపై వంగి కూర్చొని కళ్ళు మూసుకొని చేతులను చెవులు కవర్ చేసి తలపై పెట్టుకుంటే కొంత రక్షణ పొందవచ్చని బిఏ ఐఏఎస్ విభాగాధిపతి డాక్టర్ బి.నాగయ్య అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్,అధ్యాపకులు డాక్టర్ కిరణ్,డాక్టర్ వెంకటేశ్వర్లు,వాలంటీర్లను వర్సిటీ ఆచార్య విసి డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్‌రెడ్డి తదితరులు అభినందించారు.



# ఏఐ టూల్స్‌పై పట్టు సాధించండి

-ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు
-వినూత్న పరిష్కారాలు వెతకండి
-జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి
-సృజనాత్మకతకు దక్కిన గౌరవమిది
-మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ డాక్టర్ కొమాండూరి రామాచారి
-సామరస్యాన్ని శాంతిని పెంపొందించాలి
-విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
-ఆవిష్కరణలే భారతదేశ వ్యూహం కావాలి
-నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు

**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** విద్యార్థులందరూ ఏఐ టూల్స్ పై పట్టు సాధించాలని హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు అన్నారు. విద్య, ఉద్యోగం, ఆట, పాట....ఎందులో టాపర్‌గా నిలవాలన్నా మంచి అలవార్టు, చక్కని ప్రణాళిక ఎంతో కీలకమన్నారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే వీటిని ప్రణాళికతో అమలు చేస్తే భవిష్యత్‌లో కోరుకున్న విభాగంలో రాణించడం సులువు అవుతుందన్నారు. విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ఒక్కటే విజయాన్ని అందించలేదన్నారు. ముఖ్యమైన జీవన నైపుణ్యాలను అలవరచ్చుకున్నవారే జీవితంలో రాణించగలరు. మేటి అకడమిక్



పరిజ్ఞానంతో పాటు విశ్వనైపుణ్యాలను సొంతం చేసుకున్నవారు వృత్తి జీవితంలోకి ధైర్యంగా అడుగుపెట్టి రాణించగలరు. జిజ్ఞాస, సమర్థ సమయ పాలన, బుద్ధి స్థిరత్వం, వేగంగా సంగ్రహించుకోగలగడం...ఇలా ఎన్నో అంశాలు విజయాన్ని ప్రభావితం చేస్తాయన్నారు.

**వినూత్న పరిష్కారాలు వెతకండి: డైరెక్టర్ అశోక్ అట్లూరి**

సాంకేతిక పురోగతి నుంచి సామాజిక అసమానత వంటి అనేక గణనీయమైన సవాళ్ళను ప్రపంచం ఎదుర్కొంటోందని హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి పేర్కొన్నారు. వీటిని కరుణ, సానుభూతి, ప్రపంచ పౌరసత్వ భావనతో పరిష్కరించడం రేపటి బాధ్యతాయుతమైన నాయకులుగా యువకుల బాధ్యత అన్నారు. వీటి కోసం వినూత్న పరిష్కారాలు వెతకాలని, స్థిరమైన భవిష్యత్‌కు కృషి చేయాలని కోరారు. విశ్వవిద్యాలయ స్థాయిలో మీరు నేర్చుకున్న విద్యను నీతి సూత్రాలకు అనుగుణంగాను, వృత్తిపరమైన జ్ఞానం నిరంత సమాజ అభివృద్ధిని జీవితకాల బాధ్యతగా విద్యార్థులు తీసుకోవాలన్నారు.

**సృజనాత్మకతకు దక్కిన గౌరవమిది: మ్యూజిక్ గురు**

లిటిల్ మ్యాజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమాండూరి రామాచారి మాట్లాడుతూ విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య సృజనాత్మకతకు పెద్దపీట వేస్తారని తెలిపారు. డాక్టరేట్ తనకు కాదని, ప్రతిభకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని అభిప్రాయపడ్డారు. యువత కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలని సూచించారు. తలుచుకొంటే ఏదైనా సాధ్యమేనన్నారు. విలువలతో కూడిన విద్య జీవితాన్ని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని చెప్పారు. దేశానికి నైపుణ్యం ఉన్న యువత అవసరం ఎంతో ఉందని, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు.

**సామరస్యాన్ని, శాంతిని పెంపొందించాలి: డాక్టర్ లావు రత్తయ్య**

విద్యార్థులందరిలో సామరస్యం, శాంతి పెంపొందించాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. ప్రపంచం వైపు చూస్తే, సయోధ్యకంటే సంఘర్షణ, సామరస్యత కన్నా విభేదాలు, శాంతికన్నా కలహాలు కనిపిస్తున్నాయన్నారు. దేశాధినేతల మధ్య సహకారం తగ్గిపోవడం, సరస్పర నిందారోపణలు, ప్రాంతీయ స్థాయిలోనూ అసహనాలను పెంచుతున్నాయన్నారు. ఈ పరిస్థితుల మధ్య మళ్ళీ ఒక గాంధీ, ఒక బుద్ధుడు పుడితే ఎంతో మంచిదో అనిపిస్తోందన్నారు. మానవత్వాన్ని గుర్తు చేస్తూ, శాంతిన వ్యాప్తి చేస్తూ, మానవాళిని మళ్ళీ సద్గతికి నడిపించగల వారు కావాలని పిలుపునిచ్చారు. వేదాలు కూడా ఓం శాంతి: శాంతి: శాంతి: అంటూ ప్రారంభమవుతాయని, శాంతే మన అభివృద్ధికి మూలస్తంబమన్నారు. ఇప్పుడు ప్రపంచానికి మీరు అవసరమని, మీ రంగం ఏదైనా కావచ్చు. మీరు చేసే మొదటి పని మీ ఇంట్లో పరిసరాల్లో కార్యాలయాల్లో సామరస్యాన్ని, శాంతిని పెంపొందించాలి. అదే నిజమైన మార్పునకు ప్రారంభమన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతూ, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతుంది. మనం అంతగా స్వదేశీ ఉత్పత్తులను రూపొందించడంలో ఇప్పటికీ వెనకబడేలా ఉన్నాం. కొత్త ఆవిష్కరణలు, సేవలు మాత్రమే కాదు, అవి సమాజానికి అందుబాటులో ఉండేలా చేయడం కూడా మీ బాధ్యత కూడా మీదేనన్నారు. ఈ స్నాతకోత్సవం...మీరు మార్పుకు పలికే సందర్భం కావాలన్నారు.

**ఆవిష్కరణలే భారతదేశ వ్యూహం కావాలి: శ్రీకృష్ణదేవరాయలు**

ఆవిష్కరణలే భారతదేశ అభివృద్ధి వ్యూహం కావాలని విజ్ఞాన్స్ విద్యా సంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ మేకిన్ ఇండియా మాత్రమే కాదు, ఇన్వెంట్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా, లీడ్ ఫ్రమ్ ఇండియా కూడా కావాలని పిలుపునిచ్చారు. భారత భవిష్యత్తు అనేది....విభిన్న రంగాలలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంపై, విజ్ఞానాన్ని వ్యవస్థగా మారుస్తూ, ఆలోచనలను ప్రభావంగా మలచడంపై ఆధారపడి ఉందన్నారు. దేశంలోని యువతకు ఆలోచన ఉంది, పరిశోధన ఉంది, పట్టుదల కూడా ఉందన్నారు. అయితే, ఇప్పుడు మనకు అవసరమైనవి ఏంటంటే....రిస్క్ తీసుకునే ధైర్యాన్ని ప్రోత్సహించే వాతావరణ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లను ప్రోత్సహించే సంస్కృతి, ఆలోచనలను ఉత్పత్తులుగా మార్చే వ్యవస్థ, ఉత్పత్తులను ప్రపంచ స్థాయి పరిష్కారాలుగా అభివృద్ధి చేసే దృష్టికోణం కావాలన్నారు. ఇంజనీర్లు అందరూ యంత్రాలను, చిప్‌లు, రోబోట్లు తయారుచేయాలని, మేనేజ్‌మెంట్ విద్యార్థులందరూ సప్లై చైన్స్, దేశీయ ఉత్పత్తులను ప్రపంచానికి తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. భారతదేశానికి ప్రపంచ వేదికగా అత్యుత్తమ అవకాశాలున్నాయన్నారు. ఈ శతాబ్దాన్ని నిర్ణయించే రంగాల్లో భారతదేశం ముందుండేలా చూడాల్సిన బాధ్యత ఇప్పుడు మీదేనని వెల్లడించారు. షేక్ సిరాజ్, ప్రభాత్‌కుమార్ రాజ్, ఆండ్రూ బ్లేజ్‌పిట్ట, హరిప్రియ నర్రా, గురజాపులఖితచువ్య, చిలుకూరి విజయ్‌రామిరెడ్డి, కె.నోకేష్, బీ.సంకీర్తనరెడ్డిలకు బంగారు పతకాలను అందజేశారు.

# అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ చెక్కులు పంపిణీ

**నరసరావుపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు రైతులకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ చెక్కులను పంపిణి చేసారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి వారు మాట్లాడారు. నియోజకవర్గంలో రైతుల ఖాతాల్లో మొత్తం రూ.14.30 కోట్ల నిధులు జమ చేయటం జరిగిందన్నారు. రైతులు బాగుంటేనేఅన్ని వర్గాల ప్రజలు బాగుంటారని నమ్మిన ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంగా ఎమ్మెల్యే



పేర్కొన్నారు. ఇచ్చిన హామీలలో సూపర్‌సిక్స్ పథకాల అమలు గురించి ప్రభుత్వం అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నవాటిని ఖచ్చితంగా ప్రజలకు అందించే కార్యక్రమం చేస్తుందన్నారు. రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయటం జరుగుతుందన్నారు. కేంద్ర అందిస్తున్న సహాయంతో ఒక్కో రైతుకు రూ.7000లు ఇవ్వటం చేసామన్నారు. రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయటం ఈ పథకం లక్ష్యంగా పేర్కొన్నారు. నియోజకవర్గంలో 20,425 మంది రైతులు లబ్ది పొందటం జరిగిందన్నారు. ఏడాది కాలంలో మూడు విడతలుగా రూ.20,000 ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ కేసును చేధించిన పోలీసులు

-సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని గంటల వ్యవధిలోనే కిడ్నాప్ కు గురైన బాలుడిని తల్లి చెంతకు చేర్చిన రేపల్లె పోలీసులు
-17 గంటల్లోనే బాలుడు ఆచూకీ కనుగొన్న పోలీసులు
-బాలుడిని కిడ్నాప్ చేసిన నిందితుడు అరెస్టు

**బాపట్ల, ఆగస్టు2, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్‌కు గురైన 4 సంవత్సరాల బాలుడి కేసును పోలీసులు చేదించారు. కిడ్నాప్‌కు గురైన బాలుడిని సురక్షితంగా తల్లి చెంతకు చేర్చినారు. కిడ్నాప్ కేసుకు సంబంధించిన వివరాలను రేపల్లె పోలీస్ స్టేషన్ లో






నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలో నివాసముండే ఉప్పల శ్రీలక్ష్మి,ప్రసాద్‌తో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి 4 సంవతరాల బాను సిద్దార్ధ అనే కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు వచ్చి గత కొంతకాలంగా వేరువేరుగా ఉంటున్నారు. వీరి కుమారుడు భాను సిద్దార్ధ స్థానికంగా ఉన్న భాష్యం స్కూల్లో ఎల్‌కేజి చదువుకుంటూ తల్లివద్దే ఉంటున్నాడు. భర్త నుండి వేరుగా ఉంటున్న శ్రీలక్ష్మిని తనతో ఉండవలసిందిగా ముద్దాయి చరణ్ పలుమార్లు వేధిస్తుండగా, ఆమె దానికి నిరాకరించడంతో శుక్రవారం సాయంత్రం స్కూల్ నుండి వస్తున్న ఆమె కుమారుడిని బలవంతంగా ఆటోలో నుండి కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినాడు. శ్రీలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు కిడ్నాప్ కేసును నమోదు చేసి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ కు సమాచారాన్ని తెలియపరిచి వారి ఆదేశాల మేరకు దర్యాప్తు ప్రారంభించారు. 4 సంవత్సరాల బాలుడి కిడ్నాప్ ఘటనని సవాలుగా తీసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తక్షణమే రేపల్లె డిఎస్పి ఏ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జునరావు వేమూరు సిఐ ఆంజనేయులు, రేపల్లె ఎస్సై రాజశేఖర్, కొల్లూరు ఎస్సై అమర్ వర్ధన్ ల సారధ్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినారు. నాలుగు ప్రత్యేక బృందాలతో సాంకేతిక బృందాన్ని అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు దర్యాప్తును పరిశీలిస్తూ వారికి సరైన సలహాలు సూచనలు ఇస్తూ బాపట్ల జిల్లా ఐటీ కోర్ బృందం ఎస్సై నాయబ్ రసూల్ వారి సిబ్బంది ఇచ్చిన సమాచారం ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, సీసీ కెమెరాలు పరిశీలించి నిందితుడు విజయవాడ వైపు వెళ్లినట్లు గుర్తించి, విజయవాడ వైపు నుండి హైదరాబాదు వైపు నిందితుడు వెళ్ళటం, తిరిగి విజయవాడకు రావటం వంటి కదలికలను పరిశీలిస్తూ విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ లో బాలుడిని కిడ్నాప్ చేసిన నిందితుడిని అరెస్టు చేసి, కిడ్నాప్ కు గురికాబడిన బాలుడిని రక్షించారు. కిడ్నాప్ కేసును గంటల వ్యవధిలోనే చేదించి బాలుడిని క్షేమంగా తల్లి చెంతకు చేర్చిన రేపల్లె డిఎస్పి సారధ్యంలోని ప్రత్యేక బృందాలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అభినందించారు.

# అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త : అన్నదాత సుఖీభవ పథకాన్ని స్థానిక మార్కెట్‌యార్డులో శనివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. సూపర్ సిక్స్ హామీలలో మరో పథకాన్ని విజయవంతంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రైతన్నలకు మేలు చేసేది కూటమి ప్రభుత్వం మాత్రమేనన్నారు. అదే విధంగా మార్కెట్‌యార్డులో నల్ల బెర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దీంతో పాటు నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన గోపాలకృష్ణ రైతు మిత్ర సంఘానికి సబ్సిడీపై డ్రోన్‌ను అందజేశారు. ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేలు ఇస్తామన్నారు. దీంతో పాటు ఉచిత బస్సు కార్యక్రమాన్ని ఆగస్టు 15వతేదీ నుండి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని ఈ



సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగోతు శౌరయ్య, సయ్యద్ పెద్ద కరిముల్లా పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేసిన మంచి ప్రజలకు చెప్పండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల, ఆగస్టు2, ప్రభాతవార్త:** గ్రామ, మండల స్థాయి నాయకత్వం పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసి, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్ని వర్గాలవారికి అందితే ఏ ఎన్నికలలోకైనా తెలుగుదేశం పార్టీ గెలుపు ఏకపక్షమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి స్పష్టం చేశారు. వైసిపి సానుభూతిపరులు ఇళ్లకు వెళ్లి, అర్హులైనవారికి పథకాలు అందిస్తే వారు కూడా ఆలోచన చేస్తారని, తమ భవిష్యత్, రాష్ట్రం గురించి ఆలోచించేవారిలో తప్పక మార్పు వస్తుందని ఆయన తెలిపారు. సుపరిపానలనతో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో బాగంగా మండలంలోని సంకురాత్రిపాడు, గొరిజవోలు గ్రామాలలో ప్రత్తిపాటి శనివారం పర్యటించారు. ఈ సందర్బంగా సంకురాత్రిపాడు పాఠశాలలో ప్రత్తిపాటి మొక్కలు నాటారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సామాజిక ఫించన్లు పంపిణీ చేసి ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. చేసిన, చేయబోతున్న అభివృద్ధి, జరుగుతున్న మంచి గురించి ప్రజలకు చెప్పుకోలేకనే గత ఎన్నికలలో టిడిపి ఓడిపోయిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు మంచి చేయడంతోపాటు వారి మనసులు గెలిచేలా ప్రచారం కూడా చేయాలని ప్రత్తిపాటి పార్టీ శ్రేణులకు సూచించారు. 2014-19లో రాష్ట్ర వ్యాప్తంగా పథకాలు, అభివృద్ధి ఎవరూ చేయనంతగా చేసికూడా,



ప్రజలను మనవైపు తిప్పుకోవడంలో విఫలమయ్యామంటే, ఎక్కడ లోపం ఉందో అందరూ ఆలోచించాలని అన్నారు. గ్రామ నాయకులు అభిప్రాయ భేదాలతో పార్టీకి పడే ఓట్లను పోగొట్టవద్దని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు అనుభవం, ఆయన పనితీరు వల్లే రాష్ట్రం ఏడాదిలోనే గాడినపడిందని అన్నారు. జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం సరిచేయడం చంద్రబాబుకు తప్ప మరెవరికి సాధ్యం కాదని అన్నారు.

**1వ తేది ఒక్కరోజునే రూ 10 కోట్లకు పైగా ఫించన్లు అందించాం - నేడు రూ 15 కోట్లకు పైగా అన్నదాత సుఖీభవ సాయం అందిస్తున్నాం**

సంకురాత్రిపాడు గ్రామంలో 800 ఇళ్లు ఉంటే, 577 ఇళ్లలోని వారికి ఫించన్లు వస్తున్నాయని, రూ 23.60లక్షలు వారికి అందుతున్నాయని ప్రత్తిపాటి ఈ సందర్బంగా చెప్పారు. రాష్ట్రంలో 64లక్షల మందికి ఫించన్లు అందుతున్నాయని అన్నారు. 1వతేదిన ఒక్కరోజే నియోజకవర్గంలో రూ 10కోట్లకు పైగా ఎన్టీఆర్ సామాజిక ఫించన్లు అందచేయడం జరిగిందన్నారు. నేడు అన్నదాత సుఖీభవ పథకం కింద నియోజకవర్గంలో 22 వేలకు పైగా రైతాంగానికి రూ 15 కోట్లకు పైగా ఆర్ధిక సాయం అందనున్నదని ప్రత్తిపాటి వివరించారు. తల్లికి వందనం సాయం కింద నియోజకవర్గంలో దాదాపు రూ 30 కోట్లు అందించడం జరిగిందని అన్నారు. ఉచిత గ్యాస్, ఉచిత బస్‌ప్రయాణం, నిరుద్యోగ భృతి, రేషన్ పంపిణీ, ఉచిత ఇంటిస్థలాలు, ఇళ్ల నిర్మాణం, కొన్ని వర్గాలకు ఉచిత విద్యుత్, రైతులకు సబ్సిడిపై విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు అందించడం వంటి మరెన్నో పథకాలతో చంద్రబాబు ప్రభుత్వం సంక్షేమం అమలులో దేశానికే దిక్సూచిగా నిలిచిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, వైస్ ఛైర్మన్ పిల్లి కోటి, మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, నాదెండ్ల సొసైటీ ఛైర్మన్ నల్లమొతు హరిబాబు, టిడిపి నాయకులు ఆరె వెంకటేశ్వర్లు, యం సాంబశివరావు, యం పోతురాజు, పి మస్తాన్‌రావు, గుర్రం స్వాములు, వేముల నాగేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరు జైలులో సదుపాయాలు కల్పిస్తాం : మేయర్ రవీంద్ర

గుంటూరు తూర్పు, ఆగస్టు 2 (ప్రభాతవార్త) : జిల్లా జైలులో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం మేయర్‌ను జైలు సూపరింటెండెంట్ ఏ.బి.కాంతరాజు కలిశారు. ఈ సందర్భంగా



జైలు సూపరింటెండెంట్ మాట్లాడుతూ 1920లో అప్పటి అవసరాలకు తగ్గట్టుగా నిర్మించారన్నారు. ప్రస్తుతం సబ్‌జైలు నందు అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా డ్రైనేజీ సమస్య త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. వర్షాకాలంలో ఈ సమస్య మరీ తీవ్రంగా ఉంటుందని, దాని వలన జైల సిబ్బంది అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. సదరు జైలు నందు ఆధునిక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ డ్రైన్ బ్లాకేజీలను తొలగించామని, మెరుగైన త్రాగునీటి సరఫరా చేయాలన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జిల్లా జైలు నందు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, సదరు పనుల నిర్వహణ కోసం అధికారులను కేటాయించి పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# పకడ్బందీగా ఉపాధిహామీ పనులు నిర్వహించాలి : డ్వామా పీడీ శివ శంకర్

**కాకుమాను ఆగస్టు 2,(ప్రభాతవార్త):** కూలీలకు ఉపాధి హామీ ద్వారా పనులు కల్పించడమే కాకుండా గ్రామాల్లో రైతులకు మినీ గోకులం సదుపాయాలను కల్పించడం జరిగిందని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శివ శంకర్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శనివారం 18వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికలో పాల్గొన్న డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లా డుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పనుల్లో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పథకం ద్వారా మంజూరు చేసిన పనులను పటిష్టంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. 202425 ఏప్రిల్ నుంచి 25 26 మర్చి నెల వరకు జరిగిన పనులను సోషల్ ఆడిట్ సిబ్బంది ద్వారా పరిశీలించామని పేర్కొన్నారు. ఆ నివేదికలను బహిరంగ సమావేశం ద్వారా తెలియజేయడం



జరిగిం దన్నారు. ఈ పనుల్లో ఏవైనా తేడాలు జరిగి ఉంటే ఆ సొమ్మును రికవరీ చేయడమే కాకుండా అందుకు సంబంధించిన సిబ్బం దిపై చర్యలు ఉంటాయని తెలిపారు. కాకుమాను మండలంలో రూ.4.70కోట్ల పనులకు గాను ఈ సోషల్ ఆడిట్ను నిర్వహించడం జరిగిందన్నారు. అందులో రోడ్లు, మినీ గోకులాలు, పంట కాలువలా పూడిక తీత పనులు చేయడం జరిగినది. అన్ని గ్రామ పంచా యితీల ఉపాధి పనుల నివేదికలను క్షుణ్ణం గా పరిశీలించారు. ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, జడ్పీటీసీ షేక్ గుల్జార్ బేగం,ఎంపీడీఓ కే. యుగ కీర్తి, డ్వామా, త్రి శ్యామలదేవి విజిలెన్స్ అధికారి హనుమంతరావు, సోషల్ ఆడిట్ పి ఎం ఈశ్వరవు, ఎస్ ఆర్ పి ఆవులయ్య, అంబుడ్యాస్ పర్సన్ఎంఎస్ కౌముది, పీఆర్ ఎఇరవీంద్ర రెడ్డి, ఏపీఓలు సుభాషిని,సింగారావు , ప్రజా ప్రతినిధులు, ఎఫ్ ఎ, టి ఎ, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,వెల్ఫేర్ అసిస్టెంట్లు, సోషల్ ఆడిట్ డిఆర్పీస్, వి. ఎస్. ఏ లు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

**నరసరావుపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండలంలోని పెద్ద తురకపాలెం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో నూతనంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్ధాపన చేసారు. గ్రామంలోని స్ధానికులతో ఎమ్మెల్యే మాట్లాడారు. గామీణాభివృద్ధి కోసంఎన్ఆర్ఈజీఎస్ నిధులను సద్వినియోగం చేయటం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణంతో పెద్ద తురుక పాలెంలో మెరుగైన రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. పల్లెలో మౌళికవసతులు



కల్పించటం ద్వారా వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు పార్టీ నాయకులు , కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ప్రత్యేక పూజలు...**

మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఆలయ పునర్ నిర్మాణ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దాతలు, భక్తుల సహకారంతో ఈ కార్యక్రమం వేగంగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# వైఎస్‌జగన్ పర్యటనలు అడ్డుకోవడం అవివేకం

## దేవినేని అవినాష్, డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రైతులు, బాధితుల కొరకు చేస్తున్న పర్యటనలను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు వారి అవివేకానికి నిదర్శనమని వైకాపా నాయకులు దేవినేని అవినాష్, సత్తెనపల్లి



నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డిలు అన్నారు. శనివారం స్ధానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరైన అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబునాయుడు, లోకేష్, పవన్‌కళ్యాణ్‌లు ఎన్నో పర్యటనలు చేశారని, వారిని ఎక్కడా అడ్డుకోలేదన్నారు. అయితే ఇందుకు పూర్తి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలపై రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తుందన్నారు. ఆం క్షలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ఏడాదిన్నర కాలంలో కూటమి పాలన పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందన్నారు. ఎవరిపై ఎందుకు కేసు పెడుతున్నారో కనీస ఆలోచన లేకుండా ఇటువంటివి పోలీసులు పెట్టడం అన్యాయంగా ఉందని, ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని దేవినేని అవినాష్, డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డిలు అన్నారు.

# టిడ్కో లబ్ధిదారులకు కమిషనర్ హెచ్చరిక

గుంటూరు తూర్పు, ఆగస్టు 2 (ప్రభాతవార్త) : జీఎంసీ పరిధిలోని టిడ్కో ఇళ్ళు లబ్ధిదారులకు కమీషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరిక జారీ చేశారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వారు ఈనెల 20లోపు కేటాయించిన ఇళ్ళలో నివాసం ఉండాలని, లేకుంటే కేటాయింపు రద్దు చేస్తామని శనివారం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని అడవితక్కెళ్ళపాడు, వెంగళాయ పాలెంలో 7472టిడ్కో ప్లాట్లకు గాను 5052 ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరిగిందని, వాటిలో కేవలం



1565ప్లాట్లలోని నివాసం ఉంటున్నారన్నారు. లబ్ధిదారులు తమకు కేటాయించిన ప్లాట్లలో తాము నివాసం ఉండకుండా ఇతరులకు అద్దెకు ఇస్తున్నారని, అద్దెకు ఉంటున్న వారు అసాంఘీక కార్యక్రమాలు చేస్తూ చుట్టుపక్కల నివాసితులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు స్ధానికులు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. అటువంటి ప్లాట్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రిజిస్ట్రేషన్ జరిగిన ప్లాట్ల లబ్ధిదారులు తప్పని సరిగా కేటాయించిన ప్లాట్లలో నివాసం ఉండాలన్నారు.

# చంద్రబాబు మోసాలను ఎండగడదాం

## వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** అలవికానీ హామీలను ఇచ్చి, వాటిని అమలు చేయలేని చంద్రబాబునాయుడు మోసాలను ప్రజల్లో ఎండగడదామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల



పరిధిలోని ఆరెమండ, తాళ్ళపాలెం గ్రామాల్లో జరిగిన బాబూ షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక్కొక్క ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా లక్షల్లో నగదు వస్తుందని నిమ్మించారని గుర్తు చేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన బాబు ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు యువతకు 20లక్షల ఉపాధి అవకాశాలు, లేకపోతే నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి, స్కూల్‌లకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు, ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు, ప్రతి మహిళలకు నెలకు రూ.15వందలు ఈ విధంగా ఎన్నో పథకాల ను హామీ ఇచ్చారన్నారు. బాబు పథకాల హామీలను నమ్మి ఓట్లేసిన ప్రజలకు మొండిచేయి దక్కిందన్నారు. చంద్రబాబు ఎప్పుడే తాను చెప్పిన పథకాలను అమలు చేయరన్నారు. చంద్రబాబు ఎప్పుడూ నిజాలు చెప్పడన్నారు. ప్రజలు కూడా గ్రహించాలని, ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సుపరి పాలన అందించడంతోపాటు పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పథకాలను వర్తింప చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అర్హతే ప్రాతిపదికగా పథకాలు అమలు చేసిన ఘనత జగన్‌ది అయితే, ఇచ్చిన హామీలను ఎగొట్టే స్వభావం కల వ్యక్తి చంద్రబాబు నాయుడన్నారు. బాబు మోసాలకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చుండూరు వీరయ్య, చింతలపూడి మురళీకృష్ణ, ఆకుల వెంకటేశ్వరావు, మరియరాణి, లంకపోతుపిచ్చిరెడ్డి, అంబటి వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు, ఈశ్వరయ్య, చిర్రా అక్కిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో గంజాయి విక్రయాలను అరికట్టండి : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**రొంపిచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో గంజాయి విక్రయాలను అరికట్టాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్, మత్తు పదార్థాలు యువతను దారుణంగా చెడు మార్గంలోకి నెట్టి వేస్తున్నాయన్నారు. వసతి గృహాలలో కనీస మౌలిక వసతులు లేకపోవడంపై జిల్లా అధికారులకు తెలియజేశామన్నారు. పేద విద్యార్థులు చదువుకునేందుకు త్రాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, స్వీపర్లను ఏర్పాటు చేయాలన్నారు. పురుగులు పట్టిన బియ్యంతో అన్నం వండుతున్నారని సక్రమంగా లేని కూరగాయలతో కూరలు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో కొందరు యువకులు గంజాయి సేవించి దాడులకు తెగ పడుతున్నారని తెలిపారు. ఇటీవల హాస్టల్స్‌లోకి వెళ్ళి చిన్నారులపై దాడులు చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా ప్రకాష్‌నగర్‌లో గంజాయి సేవించి మత్తులో వాహనాలపైకి, ప్రజలపైకి కారును పోనిచ్చారని తెలియజేశారు. పట్టణంలో ఇష్టానుసారంగా గంజాయి వంటివి దొరకడం వలనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని వివరించారు. రాష్ట్రంలో వై.ఎస్.జగన్ పర్యటనను అడ్డుకోవడానికి రోడ్లపైకి గుంతలు తవ్వి వాహనాలను రానివ్వడం లేదని, దానిపై ఉన్న శ్రద్ధ ఇటువంటి దారుణాలను అరికట్టడంపై పోలీసులు పెట్టాలని జిల్లా వైకాపా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

3-8Pg5_3-8Pg5.qxd 8/2/2025 11:27 PM Page 1



# ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు



## పనిమనిషిపై అత్యాచారం కేసు

### తనకు తక్కువ శిక్ష వేయాలంటూ కోర్టులో ఏడ్చేసిన రేవణ్ణ

### 14 నెలలుగా జైల్లో ఉన్న మాజీ ఎంపి

**బెంగళూరు,ఆగస్టు 2:** లైంగిక దాడి కేసులో మాజీ ఎంపీ, హెచ్‌డీ దేవేగౌడ మనుమడు ప్రజ్వల్ రేవణ్ణకు కోర్టు జైలు శిక్షఖరారు చేసింది. ఆయనకు జీవితై ఖైదు విధిస్తూ తీర్పును వెలువరించింది. ఓ తనపై అత్యాచారం చేసి బెదిరింపులకు పాల్పడినట్లు మహిళ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రజ్వల్ రేవణ్ణను ప్రత్యేక కోర్టు దోషిగా తేల్చింది. శనివారం ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్ రేవణ్ణపై నాలుగు అత్యాచార కేసులు ఉన్నాయి. ఈ కేసులో ప్రజ్వల్ ఇప్పటికే 14 నెలలుగా జైలు జీవితం గడిపారు. మైసూర్‌లోని కేఆర్‌ఎస్ నగర్‌కు చెందిన పని మనిషిపై అత్యాచారం కేసులో ప్రజ్వల్‌ను దోషిగా తేలుస్తూ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సంతోష్ గజానన్ భట్ తీర్పును వెలువరించారు. ప్రభుత్వం తరఫున న్యాయవాది జగదీష్ వాదనలు వినిపించారు. ప్రజ్వల్ చర్య నీచమైందని, జీవనోపాధి కోసం పని కోసం వచ్చిన చదువు రానివారిపై దారుణ చర్యకు పాల్పడ్డాడని, వీడియోలు చిత్రీకరించడం బాధితురాలిని మానసికంగా కూడా హింసించడమేనని,ఓ దశలో బాధితురాలు ఆత్మహత్యకు ప్రయత్నించిందని కోర్టుకు తెలిపారు. ప్రజ్వల్‌పై మరో మూడు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వాదనలు వినిపించారు. ప్రజ్వల్ రాజకీయాల్లోకి కేవలం డబ్బు కోసమే రాలేదని, ప్రజ్వల్ ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు వీడియోలు దురుద్దేశంతో లీక్ చేశారని, అతని రాజకీయ భవిష్యత్‌ను నాశనం చేసేందుకు ఈ చర్యకు పాల్పడ్డారంటూ వాదనలు వినిపించారు. ప్రజ్వల్ ఏడాది జైలులో ఉన్నాడని, ఈ కేసుతో అతనికి తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు.

అత్యాచారం కేసులో మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ మనవడు.. హసన్ నియోజకవర్గానికి చెందిన జనతాదళ్ పార్టీ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో శిక్షకు సంబంధించిన తుది తీర్పును కోర్టు నేడు వెల్లడించనుంది. ఈ నేపథ్యంలో ప్రజ్వల్ తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని వేడుకుంటూ ఆయన ముందు బిగ్గరగా ఏడ్చినట్లు తెలిసింది. హసన్ జిల్లాలోని హూలే నరసిర పురలోని గన్నికాడ ఫామ్‌హౌస్‌లో పనిచేస్తున్న 48ఏండ్ల పనిమనిషిపై రేవణ్ణ కొవిడ్ సమయంలో 2021లో రెండుసార్లు లైంగిక దాడి చేశారు. అంతేకాక ఆ దారుణాన్ని మొబైల్ ఫోన్ లో రికార్డు చేశాడు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. రేవణ్ణ 2024 లోక్‌సభ ఎన్నికల్లో హసన్ నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఆయన తరఫున ప్రధాని నరేంద్రమోదీ కూడా ప్రచారం నిర్వహించారు. అదే సమయంలో మహిళలపై ప్రజ్వల్ సాగించిన లైంగిక దాడులకు సంబంధించిన వీడియోలు బయటకు రావడం, విస్తృతంగా ప్రచారం కావడం కర్ణాటకతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దీంతో రేవణ్ణపై లైంగిక దాడి, లైంగిక వేధింపులు తదితర నాలుగు వేర్వేరు కేసులను సిట్ నమోదు చేసింది. అప్పటికే ఆయన జర్మనీకి పారిపోయారు. జర్మనీ నుంచి వచ్చిన ఆయనను గత ఏడాది మే 31న అరెస్ట్ చేయడంతో గత 14 నెలలుగా ఆయన జైలులోనే ఉన్నారు. విచారణలో ఫోరెన్సిక్ నివేదికలు కూడా ఆ వీడియోలో ఉన్నది ప్రజ్వలే అని నిర్ధారించాయి. హసన్ ఎంపీ సీట్‌ను నిలబెట్టుకోవడంలో విఫలమైన రేవణ్ణను తర్వాత పార్టీ నుంచి సస్పెండ్‌చేశారు. పనిమనిషిపై అత్యాచార ఘటనేకాదు, ఆయనపై అశ్లీల వీడియోల కేసులు నమోదు అయ్యాయి. హసన్‌లోని అతని ఫామ్ హౌస్‌నుంచి 2,900 వీడియోలు ఉన్న పెన్‌డ్రైవ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ఆయనపై మూడు కేసులు నమోదయ్యాయి.

# 19వ పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని మోడీ



## 9.7 కోట్ల మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ

**వారణాసి,ఆగస్టు 2:** దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు ప్రధాని నరేంద్ర మోడీ శుభవార్త అందించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో భాగంగా 20వ విడత ఆర్థిక సాయాన్ని శనివారం విడుదల చేశారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని, వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో బటన్ నొక్కి నిధులను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడతలో భాగంగా సుమారు 9.7 కోట్ల మంది అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,500 కోట్లు జమ అయ్యాయి. రైతులకు పంట పెట్టుబడి ఖర్చుల భారాన్ని తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏటా రూ.6,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఈ మొత్తాన్ని మూడు సమాన వాయిదాల్లో, అంటే ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ.2,000 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. తాజా విడుదలతో అన్నదాతలకు వ్యవసాయ పనుల కోసం కీలకమైన పెట్టుబడి సాయం అంది నట్లయింది. ఈ పథకం కింద 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదల చేసింది. ఆ సమయంలో బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్లకు పైగా సాయాన్ని అందించింది. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 19 విడతల్లో సుమారు 11 కోట్ల మంది రైతులకు రూ.3.46 లక్షల కోట్లకు పైగా ఆర్థిక చేయూత లభించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్ల సహారకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. మోడీ మాట్లాడుతూ, మీరు దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు. మీ సంక్షేమం కోసం మేం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామన్నారు. రైతులకు నగదు విడుదల చేసిన సందర్భంగా మరో పథకం గురించి కూడా మోడీప్రస్తావించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన. ఈ పథకం ద్వారా పంటకు నష్టం జరిగితే బీమా సంస్థ పరిహారం ఇస్తుందని గుర్తు చేశారు. ఈ స్కీం ద్వారా ఇప్పటివరకు రైతులకు రూ.1.75 లక్షల కోట్లకు పైగా విలువైన క్లెయిమ్‌లు ఇచ్చినట్లు ప్రస్తావించారు. పంట బీమా తీసుకోని వారు వెంటనే తీసుకోవాలన్నారు.

## విచారించేందుకు జైలుకు వస్తే.. దుస్తులిప్పేసి యూన్ సుక్ నిరసన




**సియోల్, ఆగస్టు 2:** అనూహ్యంగా ఎమర్జెన్సీ ప్రకటించి దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ జైలు పాలయ్యారు. ఆయనపై పలు కేసులు నమోదవగా అధికారులు దర్యాప్తు చేపట్టారు. అయితే, ఈ కేసులకు సంబంధించి విచారణకు హాజరయ్యేందుకు ఆయన నిరాకరిస్తూనే ఉన్నారు. తాజాగా ఆయనను ప్రశ్నించేందుకు అధికారులు మరోసారి జైలుకు రాగా వారి ముందు దుస్తులు విప్పేసి అర్ధనగ్నంగా నేలపై పడుకున్నారు. ఎమర్జెన్సీ వివాదంతో ఈ యేడాది ఏప్రిల్‌లో యూన్ సుక్ యోల్ అభిశంసనకు గురై పదవి నుంచి దిగిపోయిన సంగతి తెలిసిందే. అనంతరం ఆయనపై పలు అవినీతి కేసులు నమోదయ్యాయి. దీంతో గత నెల ఆయనను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆయన సియోల్‌లోని ఓ జైలులో ఉన్నారు. అవినీతి కేసుల్లో ఆయనను విచారించాలని కొత్త అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ ఆదేశించారు. ఈ క్రమంలోనే ప్రత్యేక అధికారుల బృందం కోర్టు నుంచి డిటెన్షన్ వారెంట్ తీసుకొని జైలుకు చేరుకుంది. విచారణకు స్వచ్ఛందంగా రాకపోతే బలవంతంగానైనా ఆయనను డిటెన్షన్ సెంటర్‌కు తీసుకెళ్లేందుకు న్యాయస్థానం నుంచి అధికారులు అనుమతి తీసుకున్నారు. అయినప్పటికీ విచారణకు హాజరయ్యేందుకు ఆయన నిరాకరించారు. అధికారులు రాగానే మాజీ అధ్యక్షుడు జైలు యూనిఫామ్ తొలిగించి అర్ధనగ్నంగా నేలపై పడుకొని నిరసన తెలిపారు. దీంతో చేసేదేంలేక,అధికారులు అక్కడినుంచి వెనుదిరిగారు.

# అమర్‌నాథ్ యాత్రకు బ్రేక్




**జమ్ము, ఆగస్టు 2:** రుతుపవనాల ప్రభావంతో దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌లోనూ కుండపోత వర్షాలతో పలు నదులు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీనితో ఎంతో కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహిస్తున్న అమర్‌నాథ్‌యాత్రకు తాత్కాలిక బ్రేక్‌లు పడక తప్పడంలేదు. ఈ వర్షాలకు అమర్‌నాథ్ యాత్రకు మళ్లీ తాత్కాలిక బ్రేక్ పడింది. కశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను ఆగస్టు 3 వరకూ నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురి ప్రకటించారు. పహల్గాం, బల్తాల్‌ఉంగా భక్తులను అనుమతించట్లేదని వెల్లడించారు. భారీవర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారికి నిర్వహణ అవసరంకావడంతో ఆ మార్గాన్ని మూసివేసినట్లు అధికారులు తెలిపారు.

## ఆమె ఓ మెషీన్‌గన్.. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీపై ట్రంప్ ప్రశంసలు



**వాషింగ్టన్, ఆగస్టు 2:** వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసలు కురిపించారు. న్యూస్‌మాక్స్‌లో రాబ్ ఫిన్నెర్టీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ అమెరికాకు అధ్యక్షుడిగా సేవలు అందించిన అందరూ అధ్యక్షుల్లో తనకు మాత్రమే అద్భుతమైన, ఉత్తమ ప్రెస్ సెక్రటరీ ఉందని అన్నారు. కరోలిన్ లీవిట్ మెషీన్‌గన్‌లా పని చేస్తూ తన విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తోందన్నారు. అందం, హుందాతనంతో ప్రజల్లో ఓ స్టార్‌గా మారిపోయిందని పేర్కొ న్నారు. కరోలిన్ మాట్లాడేటప్పుడు ఆమె పెదాల కదలిక చాలా అందంగా ఉంటుందని పొడిగారు. అదే ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామాపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. 2016 ఎన్నికల్లో తాను విజయం సాధించిన తర్వాత తన పాలనను నియంత్రించేందుకు ఒబామా సన్నిహిత వర్గాలు అసత్య ప్రచారం చేశాయని మండిపడ్డారు. ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుందంటూ తప్పుడు వాదన తెచ్చారని ఆరోపించారు. దీనికి ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. మరోవైపు కరోలిన్ లీవిట్ కూడా అమెరికా అధ్యక్షుడిపై ప్రశంసలు గుప్పించారు. ట్రంప్ ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన నేత అని కొనియాడారు. ఆయన భారత్-పాక్ మధ్య జరిగిన ఘర్షణసహా ప్రపంచవ్యాప్తంగా థాయ్‌లాండ్-కంబోడియా, ఇజ్రాయెల్-ఇరాన్, ఈజిప్ట్-ఇథియోపియా, రువాండా-కాంగో డెమోక్రాటిక్ రిపబ్లిక్ వంటి అనేక యుద్ధాలను ముగించారన్నారు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్ హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇందుకుగాను ఆయనకు నోబెల్‌శాంతి పురస్కారాన్ని అందించాలని కోరారు. ఈ నేపథ్యంలో కరోలిన్ లీవిట్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## బాత్‌రూమ్‌లో జారిపడ్డ జార్ఖండ్ మంత్రి



**రాంచి,ఆగస్టు 2:** జార్ఖండ్ మంత్రి ఒకరు ప్రమాదవశాత్తూ బాత్రూమ్‌లో జారి పడ్డారు. దీంతో బ్రెయిన్ ఇంజురీ(మెదాడుకు గాయం) తో ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం మంత్రి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. జార్ఖండ్ విద్యాశాఖ మంత్రి రాందాస్ సోరెన్ శనివారం ఉదయం తన ఇంట్లోని బాత్రూమ్‌లో జారిప డ్డారు. దీంతో తలకు బలమైన గాయమైంది. కుటుంబ సభ్యులు మంత్రిని హుటాహుటిన జంషెడ్‌పూర్‌లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. మంత్రి మెదడులో రక్తం గట్టకట్టినట్లు వైద్యులు గుర్తించారు. ఈ మేరకు ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆయన్ని ఢిల్లీ ఆస్పత్రికి తరలించినట్లు జార్ఖండ్ ఆరోగ్య మంత్రి ఇర్ఫాన్ అన్సారీ తెలిపారు. మరోవైపు రాందాస్ సోరెన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని బీజేపీ సీనియర్ నాయ కుడు, కేంద్ర మాజీ మంత్రి అర్జున్ ముండా తెలిపారు.

## ఎన్నికల్లో బూత్‌లెవల్ అధికారులకు పారితోషికం రెట్టింపు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల పారితోషికాలు, గౌరవభృతిని సవరించింది. 2015 తర్వాత ఈసీ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల పారితోషికాలను సవరించడం ఇదే తొలిసారి. తాజా సవరణ ప్రకారం బూత్ లెవల్ అధికారుల పారితోషికాన్ని ఈసీ ఏకంగా రెండింతలు చేసింది. 2015 నుంచి ఇప్పటివరకు బూత్ లెవల్ అధికారులకు పారితోషికంగా రూ.6 వేలు ఇస్తుండగా ఇప్పుడు దాన్ని రూ.12 వేలు చేసింది. అదేవిధంగా ఓటర్ల జాబితాను సరిచూసినందుకు బీఎల్‌వోలకు గతంలో రూ.1000 ఇన్సెంటివ్‌గా ఇచ్చేవారు. ఇప్పుడు ఆ ఇన్సెంటివ్‌ను రూ.2వేలకు పెంచారు. ఇక బీఎల్‌వో సూపర్‌వైజర్లకు గతంలో రూ.12 వేలు పారితోషికంగా ఇస్తుండగా ఇప్పుడు దాన్ని రూ.18 వేలు చేశారు.

ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు గతంలో ఎలాంటి గౌరవభృతి ఇచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు ఈఆర్‌వోలకు రూ.25 వేలు, ఏఈఆర్‌వోలకు రూ.30 వేలు గౌరవభృతి ఇవ్వనున్నారు.అదేవిధంగా బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో జరిగిన ఓటర్ల జాబితా అత్యవసర సవరణ కోసం పనిచేసిన బూత్‌లెవల్ అధికారులకు కూడా ఎన్నికల సంఘం రూ.6 వేలు ప్రత్యేక ఇన్సెంటివ్‌గా ప్రకటించింది.

## అణు జలాంతర్గాముల మోహరింపునకు ట్రంప్ ఆదేశం




**వాషింగ్టన్, ఆగస్టు 2:** రష్యాకు చేరువలోని సముద్రజలాల్లో రెండు అణు జలాంతర్గాములను మోహరించాలని తమ నౌకాదళాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆదేశించారు. రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రీ మెద్వెదేవ్ చేస్తున్న హెచ్చరికలకు ప్రతిస్పందనగా ఈ చర్యను చేప ట్టినట్లు ఆయన సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో ప్రకటించారు. 'ఒకవేళ ఆ రెచ్చగొట్టే వ్యాఖ్యల వెనుక ఏదైనా ఉద్దేశాలు ఉంటే వాటికి సన్నద్ధమయ్యేందుకు ఇలా చేశా. మాటలు ము ఖ్యం. వాటివల్ల కొన్నిసార్లు అవాంఛిత పరిణ మాలు తలెత్తవచ్చు. ప్రస్తుత అంశంలో ఇలాం టివి జరగవని ఆశిస్తున్నా' అని తెలిపారు. ఉక్రె యిన్ అంశంలో కాల్పుల విరమణకు 10 రోజు ల్లో ముం దు కు రావాలని ట్రంప్ రష్యా కు హెచ్చరిక చేసిన నేప థ్యంలో మె ద్వదేవ్ స్పందించారు. రష్యా వద్ద సోవియట్ హయాంనాటి అణు దాడి సామర్థ్యం ఉందన్నారు. కొత్తగా అభివృద్ధి చేసిన ఒరెష్నిక్ హైపర్‌సోనిక్ క్షిపణుల ఉత్పత్తిని ప్రారంభించామని రష్యా అధ్యక్షుడు పుతిన్ శుక్రవారం తెలిపారు. వాటిని తమ సైన్యంలో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు.

# సంక్షిప్తంగా..

## హాస్టల్ పైనుంచి దూకి ఐఐటి బాంబే విద్యార్థి ఆత్మహత్య



**ముంబై, ఆగస్టు 2:** మహారాష్ట్రలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఐఐటి బాంబేకు చెందిన విద్యార్థి హాస్టల్ టెర్రస్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆ సమయంలో మరో విద్యార్థి అక్కడ ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఢిల్లీకి చెందిన రోహిత్ సిన్హా (26) ఐఐటి బాంబేలో చదువుతున్నాడు. మెటలర్జికల్ ఇంజినీరింగ్,మెటీరియల్స్ సైన్స్ కోర్సు నాలుగో సంవత్సరంలో ఉన్నాడు. కాగా, శనివారం తెల్లవారుజామున 2.30గంటల సమయంలో హాస్టల్ భవనం టెర్రస్ పైనుంచి రోహిత్‌సిన్హా కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన ఆ విద్యార్థిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. అయితే అతడు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రోహిత్ ఆత్మహత్యపై కేసు నమోదు చేశారు.అతడు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు అన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు.



## బోగస్ ఆధార్‌తో బంగ్లా నటి శాంతాపాల్ అరెస్టు

**కోల్‌కత్తా,ఆగస్టు 2:** నకిలీ పాస్‌పోర్టుతో భారత్‌లోకి వచ్చిన బంగ్లాదేశ్ నటి శాంతా పాల్(28)ని కోల్‌కత్తా డిటెక్టివ్‌పోలీసులు అరెస్టుచేసారు. అక్రమ విధానాల్లో భారతీయ ఓటరుకార్డు, ఆధార్‌కార్డులు పొందినట్లు అధికారుల దర్యాప్తులో తేలింది. ఆమె విచారణలో చేసిన వ్యాఖ్యలు పొంతన లేకుండా ఉన్నాయని, అందుకే మళ్లీ సమగ్ర దర్యాప్తు చేస్తామని కోల్‌కత్తా పోలీసులు వివరించారు. ఈకేసులో ఆమె స్నేహితుడు సుమన్ చంద్రశీల్‌ను కూడా అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. విచారణలో ఆతడి ఎరును నటి వెల్లడించింది. అయితే దేశ సమాచారాన్ని మరే ఇతర దేశానికయినా పంపిస్తున్నదా అన్న కోణంలో కూడా దర్యాప్తుచేసారు. చూడటానికి మంచి విలాసవంతమైన జీవన శైలిలో ఉంటూ నాథూలాపాస్ వంటి కీలక ప్రాంతాల్లోకి కూడా వెళ్లింది. భారత్ చైనా సరిహద్దు, దిఘా, గ్యాంగ్‌టక్ వంటి ప్రాంతాల్లో ఆమె రీల్స్‌చేసింది. బంగ్లాదేశ్‌లోని బరిసాల్‌కు చెందిన ఆమె జాదవ్‌పూర్‌లో 2023నుంచి ఒక అద్దె అపార్టుమెంట్‌లో నివసిస్తోంది.ఆమెకు రెండు ఆధార్‌కార్డులున్నాయని చెపుతున్నారు. మొదటి ఆధార్ 2020లో ఉంటే అందులో జమ్ముకాశ్మీర్‌లోని బుర్ద్వాన్‌నుంచి తీసినట్లు చిరునామా ఉంది. మరో కార్డులో కోల్‌కత్తా అడ్రస్ ఉందని అధికారులు గుర్తించారు. ఆమె స్నేహితుడు చంద్రశీల్‌కోసం గాలింపు ప్రారంభించారు. నటి బ్యాంకు ఖాతాలను కూడా వివరాలు రాబట్టారు. బ్యాంకురుణం పొందేందుకు ఆమె బోగస్ పత్రాలుకూడా సమర్పించిందని చెపుతున్నారు. శాంతాపాల్ అనేక మోడలింగ్ పోటీల్లో కూడా పాల్గొంది. టాలివుడ్‌లో ఆమె ఒక చిత్రంలో పనిచేస్తోంది. మరో మూవీకోసం టాలివుడ్ నటుడితో సంప్రదింపులు జరుపుతున్నట్లు కూడా పోలీసులు గుర్తించారు.

# ఓటర్ల జాబితా ముసాయిదాలో నా పేరు లేదు: తేజస్వియాదవ్

## పాతనంబరుతో చెక్ చేసుకుని ఉంటారన్న ఎన్నికల సంఘం!



**పాట్నా, ఆగస్టు 2:** బీహార్‌శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్ స్పందిస్తూ ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నా ఇపిఐసి నంబరుతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చెక్ చేశా. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కనిపించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్‌లెవల్ అధికారి నా వద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదు అని తేజస్వి వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20 వేల మంది నుంచి 30 వేల వరకు ఓటర్లను తొలగించారని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు. అయితే తేజస్వియాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది. అందుకు సంబంధించిన కాపీని కూడా విడుదల చేసింది. ఆర్జేడి నేత బహుశా తన పాత ఇపిఐసి నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని, అందుకే ఆయన పేరు జాబితాలో కనిపించకపోయి ఉండవచ్చని ఇసి తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంతో ఇసి ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1 వరకు ఇసి గడువు కల్పించింది. బీహార్‌లో ఈ యేడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి.

# పిఒకెలో 15పాక్ ఉగ్రశిబిరాలు: దాయాదిదేశం కొత్త వ్యూహం

## నిఘాకంటికి చిక్కకుండా సరిహద్దుల్లో నిర్మాణం

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను మరోసారి పెంచేందుకు పాక్ భారీ వ్యూహాలు రచించిందని నిఘా వర్గాలకు సమాచారం అందింది. గత ఫిబ్రవరి నెలలో జరిగిన పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ చేబట్టిన ఆపరేషన్ సింధూర్ వల్ల పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం కావడం, పదుల సంఖ్యలో ఉగ్రవాదులు హతమవడం తెలిసిందే. ఆపరేషన్ సింధూర్‌లో పిఒకెలోని బవహల్‌పూర్‌లో గల జైషే మహమ్మద్ ప్రధాన కార్యాలయం, మురిద్కేలోని లష్కర్ ఏ తోయిబా శిక్షణా కేంద్రం సహా పలు ఉగ్రవాదసంస్థల కార్యాలయాలు, ఆయుధ కేంద్రాలు ధ్వంసమయ్యాయి. దీంతో తాత్కాలికంగా కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు బ్రేక్ ఇచ్చిన పాక్ తాజాగా మళ్లీ వీటిని పునరుద్ధరించేందుకు నిర్ణయించింది. ఇందుకోసం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 15ఉగ్రవాద శిబిరాలను నెలకొల్పింది. ఈ శిబిరాలు పిఒకెలో పాక్ మిలటరీ కేంద్రాలకు అతి సమీపంలో వున్నాయని నిఘా వర్గాలకు సమాచారం అందింది. చూసేందుకు ఉగ్రవాద శిబిరాలు కూడా మిలటరీ కేంద్రాలుగా భావించే విధంగా వున్నట్లు కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) కూడా నిర్ధారించింది. తాజాగా ఏర్పాటైన ఉగ్రవాద శిబిరాలు ఇదివరకు వున్న చోట కాకుండా పిఒకెలోని సైనిక స్థావరాలకు అతి సమీపంలో వున్నాయని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ శిబిరాలు భారత నిఘా వర్గాల రాడార్లకు చిక్కకుండా నూతన టెక్నాలజిని వాడి నిర్మించినట్లు తేలింది. ఇక ప్రతి శిబిరంలో 20 నుంచి 25 ఉగ్రవాదులు వుండే విధంగా జాగ్రత్త పడుతున్నారు. ఈ శిబిరాలలో లష్కర్ ఏ తోయిబా, జేషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి ఉగ్రవాద సంస్థలు కలిసికట్టుగా పనిచేస్తున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది.

## జమ్ములో మరో ఎన్‌కౌంటర్, కీలక ఉగ్రవాది హతం

**జమ్ము, ఆగస్టు 2:** జమ్మూ కశ్మీర్‌లో మన భద్రతా బలగాలు మరోసారి తమ శక్తిని చూపించాయి. కుల్గాం జిల్లాలోని అఖల్ ప్రాంతంలో జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌లో మన సైన్యం ఒక కీలక ఉగ్రవాదిని హతమార్చింది. దక్షిణ కశ్మీర్‌లోని అటవీ ప్రాంతంలో కొంతమంది ఉగ్రవాదులు దాక్కున్నారనే సమాచారం అందింది. ఈ సమాచారం ఆధారంగా భారత సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కలిసి ఒక సంయుక్త ఆపరేషన్‌ను ప్రారం భించాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా వారు అఖల్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చర్యలు చేపట్టారు. ఈ గాలింపు సమయంలో ఉగ్రవాదులు హఠాత్తుగా భద్రతా దళాలపై కాల్పులు జరిపారు. మన సైనికులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. వారు వెంటనే ప్రతిస్పందించి, ఒక ఉగ్రవాదిని హతమార్చారు. మరో ఇద్దరి నుంచి ముగ్గురు ఉగ్రవాదులు ఆ ప్రాంతంలో దాక్కుని ఉన్నారని అనుమానం ఉంది. ఈ క్రమంలో భద్రతా దళాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి.

## మలయాళ నటుడు కళాభవన్ నవాస్ మృతి




**కొచ్చి,ఆగస్టు 2:** ప్రముఖ మలయాళ నటుడు, మిమిక్రీ కళాకారుడు కళాభవన్ నవాస్ (51) కొచ్చిలో నిన్న గుండెపోటుతో మరణించారు. 'ప్రకంబణం' అనే సినిమా షూటింగ్ నిమిత్తం చోటానికరలోని ఒక హోటల్‌లో బస చేసిన ఆయన, షూటింగ్ పూర్తయిన తర్వాత తన గదిలో అపస్మారక స్థితిలో కనిపించారు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు. గుండెపోటు కారణంగానే ఆయన మరణించి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మరణానికి కచ్చితమైన కారణం తెలుసుకోవడానికి నేడు కలమస్సేరి ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించనున్నారు. నిన్న సాయంత్రం 5.30 గంటలకు షూటింగ్ ముగించుకుని హోటల్‌కి వచ్చిన నవాస్, రెండు రోజుల విరామం ఉన్నందున ఇంటికి వెళ్లాలని అనుకున్నారు. అయితే, చెక్‌అవుట్ సమయానికి ఆయన గది నుంచి బయటకు రాకపోవడంతో, సిబ్బంది తలుపు తెరిచి చూడగా ఆయన స్పృహ కోల్పోయి ఉన్నారు. నవాస్ 1974లో కేరళలోని వడక్కంచెరిలో జన్మించారు. ఆయన తండ్రి అబూ బక్కర్ కూడా నటుడే.



## విమానంలో చెంపదెబ్బ తిన్న ప్రయాణికుడు అదృశ్యం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడు, మరో ప్రయాణికుడిపై భౌతిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో విమానంలో చెంపదెబ్బ తిన్న ప్రయాణికుడు అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని అతడి కుటుంబ సభ్యులు తెలిపినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. చెంపదెబ్బ తిన్న వ్యక్తి అస్సాంలోని కాచార్ జిల్లాకు చెందిన హుస్సేన్ అహ్మద్ మజుందార్‌గా అతడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ ఘటన అనంతరం అతడు ఇంటికి రాలేదని, ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోందని తెలిపారు. హుస్సేన్ ముంబయిలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. పలుమార్లు ఇదే మార్గంలో ఇంటికి వచ్చేవాడు. ఎప్పటిలాగానే అతడి కోసం ఎయిర్‌పోర్టుకు వెళ్లాం. అయితే అతడు కనిపించలేదు. ఆ తర్వాత వైరల్ అయిన వీడియో ద్వారా గొడవ తెలిసింది. తర్వాత హుస్సేన్ ఆచూకీ కోసం ఎంత ప్రయత్నించినప్ప టికీ తెలియలేదు అని హుస్సేన్ తండ్రి అబ్దుల్ మన్నన్ మజుందార్ పేర్కొన్నారు. విమానాశ్ర యంలోని కేంద్రపారిశ్రామిక భద్రతాదళం అధికారులకు సమాచారం ఇచ్చామని, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

## కేరళ క్రైస్తవ నన్స్‌కు షరతులతో బెయిల్



**నయారాయ్ పూర్, ఆగస్టు 2:** మానవ అక్రమ రవాణాకు, బలవంతపు మత మార్పిడిలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో గత వారం ఛత్తీస్‌గఢ్‌లో అరెస్టయిన ఇద్దరు కేరళ సన్యా సినిలకు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి చెందిన ప్రత్యేకకోర్టు షరతులతో కూడిన బెయిల్‌మం జూరు చేసింది. అందుకు ఇద్దరు సన్యాసినిలు వారి పాస్‌పోర్టులను సరెండర్ చేయాలని, ఒక్కొక్కరు రూ.50వేల చొప్పున పూచీకత్తు పెట్టాలని, ఒక్కొక్కరికి ఇద్దరు వ్యక్తుల చొప్పున ష్యూరిటీ ఇవ్వాలని కోర్టు షరతులు విధించింది. కాగా కేరళకు చెందిన ఆ ఇద్దరు సన్యాసినిలు ముగ్గురు గిరిజన బాలికలను మతమార్పిడి చేయించేం దుకు ప్రయత్నించారని బజరంగ్‌దల్, హిందూ వాహిని సంఘాల ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. దాంతో గత నెల 25న పోలీ సులు ఆ ఇద్దరు సన్యాసినులను అరెస్ట్ చేశారు. బెయిల్ కోసం సన్యాసినిలు ముందు దుర్గ్‌లోని సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. అయితే వారి బెయిల్‌పిటిషన్‌లను సెషన్స్‌కోర్టు తోసిపుచ్చింది.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం అజెండా: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కోవూరు (నెల్లూరు), ఆగస్టు 2, ప్రభాతవార్త :** రైతులకు సహాయం భారం కాదు.. బాధ్యతగా గుర్తించిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే అని , తెలుగుదేశం పార్టీ జెండాలోనే నాగలి ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శనివారం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పాటుపడడం తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కోవూరు నియోజకవర్గంలో 16938 రైతులకు వారి వారి ఖాతాల్లో 11,06,94000 రూపాయలు జమ కావడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా తొలి విడతగా రైతుల ఖాతాల్లో 7 వేలు నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. అర్హతగా ఉండి అన్నదాత సుఖీభవ అందని రైతులు ఏదైనా సాంకేతిక సమస్యల కారణంగా తమ ఖాతాలో డబ్బులు జమ కాకుంటే స్థానిక నాయకులు, వ్యవసాయాధికారులతో సమన్వయం చేసుకుని రైతులకు సహాయ పడాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, యంత్ర పరికరాలను అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు 12,500 ఇస్తామని ప్రకటించి కేవలం 7500 మాత్రమే ఇచ్చిందన్నారు. గతంలో ధాన్యం అమ్మిన డబ్బులు కోసం రైతులు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఉండేదని కూటమి ప్రభుత్వం వచ్చాక 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 18 ఏళ్ల తర్వాత జూలై నెలలోనే ప్రాజెక్టులన్నీ నీటితో కళకళలాడుతున్నాయన్నారు. ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టు జులై నెలలోనే రెండు సార్లు నిండిపోయిందన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసి 2026 చివరికల్లా వెలిగొండ, 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. గత ప్రభుత్వంలో డ్రిప్ ఇరిగేషన్ రంగం నాల్గవ స్థానంలోకి పడిపోగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ దేశంలో మొదటి స్థానంలో ముఖ్యమంత్రి నిలబెట్టారన్నారు. కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి జీవితాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా 3826 కోట్లు పంట రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నెలలోనే మరో సూపర్ సిక్స్ హామీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుడుతున్నారన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చి ఆ హామీని నెరవేరుస్తున్నారన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై రోజురోజుకూ విశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు భారీ చెక్కును అందజేశారు. అనంతరం రైతులకు శాలువా, పూలమాలతో సత్కరించి సన్మానం చేశారు.

# దుర్గమ్మవారి సేవలో కేంద్రమంత్రి గడ్కరి



కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 2, ప్రభాతవార్త** దుర్గమ్మ వారిని శనివారం కేంద్రమంత్రి నితిన్‌గడ్కరి దర్శించుకున్నారు. ఆయనతో పాటు ఎంపిలు సిఎం రమేష్, టి కృష్ణ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అనగాని సత్య కుమార్ యాదవ్, బిసి జనార్ధనరెడ్డి, ఎమ్మెల్యే డా పార్ధసారధి, ఏపి బిజెపి నేత పి మాధవ్, టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్, ఇతర బిజెపి నేతలు కూడా దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఇఓ వికె శీనా నాయక్ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే ఉచిత ప్రసాదం పంపిణీకి రు.1,01,116లను గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన బి విశ్వనాథ శాస్త్రి, మహాలక్ష్మి దంపతులు విరాళంగా శనివారం అందించారు. వరంగల్‌కు చెందిన ఎం జయలక్ష్మి కుటుంబీకులు రు.1,01,116ల విరాళాన్ని ఆలయాధికారులకు అందించారు. దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి 13న సిఎం చంద్రబాబు శంకుస్థాపన

### హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోబసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి ముహూర్తం ఖరారు చేసినట్టు ఆ సంస్థ అధినేత,ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ తెలిపారు.ఈ ఆస్పత్రి నిర్మాణానికి ఈ నెల 13న సీఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండలం.అనంతవరంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటించారు. బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల భూమిని ఆయన స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బాలకృష్ణ మాట్లాడుతూ భగవంత్ కేసరి సినిమాకి ఉత్తమ తెలుగు చిత్రం విభాగంలో జాతీయ అవార్డు రావడం గర్వకారణమని చెప్పారు. మహిళా సాధికారతపై బలమైన సందేశం ఇచ్చే చిత్రంగా భగవంత్ కేసరి నిలిచిందని పేర్కొన్నారు.

## నేటి నుంచి ఎన్ఎస్ యులో భాషోత్సవ జాతీయ సదస్సు

### - వర్సిటీలో 14వరకు డేస్ స్కాలర్స్ కు స్పాట్ అడ్మిషన్లు - ఈ యేడాది వర్సిటీలో ఐకేఎస్ నూతన కోర్సు ప్రారంభం - మీడియాతో విసి జీఎస్ఆర్ కృష్ణమూర్తి



**తిరుపతి విద్య ఆగస్టు 2 ప్రభాత వార్త** జాతీయ సంస్కృత వర్సిటీ,ఉత్కల పీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ప్రస్థానత్రయంలో భాషోత్సవం పేరుతో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి తెలిపారు.శనివారం వర్సిటీలో ఆయన " మీడియాతో మాట్లాడుతూ సంస్కృత విద్యాపీఠం నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ విశ్వవిద్యాలయంగా అవతరించిందన్నారు. వర్సిటీలో ఎన్ఈపి2020 విధానాన్ని అమలు చేస్తూ పలు నూతన కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. డిగ్రీ ఆనర్స్ తో పాటు రీసెర్చ్ ఓరియెంటెడ్ ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులు నడుపుతున్నామన్నారు.అలాగే వర్సిటీలో యూజీ,పీజీ కోర్సులలో పదుల సంఖ్యలో మిగిలి ఉన్న సీట్లకు ఈనెల 14వ తేదీ వరకు కేవలం డేస్కాలర్స్ కి స్పాట్ అడ్మిషన్లు కల్పించనున్నట్లు తెలిపారు.స్థానిక విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాటే ఎన్ ఎస్ యూలో ఈ ఏడాది నుంచి యూజీ, పీజీలో ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ (ఐకేఎస్) కోర్సును నూతనంగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.వర్సిటీలో నిర్మించిన శ్రీ స్వామినారాయణ సంప్రదాయ అక్షరపురుషోత్తమ మందిరాన్ని సైతం ఆదివారం జాతీయ సదస్సుకు హాజరయ్యే ప్రముఖులు ఆవిష్కరిస్తారని తెలిపారు.అలాగే సదస్సుకు వీసీలు, ఒరిస్సా గవర్నర్,ఉత్తరాఖండ్ సీఎం హాజరవుతారని చెప్పారు.అలాగే స్వామి నారాయణ సంప్రదాయ సంస్థలతో విశ్వవిద్యాలయం పరస్పర అవగాహనా ఒప్పందం చేసుకుని అమెరికా,ఇగ్లండ్, అబుదబి,నేపాల్లో ఉన్నటువంటి సంస్థలతో కలసి విశేష పరిశోధనలు జరపనున్నట్లు తెలిపారు.

# అలిపిరి 'ఆర్చి'పై అసత్యాలు!

## - పాతరంగులున్న ఆర్చితో హల్‌చల్



**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాత వార్తప్రతినిధి:** ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కొన్ని వందల సంవత్సరాల క్రిందట నిర్మించిన అలిపిరి ప్రధాన ప్రవేశమార్గం ఆర్చిపై భాగంలో గంధర్వులు పుష్పమాలలు చేతబట్టిన రూపంలో ఉన్నవాటిని "అన్యమతబొమ్మలు" గా ఇప్పుడు అసత్యాలు ప్రచారం జరిగింది. అసలు ఎవరూ ఊహించని రీతిలో అక్కడ ఎలాంటి మార్ఫింగ్ చేయడానికిగానీ, ఇతరులు ఎవరూ కనీసం గుర్తులు చెరిపివేయడానికి గానీ అవకాశం లేదు. 24గంటలూ నిఘా నేత్రాల పర్యవేక్షణతోబాటు విజిలెన్స్ సిబ్బంది పహరా ఉంటుంది. ఆర్చిపై భాగంలో ఈ గంధర్వుల బొమ్మలు రూపం మార్చడానికి ఇనుప నిచ్చెనలుగానీ, ఎత్తయిన బల్లలు గానీ వాడాల్సి ఉంటుంది. అలాంటిది ఏ మాత్రం నమ్మశక్యంలేని ఈ దుష్ప్రచారం సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో టిటిడి అధికారులు స్పందించారు. పైగా అలిపిరి ప్రవేశమార్గం ఆర్చి లేతనీలం బూడిదరంగు కలసిన రంగులతో ఉంటుంది. కానీ సామాజిక మాధ్యమాల్లో ఎప్పుడో రెండు దశాబ్ధాల క్రిందట ఉన్న లైట్ఆరంజ్‌రంగున్న ఆర్చిని పెట్టి అన్యమత బొమ్మలంటూ దుష్ప్రచారం చేశారు. ఇదీ కొన్నినిమిషాల్లోనే పెద్ద దుమారం రేగింది. ఇప్పుడు అలిపిరి ప్రవేశమార్గం ఆర్చి ఉన్న రంగుకు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసిన రంగుకు తేడా ఉండటంతో ఎవరో పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారనేది టిటిడి విజిలెన్స్ అధికారులు తేల్చేశారు. అలిపిరి ప్రవేశమార్గంలో ఆర్చిపై అన్యమత బొమ్మలున్నట్లు అసత్యప్రచారం చేయడం బాధాకరమని టిటిడి ఖండించింది. ఆర్చిపై భాగంలో గంధర్వులు చేతిలో పూలమాలలు ధరించిన బొమ్మలు ఉన్నాయి. సప్తగిరి తనిఖీకేంద్రానికి ముందే అలిపిరి గరుడ కూడలి దాటిన తరువాత వచ్చే ప్రధాన ప్రవేశమార్గం ఆర్చి కొన్ని వందల సంవత్సరాల క్రిందట నిర్మించింది. సనాతన హైందవ ధర్మాన్ని ప్రతిబింబించే శిల్పాల రూపంలో ఎస్వీశిల్పకళాశాల నిపుణుల సూచనలతో తీర్చిదిద్దారు. అన్యమత శిల్పాలూ చిత్రీకరించి అవాస్తవాలు ప్రచారం చేయడం విచారకరమని టిటిడి తెలిపింది. భక్తుల మనోభావాలను గాయపరిచే విధంగా అసత్యకథనాలను ప్రసారం చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని టిటిడి హెచ్చరించింది.


# రైల్లో గంజాయి చాక్లెట్లు పట్టివేత

## - ఒరిస్సా నుంచి బెంగళూరు వెళ్తున్న వ్యక్తి వద్ద నుంచి స్వాధీనం

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో** ఒడిస్సా నుండీ బెంగుళూరుకు అక్రమంగా తీసికెళ్తున్న గంజాయి చాక్లెట్లు పట్టుకుని ఒకరి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాల మేరకు..జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో రైళ్లలో త్రీటౌన్ పోలీసులు, ఈగల్ సెల్, జీఆర్పీ, రైల్వే పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు అనంతపురం జిల్లాలో ప్రత్యేక గంజాయి చెకింగ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఈగల్ సెల్, అనంతపురం 3 టౌన్ పోలీస్, రైల్వే పోలీస్ బృందాలు సంయుక్తంగా పాల్గొన్నాయి. ఈ తనిఖీలు అనంతపురం నుండి ధర్మవరం వెళ్ళే 18463 నెంబర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు (ఆరంభ సమయం ఉదయం 6:20 గంటలకి)లో చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఒడిషాకు చెందిన సాల్మన్ అనే ప్రయాణికుడి వద్ద గంజాయి పదార్థం కలిగిన 219 చాక్లెట్లు పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తి వద్దగల గంజాయి పదార్థం కలిగిన చాక్లెట్లు రైల్వే పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ప్రస్తుతం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు జరుపుతున్నట్లు వారు తెలిపారు. గంజాయి వంటివి మానసిక ఆరోగ్యానికి హానికరమైనవిగా ఉండటంతో, వాటి వినియోగాన్ని, రవాణాను నిరోధించేందుకు ఈగిల్ సెల్ నిరంతరం చర్యలు తీసుకుంటోంది. ప్రజలు కూడా ఇలాంటి నేరాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## దేశంలోనే విశిష్ట నమూనాగా ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ

### స్నాతకోత్సవంలో ప్రభుత్వ గౌరవ సలహాదారు డా. సతీష్‌రెడ్డి



**సత్యవేడు, ఆగస్టు 2 ప్రభాతవార్త:** రిశ్రామిక కేంద్రం నడుమ ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ వంటి జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కావడం, దేశంలోనే ఓ విశిష్ట నమూనాగా డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు(ఏరోస్పేస్, డిఫెన్స్) డాక్టర్ జి.సతీష్ రెడ్డి వ్యాఖ్యనించారు. ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ 2025(9వ బ్యాచ్) స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మొత్తం 318 మంది విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.వి.కార్తికేయన్ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గవర్నింగ్ బోర్డు సభ్యుడు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ట్రిపుల్ ఐటీ-తిరుపతి డైరెక్టర్ డాక్టర్ కె.ఎన్.సత్యనారాయణ, ఇతర సెనేట్ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. సతీష్‌రెడ్డి స్నాతకోత్సవ ప్రసంగంలో ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ కోయంబత్తూరు టెక్స్‌టైల్స్ క్లస్టర్ లాంటి పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. ఇక్కడ విద్యాసంస్థ, పరిశ్రమ కలసి అభివృద్ధి చెందుతాయి. ఈ వ్యూహాత్మక ప్రయోజనాన్ని ఉపయోగించుకోవాలని, వికసిత్ భారత్‌ను నిర్మించడంలో అందరూ భాగస్వాములు కావాలని, ఆవిష్కరణ, పరిశోధన, పరిశ్రమ స్థాపన దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ స్నాతకోత్సవంలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాల్లో 309 మందికి బీటెక్ పట్టాలను, 9 మందికి పీహెచ్‌డీలను ప్రదానం చేశారు. వీరిలో 18మంది రీసెర్చ్ స్కాలర్స్‌కు పట్టాలు ప్రదానం చేయగా, మరో ముగ్గురు ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు బంగారు పతకాలను అందుకున్నారు. స్నాతకోత్సవ కార్యక్రమంలో పట్టభద్రులు తమ అధ్యాపకులను, స్నేహితులు, జూనియర్లను ఆత్మీయంగా కలసి గత స్మృతులను స్మరించుకున్నారు.

## వివిధ సమస్యలపై 7 నుంచి దశల వారి ఆందోళన

### డిగ్రీ కళాశాలల అధ్యాపకుల జెఏసి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ సమస్యలపై దశలవారీగా నిరసనలు చేపట్టేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల జేఏసీ పిలుపునిచ్చింది. ఈనెల 7న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, 11వ తేదీ నుంచి భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, 18న విజయవాడలోని ధర్నాకు హాజరుకావాలని లెక్చరర్లను కోరింది."ఎన్నిసార్లు అడిగినా డిగ్రీ అధ్యాపకుల బదిలీలు చేపట్టడంలేదు. గతంలో ఎయిడెడ్ కాలేజీలకు గ్రాంట్ నిలిపివేసినప్పుడు జీవో 42 తీసుకొచ్చిన ప్రభుత్వ లెక్చరర్ పోస్టుల్లో ఎయిడెడ్ లెక్చరర్లను నియమించింది. అనంతరం ఎయిడెడ్ కాలేజీలకు గ్రాంట్ పునరుద్ధరించినా వారిని అక్కడే కొనసాగిస్తోంది. దీనిపై ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా స్పందించలేద్దు అని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 26 రాష్ట్రాల్లో డిగ్రీ అధ్యాపకులను అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లుగా మార్చారని, ఏపీలో ఇప్పటికీ అధ్యాపకులుగానే కొనసాగిస్తున్నారని తెలిపారు.

# వృద్ధుల నేత్ర సంరక్షణ కేంద్రం ప్రారంభం



**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ వద్ద నున్న ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాలలో కె సూర్య నారాయణమ్మ, డా కె ఎల్‌వి ప్రసాద్ పేరిట వృద్ధుల నేత్ర సంరక్షణా కేంద్రం శనివారం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కాసరనేని దమయంతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎల్‌విపిఈఐ వ్యవస్థాపక ఛైర్మన్ డా జిఎన్ రావు, వృద్ధుల నేత్ర సంరక్షణా కేంద్రం నెట్వర్క్ ఇన్చార్జ్ డా అవినాష్ పతంగి ఇతర ప్రముకులు హాజరయ్యారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల విజయవాడ క్యాంపస్ హెడ్ డా అనసువా కపూర్ మాట్లాడుతూ ఈ వృద్దుల కేంద్రం విశాఖపట్నంలోని సంధ్యా మెరైన్స్ సామాజిక సేవా బాధ్యత ప్రేరణగా అందిస్తున్న మద్దతుతో సేవలందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబం సంధ్యా మెరైన్స్ లిమిటెడ్ యాజమాని ఆనంద కుమార కొండ్రగుంట, వారి తండ్రి డా కెవి ప్రసాద్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూనే ట్రూ యాప్ పేరుతో మరో రూ.12,771 కోట్ల భారాన్ని ప్రజలపై మోపారు

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూనే ట్రూ అప్ పేరుతో మరో రూ.12,771 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు దారుణమన్నారు. తక్షణం దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ట్రూ అప్ ఇంధన సర్దుబాటు ఛార్జీల విధానం రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు వద్దని ఈ నెల 5న ప్రజావేదిక ఆధ్వర్యాన జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసిందని తెలిపాఉ. 2019-20 నుంచి 2023-24 సంవత్సరాలకు సంబంధించి విద్యుత్ రిటైల్ వ్యాపార లోటు రూ.12,771 కోట్లు ట్రూ అప్ భారం వేయడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు నియంత్రణ మండలికి ప్రతిపాదనలు పంపి బహిరంగ ప్రకటన చేశాయని తెలిపారు. రాష్ట్రప్రభుత్వానికి తెలియకుండా ఇది జరగదని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఛార్జీల పెంపుదలను నిలిపేయాలని కోరారు. గత 36 నెలల నుంచి 2014-19 కాలానికి సంబంధించి రూ.3 వేల కోట్లు ట్రూఅప్ వసూలు చేశారని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 2022-23, 2023-24 సంవత్సర కాలానికి రూ.15,485 కోట్లు సర్దుబాటు ఛార్జీల భారం మోపారని పేర్కొన్నారు. అదీగాక 2024-25 సంవత్సరానికి ప్రతినెలా యూనిట్‌కు 40 పైసలు చొప్పున ఒక్క సంవత్సరం లోనే రూ.2,787 కోట్లు వసూలు చేశారని వివరించారు. స్మార్ట్‌మీటర్ల వల్ల అదనపు భారాలు సిద్ధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం వేసిన విధంగా విద్యుత్ భారాలు వేయబోమని, తగ్గిస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాయని పేర్కొన్నారు. కూటమి సర్కార్ మాట తప్పి భారాలు మోపిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని వివరించారు. ఇటీవల రూ.449 కోట్లు ట్రూడౌన్ ద్వారా ఛార్జీలు తగ్గిస్తామని ప్రచారం చేశారు. మూడు డిస్కంల పరిధిలో సగటున మిగులు ఉందని కూడా చూపెట్టారు.

# మంచి పుస్తకంతో మార్పు సహజం

## - విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ, ఆగస్టు2, ప్రభాత వార్తప్రతినిధి:** మంచి పుస్తకంతో మార్పు సహజంగా వస్తుందని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం విజయవాడ కొత్తపేట కెబిఎన్ కళాశాల లైబ్రరీ రీడింగ్ హాలులో యేమినేని వెంకటరమణ రచించిన ఖరమణీయం పుస్తకావిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మంచి పుస్తకాలు జీవితాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయన్నారు. చిరిగిన చొక్కా అయినా వేసుకో మంచి పుస్తకం కొని చదువు అని విజ్ఞులన్నారన్నారు.పుస్తకం చేతిలో ఉంటే ఎంతో ఉపశమనం అన్నారు.అయితే ఇటీవల వస్తున్నకొన్ని పుస్తకాలు చదవడం వల్ల భావోద్రేకాలు కలుగుతాయని, అలాంటి పుస్తకాల జోలికి యువత వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. ఎస్ కె పి వి వి విద్యాసంస్థల ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. వి. నారాయణరావు పుస్తకాన్ని సమీక్షిస్తూ అర్థపర్థం లేని రచనలు విస్తృతంగా వస్తున్న నేటి తరుణంలో రమణ రాసినరమణీయం పుస్తకంలో అర్థం పరమార్థం వున్నాయన్నారు. ఇందులోని రచనలన్నీ సమకాలీన సమస్యలపై ఎక్కుపెట్టిన బాణాలేనన్నారు. అందుకే ఈ రచయితను సామాజిక రచయితగా నేను ప్రకటిస్తున్నానన్నారు. కెబిఎన్ కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాసు జ్యోతి ప్రజ్వలన చేసిన ఈ సభకు సుప్రసిద్ధ రచయిత డా. యం. ప్రభాకర్ అధ్యక్షత వహించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, వ్యాపారవేత్తలు చెవులు ఆంజనేయులు, చింతలపూడి సత్యనారాయణ, గౌతమ్ విద్యాసంస్థల అధినేత ఎన్.సూర్యారావు పాల్గొన్నారు. శ్రీదేవీ కరుమారి అమ్మన్ శక్తిపీఠం పీఠాధిపతులు కరుమారి దాసు, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ్ యాదవ్, ఆకుల శ్రీనివాస్, వెస్ట్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఉమ్మడి పాలమూరులో 8 మంది పంచాయతీ సెక్రెటరీల సస్పెన్షన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఎనిమిది మంది పంచాయతీ సెక్రెటరీలు సస్పెన్షన్‌కు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే..వనపర్తి జిల్లా పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ సెక్రటరీలు విధులకు హాజరయ్యే సమయానికి ఇష్టానుసారంగా వ్యవహరించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పంచాయతీ సెక్రెటరీలను సస్పెన్షన్ చేసినట్లు జిల్లా అధికారి రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పలుమార్లు ఫేక్ అటెండెన్స్ చేయొద్దని ఫిజికల్‌గా ఉండి ఫొటో అప్లోడ్ చేయాలని ఎన్నోసార్లు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో ఉన్నటువంటి యాప్ పాత పద్ధతి ప్రకారంగానే ఫొటో క్యాప్చరింగ్ చేసి అప్లోడ్ చేస్తున్నారని అలా చేయొద్దని కొత్తగా వచ్చిన యాప్‌లో ఫేక్ అటెండెన్స్ చేసినట్లయితే తెలిసిపోతుందని పలుమార్లు హెచ్చరించిన జిపి సెక్రెటరీ మానకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం ఏదుల మండలం రేకులపల్లి తండా, గోపాల్పేట్ మండలం ఏదుట్ల గ్రామం, పానగల్ మండలంలోని షాగాపూర్ తాండ, పెబ్బేరు మండలంలోని కొత్త సూగురు గ్రామపంచాయతీ. మదనాపూర్ మండలంలోని గోపన్ పేట్, అమరచింత మండలంలోని నందిమల్ల జిపి సెక్రటరీతో కలిపి ఆరుగురిపై సస్పెన్షన్ వేటు పడినట్లు డిపిఓ తెలిపారు. అదేవిధంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు.

## శ్రీకాళహస్తి రోడ్డును జాతీయ రహదారిగా గుర్తించండి: కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి



కేంద్ర మంత్రికి కలంకారి కళాఖండాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక చింతనతో పాటు కళల్లో కూడా రాణిస్తుందని ఇందుకు నిదర్శనం 'కలంకారి కళ' అని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి, తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ కేంద్ర రహదారులు,భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కారికి వివరించారు. శనివారం కేంద్ర మంత్రిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కలసి వినతి పత్రం అందించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం రోజు రోజుకు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు.ఈ ఆలయానికి నిత్యం తమిళనాడు నుంచి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందన్నారు.అంతేకాక చెన్నై విశాఖ కారిడార్ వెళుతుందని అయితే తడ-శ్రీకాళహస్తి మధ్య సింగిల్ రోడ్డు ఉండటంతో ప్రయాణం ఇబ్బందిగా మారిందని మంత్రికి వివరించారు. ఈ మర్గాన్ని ఆరు లేన్ల నిర్మాణంతో పాటు జాతీయ రహదారిగా మార్చాలని అభ్యర్థించారు. కాగా నాయుడుపేట-రేణిగుంట ఆరు లేన్లు చేయటంతో తిరుపతి-శ్రీకాళహస్తి రాకపోకలకు అంతరాయంగా ఉందని కాబట్టి తిరుపతి-రేణిగుంట-శ్రీకాళహస్తి మధ్య ప్రత్యేక రోడ్డును మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని అభ్యర్థిస్తూ వినతి పత్రాన్ని అందించారు. శ్రీకాళహస్తిలో హస్తకళలకు నిలయమని ఇక్కడి కలంకారి కళకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని ఎంఎల్ఏ మంత్రికి వివరించారు. కాబట్టి ఇక్కడి కలంకారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుటకు మంత్రిని కోరారు.ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. కలంకారి కళ ప్రచారానికి పార్లమెంటు సమావేశాల్లో మహిళా ఎంపిలు కలంకారి చీరలు, మగ ఎంపిలు కలంకారి కండువాలను ధరించి హాజరైతే ప్రచారం ఉంటుందని మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా కలంకారి కళాఖండాన్ని మంత్రికి సమర్పించారు.

## సింగరేణి బొగ్గుగనుల్లో గోడ కూలి కార్మికుడి మృతి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** సింగరేణి బొగ్గుగనుల్లో తీవ్ర విషాదం జరిగింది. సైడ్ గోడ కూలి ఓ కార్మికుడు మృతి చెందాడు. శుక్రవారం రాత్రి జరిగిన ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోల్‌మైనింగ్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రాచపల్లి శ్రవణ్ కుమార్ (32) మందమర్రి సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో సెకండ్ షిఫ్ట్‌లో సైడ్ గోడ కూలిపోయి బొగ్గుపెల్లలు పడడంతో కుప్పకూలిపోయాడు. తోటి కార్మికులు అప్రమత్తమై రామకృష్ణాపురంలోని ఆస్పత్రికి తరలించగా... అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు.అధికారుల నిరక్ష్య్లం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, శ్రవణ్ మృతి చెందాడని పలు యూనియన్లు మండిపడ్డాయి.

## ఎస్సీ, ఎస్టీ బాధితుల హక్కుల పరిరక్షణ - నిందితులకు కఠిన శిక్షల విధింపు

### డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు



సమీక్షా సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీ బాధితుల హక్కుల పరిరక్షణ - నిందితులకు కఠిన శిక్షల విధింపులో ప్రాసిక్యూషన్ కీలక భూమిక పోషించాలని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు అన్నారు.ఆయన నేతృత్వంలో రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో, 2025 జనవరి నుండి జూన్ నెలల వరకూ ఎస్సీ, ఎస్టీ (అణచివేత అరికట్టే) ప్రత్యేక న్యాయస్థానాల్లో పెండింగ్ ఉన్న కేసులపై రాష్ట్రస్థాయిలో సమీక్షా సమావేశం శనివారం డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సంబంధిత పోలీసు అధికారులు పాల్గొన్నారు.బాధితులకు ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ,"ప్రతి కేసులో బాధితునికి గౌరవనీయమైన న్యాయం కల్పించడం, నిందితుడికి చట్టపరంగా గట్టి శిక్ష విధించడం ద్వారా సమాజానికి స్పష్టమైన హెచ్చరిక ఇవ్వడం ప్రాసిక్యూషన్ విభాగం యొక్క ప్రాధాన్యమైన బాధ్యత" అని స్పష్టంగా తెలిపారు.

# 7,8న వినుకొండలో జరిగే జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

చిలకలూరిపేట,ఆగస్టు2,(ప్రభాతవార్త: వినుకొండ పట్టణంలో ఆగస్టు 7,8 తేదీలలో జరగనున్న పల్నాడుజిల్లా సిపిఐ రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయకార్య దర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ ఏరియా, పట్టణ మహాసభలు జరిగాయి. ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నా లేకపోయినా దేశంలో కోట్లాదిమంది పేద,బడుగు,బలహీనవర్గాల వారికి అండగా నిలిచేది కమ్యూనిస్ట్ పార్టీనేనని తెలిపారు. 11 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని అన్నారు. రైతులు అప్పులలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడవటానికి దేశంలో ఒక పెద్ద నియంతృత్వ పాలన సాగిస్తున్నదని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలదోసే ప్రయత్నం జరుగుతుందన్నారు. దేశంలో మహిళలపైనా, దళితులపైనా, చిన్నారులపైనా దాడులు, హత్యాచారాలు ఆపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు పేదలకు గ్రామాలలో 3సెంట్లు, పట్టణంలో 2సెంట్లు నివాసస్థలం ఇవ్వాలని అన్నారు. ఈనెల 5వ తేదీన స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ సభలో చిలకలూరిపేట ఏరియా కార్యదర్శిగా తాళ్లూరి బాబూరావు, సహాయ కార్యదర్శిగా బొంతా భగవాన్, పట్టణ కార్యదర్శిగా చెరుకుపల్లి నిర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు 11మంది ఏరియా కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. జిల్లా మహాసభలలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, మాజీ శాసనమండలి సభ్యుడు జల్లి విల్సన్, కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, జంగాల అజయ్‌కుమార్లు పాల్గొని ప్రసంగిస్తారని నాగేశ్వరరావు వివరించారు. చిలకలూరిపేట కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, కాసా రంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, సిపిఐ నాయకులు దాసరి వరహాలు, చౌటుపల్లి నాగేశ్వరరావు, లక్ష్మారెడ్డి, చంద్ర కొండలరావు, ఎలికా శ్రీనివాసరావు, బొంతా కోటేశ్వరరావు, షేక్ నన్నే, సయ్యద్‌నానా, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీరు నిల్వతో జ్వరాలు.. వెంటనే మురుగును తొలగించాలి

కొల్లిపర,ఆగస్టు 2 ప్రభాతవార్త: మండలంలోని తూములూరు మాదిగపల్లెలో మురుగునీరు స్తంభించిందని.. దీంతో కొందరికి విషజ్వరాలు వస్తున్నాయని..కావున వెంటనే మురుగునీరు



తొలగించాలని కొంతమంది గ్రామస్తులు డిప్యూటీ తహశీల్దార్ రాజేష్‌కు,డిప్యూటీ ఎంపీడీఓ భార్గవ్‌కు వినతి పత్రం అందజేసారు.మురుగునీరు తొలగించటంతో పాటు దోమల మందును పిచికారీ చేయించాలని..మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని కోరారు.వినతి పత్రం అందించిన వారిలో కొండమూడి జోస్ మాదిగ,ముక్కంటి మాదిగ,సురేంద్రమాదిగ,నలకుర్తి రాజేష్ మాదిగ,మున్నంగి సుమంత్ మాదిగ తదితరులు ఉన్నారు.

# మౌళిక వసతులు కల్పించాం..రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : జిల్లా ఆరోగ్య శాఖాధికారి రంగారావు

కొల్లిపర,ఆగస్టు 2 ప్రభాతవార్త: ప్రభుత్వం అందుతున్నాయా అని ఆరాతీసారు.వైద్యశాలలో రోగులకు నాణ్యమైన వైద్యం అందించటం కోసం రోగులకు కావాల్సిన మౌళిక వసతులు గురించి



తగిన మౌళిక వసతులు కల్పించిదని జిల్లా సమన్వయ ఆరోగ్యశాఖాధికారి రంగారావు అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు..ఆపరేషన్ దియేటర్..కాన్పుల వార్డులను పరిశీలించారు.స్థానికంగా ఎందరు డాక్టర్లు ఉంటున్నారని..రాత్రి వేళల్లో వైద్యులు ఉంటున్నారా..రోగులు రోజుకు ఎందరు వస్తున్నారని..రోగులకు సక్రమంగా మందులు వైద్యులను అడిగారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు.ఇక నుండి సీహెచ్‌సీలో ఎక్కువ కాన్పులు అయ్యే విధంగా వైద్యులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణి,వైద్యాధికారులు సుప్రియ,గంగాధర్,అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ధరఖాస్తును పరిశీలించాలి : డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్

కొల్లిపర,అగస్టు 2 ప్రభాతవార్త: సచివాలయానికి వచ్చే ప్రతిధరఖాస్తును పరిశీలించాలని డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్ అన్నారు.శనివారం మండల పరిధిలోని బొమ్మువాని పాలెం,అన్నవరం సచివాలయాలను ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు...సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది భాద్యతగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి



వంకరరావు,జగదీష్ వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు చార్జీలను వెంటనే తగ్గించాలి

### ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివసాంబిరెడ్డి

**కొల్లిపర,అగస్టు 2 ప్రభాతవార్త:** ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని ఏపి రైతు స ంఘం జిల్లా ఉపాద్యక్షుడు శివసాంబిరెడ్డి డిమాండ్ చేసారు.శనివారం మండల పరిధిలోని



చివలూరు,దావులూరు గ్రామాల్లో రైతు సంఘ నాయకులు మా ఇంటికి స్మార్ట్ మీటరు వద్దు..విద్యుత్ సర్దుబాటు చార్టీలు తగ్గించాలని కోరుతూ సంతకాలు సేకరణ చేసారు.ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ పాత మీట్లనరు కొనసాగించాలన్నారు.కార్యక్రమంలో భీమిరెడ్డి శివారెడ్డి,జొన్నల ప్రతాపరెడ్డి,కొల్లి వెంకటరెడ్డి,బొంతు శంకరరెడ్డి,అవుతు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి ప్రవర్తనతో మెలగాలి

**సత్తెనపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** విద్యార్థులు సత్ ప్రవర్తనతో మెలగాలని టౌన్ సి.ఐ. నాగమల్లేశ్వరరావు అన్నారు. శనివారం తోటివారితో స్నేహభావంతో నడుచుకోవాలన్నారు. కేసుల్లో ఉంటే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. అనంతరం ఎంపిసి, బైపిసి



కృష్ణవేణి కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. సి.ఐ. నాగమల్లేశ్వరరావు, ప్రముఖ సైకాలజిస్ట్ సుగంధరావు, ఎస్.ఐ. యష్న, కళాశాల డైరెక్టర్ వీరవల్లి శ్రీనివాసరావులు పాల్గొని విద్యార్థులకు తమ సందేశాలను ఇచ్చారు. దూర అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించిన టి.సాయికౌసిక్, పఠాన్ జహీర్‌ఖాన్, కొలిశెట్టి జయసాయికృష్ణ, షేక్.జెకియాసుల్తానాలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ ఘంటా శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, రావిపాటి శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 'ఇన్‌స్పైర్ మనక్' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణ

**రొంపిచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :** 'ఇన్‌స్పైర్ మనక్' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేసానుపల్లి గ్రామంలోని ఎంఏఎం కళాశాల ఆవరణలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'ఇన్‌స్పైర్ మనక్' నామినేషన్లు జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు, కేజీబీవి, మోడల్ పాఠశాలలు, ఎంపిఎల్, యూపి పాఠశాలల నుండి విద్యార్థులు కనీసం ముగ్గురు పాల్గొనే విధంగా నామినేషన్ చేయాలన్నారు. ఉపాధ్యాయులందరూ అప్‌డేట్ అవ్వాలని సూచనలు చేశారు. విద్యార్థులలో నూతన ఆలోచనలు, వారిని పరిశోధనాత్మక రంగం వైపు ప్రోత్సహించాలన్నారు. సైన్స్ ఉపాధ్యాయులందరూ ప్రయోగాలకు అవసరమైన మెటీరియల్‌ను సమకూర్చుకోవాలని తెలియజేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్యను పరిష్కరించడం, నూతన ఆలోచనలు, ఆవిష్కరణలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, డిఎస్ఓ ఎస్.రాజశేఖర్, ఏఏ మధుకుమార్, సి.హెచ్.వీరప్పయ్య, సీతారామయ్య, శ్రీనివాసరావు, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# కెరిడ్జ్ పాఠశాలలో రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలు

**రొంపిచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :** కెరిడ్జ్ పాఠశాలలో రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలియజేశారు. ఆగస్టు 3వతేదీ ఆదివారం నుండి ఫ్లోర్‌బాల్ పోటీలలో అండర్-14, అండర్-19 బాల బాలికల పోటీలను వేర్వేరుగా నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. రాష్ట్ర నలుమూలల నుండి 16 జిల్లాలలోని 250 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. పోటీలను రూరల్ సి.ఐ. రామకృష్ణ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులు సెప్టెంబర్ 4,5,6,7 తేదీలలో బీహార్‌లో జరిగే జాతీయస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలలో పాల్గొంటారని ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. డైరెక్టర్ కె.నాసరయ్య, ప్రిన్సిపాల్ బర్నబాస్, క్యాంపస్ ఇన్‌చార్జి కోట బాపూజీ, పి.డి. కిషోర్‌బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో అవగాహన సదస్సు

**ఫిరంగిపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ గౌరవగుప్తా మాట్లాడారు. ఆధునిక ఔషధ శాస్త్రంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పాత్ర ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. పరిశోధనలు, ఔషధ తయారీ, వ్యాధి నిర్ధారణ రంగాలలో ఏఐ వాడకాన్ని విశ్లేషించారు. పిల్లల నుండి పిక్సెల్స్ వరకు అనే అంశాన్ని శాస్త్రవేత్తలు దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తున్నారన్నారు. కార్యదర్శి శాంతి - శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఆచరణలోకి తీసుకురావాలో వివరించారు. ప్రిన్సిపాల్ పి.భార్గవభూషణ్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఎన్‌సి అండ్ కెఆర్ కళాశాలలో ఎన్‌సిసి క్యాడెట్స్‌కు బి సర్టిఫికెట్లు ప్రధానం

నకరికల్లు, ఆగస్టు 2 ప్రభాతవార్త : పిఎన్‌సి అండ్ కెఆర్ కళాశాలలో ఎన్‌సిసి క్యాడెట్స్‌కు బి సర్టిఫికెట్లు ప్రధానం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 23వ ఏ ఎన్‌సిసి బెటాలియన్ చీరాలలో ఫిబ్రవరిలో నిర్వహించిన ఎగ్జామ్‌లో తమ విద్యార్థులకు బి సర్టిఫికెట్లకు అర్హత సాధించడం జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ మేజర్ జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించడం సంతోషంగా ఉందన్నారు. హవల్దార్ వెంకటేష్‌కుమార్, వీరేష్ పాల్గొని విద్యార్థులకు ధృవ పత్రాలను అందించారు. కోశాధికారి డాక్టర్ అన్నపూర్ణమ్మ, జాయింట్ సెక్రటరీ పాలడుగు శ్రీనివాసప్రసాద్, సెక్రటరీ ప్రేమ్‌చంద్, ఎన్‌సిసి ఆఫీసర్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ విద్యార్థులను అభినందించారు.

# రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎఎంసి వైస్ చైర్మన్ ధర్మవరపు

**అద్దంకి , ఆగస్టు 2 ప్రభాతవార్త :** రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ధర్మవరపు నాగేశ్వరరావు అన్నారు. అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎఎంసి ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు మూడు విడతలలో ఒక్కో కుటుంబానికి పి.యం.కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం రైతులకు బిందు, తుంపర సేద్య పరికరాలు రాయితీ పై అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగినేని రామకృష్ణ మాట్లాడుతూ పొగాకు రైతులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేస్తున్నదని, దానికొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు.80 శాతం రాయితీ పై వ్యవసాయ డ్రోన్ లు అందిస్తున్నారని తెలిపారు.అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలో 40,288 మంది రైతు కుటుంబాలకు 27.62 కోట్ల రూపాయలు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ సహాయం రైతుల ఖాతాలలో జమచేసినట్లు తెలిపారు. తహసీల్దార్ శ్రీచరణ్ మాట్లాడుతూ జిల్లాలో ఈ పథకం ద్వారా ఎక్కువమంది రైతులు అద్దంకి నియోజవర్గం వారే వుండటం పట్ల ఆయన ఆనందం వ్యక్తం, చేస్తూ ఇంకా ఎవరైనా ఆధార్ తప్పుగా ఉన్న రైతులు వెంటనే తహసీల్దార్ కార్యాలయం లో సంప్రదించాలని,చనిపోయిన రైతులు కూడా వారి కుటుంబాలకు ప్రాపర్ పర్సన్ సర్టిఫికెట్ తీసుకొని వారు కూడా ప్రభుత్వ పథకం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ లింక్ కానీ రైతులు ఇంకా మండలం లో 200 మంది ఉన్నారని వారు కూడా వెంటనే బ్యాంకు లో ఎన్‌పిసిఐ చేయించుకుంటే వారికి కూడా డబ్బులు జమ చేయబడతాయని తెలిపారు.కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ లు కంపా రజినీ, మాగులూరి తిరుపతమ్మ,షేక్ జహీరా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి,కొరిశపాడు వ్యవసాయాధికారి రామ్మోహన్ రెడ్డి, జె పంగులూరు వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, బల్లికురవ వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభల్ని జయప్రదం చేయండి

### - ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసిన్ పిలుపు

**కనిగిరి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఈనెల 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఒంగోలు నగరంలో నిర్వహించనున్న కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ పిలుపునిచ్చారు. శనివారం కనిగిరిలోని దర్శి చెంచయ్య భవనంలో జరిగిన అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి కే.శ్రీదేవి అధ్యక్షత వహించగా, సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఆవిర్భావం అనంతరం ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభలు జరగడం ఇదే తొలి సారి. మహాసభలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించి, ప్రజల మధ్య కమ్యూనిస్టు ఉద్యమానికి మరింత బలాన్ని కలిగించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఈ మహాసభల్లో వేయి మంది కళాకారులు పాల్గొని 100 గొంతులు- 100 డప్పులతో ఘనమైన జానపద ప్రదర్శనలు ఇవ్వనున్నారని ఆయన వెల్లడించారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, వందేమాతరం శ్రీనివాస్, నల్లపూసలు బాబ్జి, ఏపూరి సోమన్న లాంటి ప్రముఖ కళాకారులతో పాటు గిరిజన నృత్యాలు, కోలాటం, గొల్లసుద్దులు లాంటి జానపద కళారూపాలు ప్రేక్షకులను అలరించనున్నాయని వివరించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు కుమారి, మానస, దీపిక, జులేఖ, స్కూల్ ఆయాల సంఘం జిల్లా నాయకురాలు దాసరి సునీత, మహిళా సంఘం నాయకులు షేక్ బషీరా, రామనబోయిన అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నసీర్ ద్వారానే మైనార్టీల సంక్షేమం

### అసెంబ్లీ కమిటీ ఛైర్మన్‌గా ఎంపిక కావడం పట్ల పలువురి అభినందనలు

గుంటూరు తూర్పు, ఆగస్టు 2 (ప్రభాతవార్త) : ప్రజాసేవక పునరంకితమైతే పదువులు వెతుక్కుంటూ వస్తాయని చెప్పడానికి తూర్పు ఎమ్మెల్యే అంజుమ్, ఏ ఇస్లామియా కమిటీ గొప్ప చరిత్ర పేర్కొన్నారు. కేవలం మధ్యాహ్న భోజనమే కాకుండా విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి అందించడంతో పాటు మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల



అధ్యక్షులు మొహమ్మద్ నసీర్ నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నసీర్ అసెంబ్లీ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన సందర్భంగా శనివారం స్థానిక అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంజుమన్ ఏ ఇసామియా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంజుమన్ పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. ఈ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు ఒక పట్ల అంకితభావం కలిగిన నాయకులుకు పదువులు వన్నె తెస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నసీర్ ద్వారానే మైనార్టీల అభివృద్ధి సంక్షేమం సాధ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. కార్యక్రమంలో సైదా జహీద్, రఫీ, షోకత్, బషీ, మాకబూల్, షరీఫ్, డాక్టర్ అన్వార్, మౌలానా, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం అమలు పట్ల జనసేన నాయకులు హర్షం

**నరసరావుపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** అన్నదాత సుఖీభవ పథకం రాష్ట్రంలో అమలు చేయడం పట్ల జనసేన నాయకులు అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, కృష్ణం శెట్టి గోవిందులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజన నిధులు



రూ.2000 లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5000లు కలిపి రైతుల ఖాతాలలో రూ.7000లు జమ చేయడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన అన్నదాత సుఖీభవ అందించడం హర్షణీయమన్నారు. దీంతో పాటు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందించాలని, ఎక్కడా లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నైస్ శిక్షణ సంస్థ అభ్యర్థుల ప్రతిభ

**గుంటూరు విద్య,ఆగష్టు 2,ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు కానిస్టేబుల్ ఎంపిక మెయిన్ పరీక్ష ఫలితాల్లో నైస్ శిక్షణా సంస్థ అభ్యర్థులు అత్యుత్తమ ప్రతిభను కలబరిచి ఉద్యోగాలను పొందారని నైస్ శిక్షణ సంస్థ డైరెక్టర్ పులిపాటి నగేష్ తెలిపారు.శనివారం శిక్షణా సంస్థ కార్యాలయంలో జరిగిన ఆయన అభ్యర్థుల అభినందన సభలో నగేష్ మాట్లాడారు.ఈ ఫలితాల్లో 12మంది అభ్యర్థులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారని తెలిపారు.వి.వెంకటేష్ 144 మార్కులు,కే.యువరాజు 136, షేక్ నాగులుమీరా 135,శివ నాగేశ్వరరావు 129,సిహెచ్ గోపి 128,ఎం.నాగరాజు 122,డి.దినేష్ 110 మార్కులు సాధించి సివిల్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని నగేష్ పేర్కొన్నారు.ఆర్.చిన్నా,డి,కల్యాణ్,డి,మనోహర్,వి,కృష్ణ,కొండల రెడ్డిలు ఏపిఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను నైస్ శిక్షణా సంస్థ అధ్యాపక బృందం బయాలజీ అధ్యాపకులు రాజు,చరిత్ర అద్యాపకులు సతీష్,జివిఆర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ తురక వీరయ్య తదితరులు అభినందించారుజ

# కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణం

**గుంటూరు కల్చరల్,ఆగష్ట 2,ప్రభాతవార్త :** స్థానిక ఆర్ అగ్రహారంలోని శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో శనివారం శ్రీ కన్యకా పరమేశ్వరీ భక్త బృందం మరియు వామనాశ్రమ స్వామీజీ వారి ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం,పుష్పయాగం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ శ్రీనివాస కల్యాణంలో దేశం నలుమూలల నుండి వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు.వామనాశ్రమ స్వామీజీ మాట్లాడుతూ శ్రీనివాస కళ్యాణం చేయడం వలన సంతానం లేని దంపతులకు సంతానం కలుగుతుందని,ఈ కళ్యాణం చేయడం వలన భక్తులు సంపద ఐశ్వర్యములను పొందుతాయని శ్రీనివాస కళ్యాణం వలన



వివాహం యొక్క పవిత్రతను మరియు కుటుంబ విలువలను పెంపొందిస్తుందని తెలిపారు.శ్రీనివాస కళ్యాణాన్ని తిరుపతికి చెందిన వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రవచనకర్త అనంతలక్ష్మి శ్రీనివాస వైభవం గురించి భక్తులకు తెలియజేశారు.కార్యక్రమం అనంతరం వామనాశ్రమ స్వామిజీ భక్తులను ఆశీరవ్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో తటపర్తి రాంబాబు,నేరెళ్ళ హరి,ఎల్ఎస్ఆర్ ఆంజనేయులు, మహాంకాళీ శ్రీనివాసరావు, బాపారావు,రఘు, జుజ్జూరు శ్రీనివాసరావు,లక్ష్మీ సుబ్బారావు,సురేష్, త్రిపురమల్లు వాణి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని యువకుడు మృతి

**కొరిశపాడు , ఆగస్టు 2 ప్రభాతవార్త :** గ్రానైట్ ఫ్యాక్టరీ కి కూలీల ను తరలించే మినీ బస్సు ఢీకొనగా యువకుడు మరణించిన సంఘటన మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం జరిగింది వివరాలలోకి వెళ్తే అనమనమూరు గ్రామానికి చెందిన కవల సాంబశివరావు దర్జీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో గ్రామంలోని మేదరమెట్ల గ్రామంలోని పాత జాతీయ రహదారిలో తన మోటార్ బైక్ పై వస్తుండగా ఎస్ బి కళ్యాణ మండపం ఎదురుగా గుండ్లపల్లి గ్రూప్ సెంటర్లోని గ్రానైట్ ఫ్యాక్టరీకి కూలీలను తరలించే మినీ బస్సు ఎదురుగా వచ్చే ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో సాంబశివరావు 45 సంవత్సరాలు నుదురుకు బలమైన గాయాలు కాగా ఘటనా స్థలిలోని మరణించాడు ప్రమాద వార్త తెలుసుకున్న మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాల తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి- సుబ్బారావును అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**దర్శి, ఆగష్టు 2, ప్రభాతవార్త :** అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి దర్శి మండలంలోని వీరాయపాలెం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఘనంగా సన్మానించిన దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు. దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, టీడీపీ సీనియర్ నాయకులు కడియాల రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని హెలిప్యాడ్ ప్రాంగణం వద్ద మెమోంటోని అందజేసి దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి- సుబ్బారావు. ఈ సందర్భంగా ఇరువురిని సీఎం అభినందించారు.

# నేడు అద్దంకి పట్టణంలో విద్యుత్‌కు అంతరాయం

అద్దంకి , ఆగష్టు 2 ప్రభాతవార్త : అద్దంకి పట్టణంలో నూతన పరివర్తకం ఏర్పాటుకు, మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలోని వాటర్ ట్యాంకర్ కూల్చివేత కారణంగా గీతమందిర్ రోడ్, మున్సిపల్ ఆఫీస్ చుట్టుపక్కల ప్రాంతాలు, బంగ్లా రోడ్ చుట్టుపక్కల ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందని, డి.ఇ.ఇ. ఎం. దామోదరం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు పట్టణవాసులు ఈ విషయమును గమనించి తగు ముందస్తు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

GNT 12 Pg_3-8pg10.qxd 8/3/2025 1:25 AM Page 1





# ప్రో కబడ్డీకి రంగం సిద్ధం

## 29 నుండి ప్రారంభం

### విశాఖ సహా సహా 4 నగరాల్లో టోర్నీ

### తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య తొలి మ్యాచ్

**న్యూఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పికెఎల్) 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు నిర్వాహకులు ప్లాన్ రెడీ చేశారు. ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ ప్రోలీగ్ టోర్నమెంట్ ఈ నెల 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. పికెఎల్ టోర్నమెంట్ ఈ నెల 29 నుండి అక్టోబర్ 23 వరకు నాలుగు నగరాల్లో జరగనుంది. వైజాగ్‌లో మొదటి విడత మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై, చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ఇందులో భాగంగా వైజాగ్ (ఈ నెల 29 నుండి సెప్టెంబర్ 11 వరకు), జైపూర్ (సెప్టెంబర్ 12, 28), చెన్నై (సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 12 వరకు), ఢిల్లీ (అక్టోబర్ 13 నుండి 23 వరకు) మొత్తం 108 లీగ్ దశ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా, ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌ల్లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. డిఫెండింగ్ చాంపియన్స్ హర్యానా స్టీలర్స్ ఈ నెల 31న బెంగాల్ వారియర్స్ మ్యాచ్‌తో టైటిల్ వేటను మొదలుపెట్టనున్నారు. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు.

## వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌గా

# భారత్ మహిళల టీం

### రెండోసారి దక్కిన టైటిల్.. ఫైనల్‌కు పురుషుల జట్టు

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ మహిళా జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే భారత్ పురుషుల జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. భారత్ మహిళల జట్టు టైటిల్‌ను గెలుచుకోవడం వరుసగా ఇది రెండోసారి. ఈ టోర్నీలో రెండు స్వర్ణాలు, మూడు రజతాలు, ఒక కాంస్యంతో సహా మొత్తం ఆరు పతకాలను సాధించింది. ఇక హెవీవెయిట్ రెజ్లర్ లాకీ 110 కిలోల ఫ్రీస్టైల్ విభాగంలో భారత్ పురుషుల జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లి, వ్యక్తిగత ప్రపంచ టైటిల్ కోసం పోటీలో నిలిచింది. 43 కిలోల విభాగంలో రచన స్వర్ణంతో ప్రచారాన్ని ప్రారంభించడంతో భారత మహిళల పతకాల జోరు ప్రారంభమైంది. ఆమె ఫైనల్‌లో చైనాకు చెందిన జిన్ హువాంగ్‌ను ఓడించింది. ఆ తర్వాత కొద్దిసేపటికే, అశ్విని విష్ణోయ్ 65 కిలోల బరువు విభాగంలో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ముఖయ్యో రఖిమ్జోనోవాపై నిర్ణయాత్మక విజయంతో రెండవ బంగారు పతకాన్ని జోడించింది.



57 కిలోల ఫైనల్‌లో కజకిస్తాన్‌కు చెందిన మధ్ఖియా ఉస్మానోవా చేతిలో ఒక పాయింట్ తేడాతో ఓడిపోయిన తర్వాత రజతం సాధించిన మోనితో భారతదేశం బలమైన ప్రదర్శన కొనసాగింది. 73 కిలోల విభాగంలో, చైనాకు చెందిన వెంజిన్ క్యూ చేతిలో ఓటమితో ముగిసిన పట్టుదల ప్రచారం తర్వాత కాజల్ కూడా రజతంతో సంతృప్తి చెందింది. కోమల్ వర్మ 49 కిలోల విభాగంలో కాంస్య పతకంతో తన ప్రదర్శనను ముగించింది, తన పతక పోరులో అన్వెలినా బుర్కినాను ఓడించి భారతదేశం యొక్క ఐదవ పతకాన్ని కైవసం చేసుకుంది. ఆ ఊపు ఇప్పటి వరకు కొనసాగింది. భారత్‌కే చెందిన యషిత 61 కిలోల విభాగంలో ఫైనల్‌కు చేరుకుంది. సాంకేతిక ఆధిపత్యం ద్వారా ఆమె డిఫెండింగ్ ఛాంపియన్ అమెరికాకు చెందిన తైనా ఫెర్నాండెజ్ చేతిలో ఓడిపోయింది. కానీ ప్రశంసనీయమైన రజతం సాధించింది. 69 కిలోల కాంస్య పతక పోటీలో, మనీషా ఉక్రెయిన్‌కు చెందిన సోలోమియా పెట్రివ్‌ను ఓడించలేక పోయింది.

## మకావు ఓపెన్‌లో భారత్‌కు డబుల్‌హార్ట్ బ్రేక్

### తరుణ్, లక్ష్యసేన్ నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** 2025మకావు ఓపెన్ సూపర్ 300లో భారత బ్యాడ్మింటన్‌కు ఇది నిరాశపరిచే రోజు. శనివారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆటగాళ్లు మానేపల్లి తరుణ్, లక్ష్య సేన్ ఇద్దరూ పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో ఓటమిపాలై మకావులో టైటిల్ ఆశలకు ముగింపు పలికారు. అంతకుముందు రోజు, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 47వస్థానంలోఉన్న తరుణ్ గంటా 21 నిమిషాల పాటు సాగిన మూడు గేమ్‌ల ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో మలేషియాకు చెందిన జస్టిన్ హోహ్ చేతిలో ఓడిపోయాడు. మొదటి గేమ్‌ను చేజిక్కించుకున్నప్పటికీ, నిర్ణయాత్మక మ్యాచ్‌లో వరుస తప్పిదాల నుండి కోలుకోలేక తరుణ్ చివరికి 21-19, 16-21, 16-21 తేడాతో ఓడిపోయాడు. 23 ఏళ్ల భారతఆటగాడు పటిష్టంగా ఆట ప్రారంభించి తొలి గేమ్‌లో 11-6 ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. హోహ్18 పాయింట్లతో తిరిగి సమంచేసినప్పటికీ, తరుణ్‌మంచి ప్రదర్శనతో మొదటి గేమ్‌ను స్పష్టమైన స్ట్రెయిట్ రిటర్న్‌తో ముగించాడు. కానీ మలేషియా ఆటగాడు రెండవ గేమ్‌లో పరిస్థితిని మార్చాడు, తరుణ్ తప్పుగా అంచనా వేసిన షాట్లు, అనవసరమైన తప్పిదాలను సద్వినియోగం చేసుకున్నాడు. నిర్ణయాత్మక మ్యాచ్‌లో, తరుణ్ మళ్ళీ ప్రారంభంలోనే ముందంజలో ఉన్నాడు కానీ ప్రత్యర్థి ఒత్తిడి తట్టుకోలేకపోయాడు. హోహ్ ఆట మధ్యలో విరామం తర్వాత ముందుకు దూసుకెళ్లి, తెలివైన డ్రాప్ షాట్‌తో మ్యాచ్‌ను ముగించాడు. ఇక టోర్నమెంట్‌లో భారత్ యొక్క అగ్ర ఆశ అయిన లక్ష ్య సేన్, ఇండోనేషియాకు చెందిన రైజింగ్ స్టార్ అల్వి ఫర్హాన్ చేతిలో 45 నిమిషాల కంటే తక్కువ వ్యవధిలో 16-21, 9-21 తేడాతో వరుస గేమ్‌లలో ఓడిపోయాడు. ఆరంభం నుంచే ఫర్హాన్ ఆధిపత్యం చెలాయించాడు. మొదటి గేమ్ తర్వాత, ఇండోనేషియా ఆటగాడు రెండవ గేమ్‌తో ఓడిపోయినా, భారత ఆటగాడు లక్ష్యసేన్‌కు ఊపును పెంచుకునే అవకాశం ఇవ్వకపోవడంతో చివరకు ఓటమి తప్పలేదు. ఈ విధంగా తరుణ్, లక్ష ్య ఇద్దరూ ఓటమి పాలవడంతో, మకావు ఓపెన్ 2025లో పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ ప్రచారం సెమీఫైనల్ దశలో ముగిసింది.



## స్టార్ కంటెండర్ ఫైనల్స్‌కు

# మనుష్-దియా

### మహిళల డబుల్స్ మనికా- స్వస్తిక ఓటమి

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి స్టార్ కంటెండర్ ఫోజ్ డో ఇగువాకు 2025లో భారతదేశం టేబుల్ టెన్నిస్ చరిత్ర సృష్టించింది. భారతీయ డబుల్స్ జోడీ ఫైనల్స్‌కు చేరుకోవడం ఒక మైలురాయిగా నిలిచింది. బ్రెజిల్‌లో శనివారం జరిగిన ఈవెంట్‌లో భారత ఆటగాళ్ళు మిక్స్‌డ్ డబుల్స్, పురుషుల డబుల్స్ రెండింటిలోనూ ఫైనల్స్‌కు చేరుకోవడం ఇదే మొదటిసారి. మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రపంచ నంబర్ 10, డ్రాలో మొదటి సీడ్‌గా నిలిచిన మనుష్ షా-దియా చిటాలే మంచి సమన్వయాన్ని ప్రదర్శించారు. వారు సెమీఫైనల్లో చిలీకి చెందిన నాల్గవ సీడ్‌జంట నికోలస్‌బుర్గోస్-పాలినా వేగాను 3-0 తేడాతో ఓడించారు (11-7, 11-2, 11-7). అంతకుముందు, వారు ప్రారంభ రౌండ్‌లో బై పొందారు. క్వార్టర్ ఫైనల్స్‌లో చిలీకి చెందిన గుస్తావో గోమెజ-డానియేలా ఒర్టెగాలను ఓడించారు. ఇక పురుషుల డబుల్స్‌లో, టాప్ సీడ్ భారత జంట మానవ్ ఠక్కర్-మనుష్ షా (ప్రపంచ 10వ ర్యాంక్) ఫైనల్‌కు చేరుకున్నారు. 16వ రౌండ్‌లో జపాన్‌కు చెందిన క్వాలిఫయర్లు సతోషి ఐడా-మిజుకి ఓయికావాపై 3-1 తేడాతో విజయం సాధించి, ఆ తర్వాత క్వార్టర్ ఫైనల్స్‌లో ఫ్రాన్స్‌కు చెందిన ఫ్లోరియన్ బౌర్రస్సాడ్-లిలియన్ బార్డెట్‌పై 3-2 తేడాతో విజయం సాధించారు. సెమీఫైనల్లో, వారు చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ యాన్‌చెంగ్-కువో గువాన్‌హాంగ్‌లను ఐదు గేమ్‌ల హోరాహోరీ పోరులో (5-11, 11-9, 11-6, 8-11, 11-5) ఓడించారు. కాగా మహిళల డబుల్స్‌లో మానికా బాత్రా-స్వస్తిక ఘోష్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు కానీ దక్షి ణ కొరియాకు చెందిన జూ చియోన్‌హుయ్-లీ యున్‌హ్యే చేతిలో ఓడిపోయారు. కాగా ఈ స్టార్ కంటెండర్ టోర్నీలో భారత్ సింగిల్స్ ప్రచారం ఇంకా కొనసాగుతోంది. మహిళల సింగిల్స్‌లో మానికా బాత్రా 16వ రౌండ్‌కు చేరుకోగా, పురుషుల సింగిల్స్ డ్రాలో హర్మీత్ దేశాయ్, మనుష్ షా కూడా 16వ రౌండ్‌లోకి ప్రవేశించారు.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్: భారత్ టెన్నిస్ జట్లకు అర్హత


**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్-2026లో భారత టేబుల్ టెన్నిస్ జట్లుకు చోటు లభించింది. నేపాల్‌లోని ఖాట్మండులో శనివారం జరిగిన 2025 దక్షిణాసియా ప్రాంతీయ ఛాంపియన్‌షిప్‌లలో ఆధిపత్య ప్రదర్శనలు ఇచ్చిన తర్వాత భారత పురుషులు, మహిళల టేబుల్ టెన్నిస్ జట్లు లండన్‌లో జరిగే 2026 ప్రపంచ టీమ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లకు (డబ్ల్యూటిటిసి) అర్హత సాధించాయి. ఐదు దేశాల రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో పోటీ పడిన రెండు భారత జట్లు అజేయంగా నిలిచాయి. బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ మరియు మాల్దీవులపై 3-0 తేడాతో ఒకేలాంటి విజయాలను నమోదు చేసి, గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచాయి. డబ్ల్యూటిటిసి కోసం ఏకైక దక్షిణాసియా కోటాను కైవసం చేసుకున్నాయి. ఆకాష్‌పాల్, రోనిత్ భంజా, అనిర్బన్ ఘోష్, అభినంద్ ప్రధివాధి, మరియు దివ్యాన్ష్ శ్రీవాస్తవలతో కూడిన భారత పురుషుల జట్టు గ్రూప్ దశలో ఒక్క మ్యాచ్ కూడా వదులుకోకుండా 4 టైలలోనూ ఆధిపత్యం చెలాయించింది.



ప్రతి మ్యాచ్ 3-0 స్కోరుతో ముగిసింది, ఇది జట్టు యొక్క సాంకేతిక పదును మరియు వ్యూహాత్మక నియంత్రణను ప్రతిబింబిస్తుంది. అలాగే మహిళల జట్టు ఆధిపత్యాన్ని ప్రతిబింబించింది. కృత్వికా సిన్హా, సెలీనా సెల్వకుమార్, తనీషా కోటేచా, సయాలి వాని మరియు సిండ్రెలా దాస్ లతో కూడిన భారత్ మహిళల జట్టు కూడా అదే ప్రత్యర్థులపై 3-0 తేడాతో క్లీన్ విజయాలు సాధించారు. ఆ జట్టు మ్యాచ్‌లలో స్థిరమైన ఫామ్ మరియు అనుకూలతను ప్రదర్శించింది.

# ట్రంప్‌ను నమ్మొద్దు.. భారత్ ఆర్థిక వ్యవస్థ ఓకే: ఎఐ


**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** భారత్‌ది డెడ్ ఎకానమీ అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన సంచలన వ్యాఖ్యలను ఆయన సొంత దేశంలోనే అభివృద్ధి చేసిన కృత్రిమ మేధ (ఎఐ) ప్లాట్‌ఫామ్‌లు ఖండించాయి. భారత ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా లేదని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా ఉందని స్పష్టం చేశాయి. భారత దిగుమతులపై 25 శాతం భారీ సుంకం (టారిఫ్) విధిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అమెరికాకు చెందిన ఐదు ప్రముఖ ఏఐ ప్లాట్‌ఫామ్‌లైన చాట్‌జీపీటీ, గ్రోక్, జెమిని, మెటా ఎఐ, కోపైలట్‌లను భారత్‌ది డెడ్ ఎకానమీయా? అని ప్రశ్నించింది. దీనికి అవన్నీ ఏకగ్రీవంగా లేదు అనే సమాధానం ఇచ్చాయి. భారత ఆర్థిక వ్యవస్థ చచ్చి పోలేదు, చాలా చురుగ్గా, ప్రతిష్ఠాత్మకంగా ఉంది అని చాట్‌జీపీటీ చెప్పగా, అసలు ఆ మాటే నిజం కాదు, దానికి పూర్తి భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి అని




కోపైలట్ తేల్చి చెప్పింది. భారత ఆర్థిక వ్యవస్థ పతనం కాలేదు. ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉంది అని గ్రోక్ తెలిపింది. భారత ఆర్థిక వ్యవస్థ బలమైన వృద్ధితో దూసుకెళ్తోంది అని జెమిని అంది. అలాగే మెటా ఏఐ కూడా భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ఇది ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటి అని చెప్పింది. ఇలా అమెరికన్ ఎఐ ప్లాట్‌ఫామ్‌లన్నీ కూడా ఒకే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ మాటలు అబద్ధమని తేల్చేశాయి.

# టెస్లాకు రూ.2,100 కోట్ల ఫైన్

**వాషింగ్టన్, ఆగస్టు 2:** అమెరికాకు చెందిన దిగ్గజ ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ సంస్థ టెస్లాకు భారీ జరిమానా పడింది. 2019 నాటి రోడ్డు ప్రమాదం కేసులో టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థ తప్పిదమే ప్రమాదానికి కారణమని ఫ్లోరిడా కోర్టు నిర్ధరించింది. దీంతో బాధితులకు 242 మిలియన్ డాలర్ల పరిహారం (భారత కరెన్సీలో దాదాపు రూ.2,100కోట్లు) చెల్లించాలని కంపెనీని ఆదేశించింది. నాటి ప్రమాదంలో ఓ యువతి మృతి చెందగా.. మరో వ్యక్తి గాయపడ్డారు. 2019లో ఫ్లోరిడాలోని కీలార్గోలో ఈ ఘటన చోటు చేసుకుంది. జార్జ్ మెక్‌గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళ్తూ అధునాతన ఆటోపైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యలో తన మొబైల్ ఫోన్ కారులో కింద పడిపోయింది. ఎలాగూ కారు ఆటోపైలట్ మోడ్‌లోనే ఉందని భావించిన జార్జ్.. కిందకు వంగి ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో కారు అదుపుతప్పి పక్కనే పార్క్ చేసి ఉన్న ఓ కారును ఢీకొట్టి ఇద్దరు వ్యక్తుల పైకి దూసు కెళ్లింది. ఈ ఘటనలో ఓ 22 ఏళ్ల యువతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయ పడ్డాడు. ప్రమాద తీవ్రతకు యువతి మృతదేహం 75 అడుగుల దూరంలో ఎగిరిపడింది.




ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించాయి. దీనిపై సుదీర్ఘవిచారణ తర్వాత తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు వెలువరించింది. ఈ ప్రమాదానికి గానూ బాధితుల కుటుంబాలకు 329 మిలియన్ డాలర్ల నష్టపరి హారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశిం చింది. ఆటోపైలట్ వ్యవస్థ తప్పిదం కూడా ప్రమాదానికి ఓ కారణమేనని గుర్తించిన కోర్టు.. ఇందుకు గానూ పరిహారంలో మూడోవంతు అంటే దాదాపు 242 మిలియన్ డాలర్లు టెస్లా కంపెనీ చెల్లించాలని ఆదేశించింది. మిగతా మొత్తం సదరు వాహనడ్రైవర్ ఇవ్వాలని స్పష్టం చేసిం ది. అయితే, ఈతీర్పుపై అప్పీల్ చేయనున్నట్లు టెస్లా తెలిపింది.

# స్వదేశీ జెట్ ఇంజిన్ల తయారీపై జొమాటో ఆసక్తి

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో వ్యవస్థాపకుడు, సిఇఒ దీపిందర్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మద్దతిస్తున్న ఏవియేషన్ స్టార్టప్ ఎల్‌ఎటి ఏరోస్పేస్ భారత్‌లో సొంత గ్యాస్ టర్బైన్ ఇంజిన్‌ను నిర్మించేందుకు సిద్ధమవుతోందని చెప్పారు. బెంగళూరులో ఒక ప్రొపల్షన్ రీసెర్చ్ టీమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో టర్బైన్లు, రోటర్లు, కంట్రోల్ సిస్టమ్స్‌ను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉన్న వారికోసం అన్వేషిస్తున్నట్లు దీపిందర్ గోయల్ తన లింక్డ్‌ఇన్




పోస్ట్‌లో పేర్కొన్నారు. మేడ్-ఇన్-ఇండియా గ్యాస్ టర్బైన్ ఇంజిన్‌ను నిర్మించాలని కంపెనీ లక్ష్యంగా ఉంది. మన ఏరో స్పేస్ రంగంలో కీలక మార్పులకు తాను సిద్ధంగా ఉన్నట్లు దీపిందర్ గోయల్ అన్నారు. స్వదేశీ గ్యాస్ టర్బైన్ ఇంజిన్‌ల తయారీలో భారతీయ ఇంజినీర్లకు పూర్తిగా స్వేచ్ఛ ఇస్తామని, ఒకవేళ విఫలమైనప్పటికీ, వారికి తిరిగి అవకాశాలు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఇంజినీర్లకు తగిన ప్రోత్సాహకాలు కూడా ఉంటాయని గోయల్ వెల్లడించారు. గతంలో భారత్ స్వదేశీ గ్యాస్ టర్బైన్ ఇంజిన్ నిర్మించేందుకు ప్రయత్నించిందని, అయితే ఎల్‌ఎటి మళ్లీ దానికోసం ముందుకొచ్చింది. ఎల్‌ఎటి ఏరోస్పేస్ పరిశోధనా కేంద్రం దహన, టర్బోమెషినరీ, థర్మల్ సిస్టమ్‌లు, మెటీరియల్స్‌తో కూడిన ప్రయోగశాలలతో ఏర్పాటైంది. ఇక్కడ ఇంజినీర్లు అవసరమైన ఆవిష్కరణలకు వీలు కల్పిస్తుందని దీపిందర్ గోయల్ వివరించారు. కంపెనీ చేపట్టే పరిశోధనలకు ఏ వ్యాపార సంబంధిత వ్యక్తులూ నాయకత్వం వహించరని, ఇంజినీర్ల చేతుల్లోనే వీటి నిర్వహణ ఉంటుందని గోయల్ స్పష్టం చేశారు. కాగా, ఇది వరకు 1986లో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ప్రారంభించిన కావేరీ ఇంజిన్ ప్రోగ్రామ్, భారత లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తేజస్ కోసం స్వదేశీ జెట్ ఇంజిన్‌ను అభివృద్ధికి పనిచేసింది. సాంకేతిక సవాళ్లు, ఆలస్యం వల్ల ఇది పూర్తవలేదు.

# మెటా తీరుతో ఇతర కంపెనీలు నాశనం

**వాషింగ్టన్, ఆగస్టు 2:** కృత్రిమ మేధ (ఎఐ) విభాగంలో కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రపంచవ్యాప్తంగా టాలెంట్ హంటింగ్ అనూహ్య స్థాయికి చేరుకుంది. ఓపెన్‌ఎఐ అగ్ర నిపుణులను ఆకర్షించడానికి మెటా 100 మిలియన్ డాలర్ల అంటే సుమారు రూ.870 కోట్లు బోనస్‌ను సైతం ఆఫర్ చేస్తున్న తరుణంలో ఆంత్రోపిక్ సిఇఒ డారియో అమోడీ తన ఉద్యోగులకు పంపిన అంతర్గత ఇ-మెయిల్ వైరల్‌గా మారింది. మెటా వంటి పోటీదారుల నుంచి వచ్చే వేతన ఆఫర్లు కంపెనీల సంస్కృతిని నాశనం చేస్తాయని అంతర్గత ఇ-మెయిల్‌లో అమోడీ తెలిపారు. ఇతర కంపెనీలు ఆఫర్ చేసే ఆర్థిక ప్రోత్సాహకాల కంటే ఆంత్రోపిక్ తన మిషన్ పట్ల నిబద్ధతగా వ్యవహరించాలని ఆయన ఉద్యోగులను కోరారు.



మెటా అసాధ్యాన్ని సాధ్యం చేయాలనే తప్పుడు ఆలోచనతో ఉందన్నారు. మెటా తీరు ఇతర కంపెనీల సంస్కృతిని నాశనం చేసేలా ఉందని అంతర్గత ఇ-మెయిల్‌లో అమోడీ తెలిపారు. ఆంత్రోపిక్ ఉద్యోగులకు వేతన ఆఫర్ల కంటే కంపెనీ మిషన్ ప్రధానమని చెప్పారు. మెటా ఆఫర్ చేస్తున్న ప్యాకేజీల కారణంగా సంస్థాగత సమగ్రతను కాపాడుకుంటూ కీలక ప్రతిభావంతులను నిలుపుకోవడంపై పరిశ్రమలో ఇతర కంపెనీలు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజిఐ)ను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ (ఎంఎస్ఎల్) అనే కొత్త విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పటికే రీసెర్చ్‌ను అభివృద్ధి చేస్తాయని చెప్పారు. ఎంఎస్ఎల్ కింద కొత్త ల్యాబ్ తదుపరి తరం లార్జ్ ల్యాంగ్వేజ్ మోడళ్ల నిర్మాణంపై దృష్టిపెడుతుందని తెలిపారు.

# వాణిజ్యం

# రష్యా నుంచి భారత్‌కు చమురు కొనుగోళ్లకు నో బ్రేక్!

**ముంబై, ఆగస్టు 2:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలతో రష్యా నుంచి భారత్ ఇంధనాన్ని కొనుగోలు చేయడం లేదంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం లేదని తెలిసిందని, ఇది మంచి నిర్ణయమని అన్నారు. ఈ నేపథ్యంలో దీనిపై ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఆ వార్తలను తోసిపుచ్చాయి. భారత చమురు శుద్ధి సంస్థలు రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు శనివారం స్పష్టం చేశాయి. ఇంధన దిగుమతులు మార్కెట్ డైనమిక్స్, జాతీయ ప్రయోజనాల దృష్టా జరుగుతున్నాయని పునరుద్ఘాటించాయి. భారత చమురు సంస్థలు రష్యన్ దిగుమతులను నిలిపివేసినట్లు తమకు ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశాయి. కాగా, ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై పశ్చిమదేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ పెద్ద మొత్తంలో చౌక ధరకు చమురు కొనుగోలు చేస్తోంది. దీనిపై పశ్చిమ దేశాలు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. మాస్కోతో వ్యాపారం చేస్తోందన్న కారణం చూపుతూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ .. భారత్‌పై పెనాల్టీలు ప్రకటించిన విషయం తెలిసిందే.



ఈ పరిణామాల నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను దేశీయ సంస్థలు నిలిపివేశాయంటూ వార్తలు వస్తున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందు స్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వంటి భారత్‌కు చెందిన ప్రభుత్వ చమురు శుద్ధి సంస్థలు గత వారం రోజులుగా మాస్కో నుంచి చమురు దిగుమతులను నిలిపి వేసినట్లు ప్రచారం జరుగుతోంది.

# మూడవ అతిపెద్ద సౌరశక్తి ఉత్పత్తి దేశంగా భారత్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** భారతదేశం జపాన్‌ను అధిగమించింది. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద సౌరశక్తి ఉత్పత్తిదారుగా అవతరించింది భారత్. అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ నుంచి డేటాను కేంద్ర ఇంధన శాఖ మంత్రి ప్రస్తావించాడు. భారతదేశం ఇప్పటి వరకు 1,08,494 గిగావాట్ గంటల (జిడబ్ల్యుహెచ్) సౌరశక్తిని ఉత్పత్తి చేసిందని, జపాన్ 96,459 జిడబ్ల్యుహెచ్ సౌరశక్తినిమాత్రమే ఉత్పత్తి చేసిందని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచ క్లీన్ ఎనర్జీ విప్లవానికి నాయకత్వం వహిస్తోందని కేంద్ర మంత్రి అన్నారు. 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన ఆధారిత విద్యుత్ సామర్థ్యం అనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని చేరుకోవడానికి భారత్ బహుముఖ విధానంతో పనిచేస్తున్నందున ఈ విజయం సాధ్యమైందన్నారు.



ఈ దిశ లో భారతదేశం సాధించిన పురోగతి ఇంధన భద్రతను పెంచడమే కాకుండా ప్రపంచ వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా ఒక బలమైన అడుగుగా కూడా నిరూపితమైందన్నారు. అంత ర్జాతీయ ఇంధన సంస్థ 2024 డేటా ప్రకారం, సౌర పివి సామర్థ్య వృద్ధిలో చైనా ముందుంది. ఇది 2023లో 260 గిగా వాట్లను ఉత్పత్తి చేసింది. ఇది మునుపటి సంవత్సరం కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. చైనా 14వ పునరుత్పాదక ఇంధన ప్రణాళిక 2022లో అమలు చేయడానికి ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14